www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 26-4-2025 సంపుటి : 21 సంచిక : 219 పేజీలు : 12 + 8 వెల: రూ. 7/-

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

మద్దతు ధరలు రాక దళారులను ఆశ్రయిస్తున్న రైతులు

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హారీష్ రావు

2వ పేజీలో..

TV3 CHANNEL

సెలవులతో యాదగిరిగుట్టలో పెరిగిన రద్దీ

2లో..

సిద్దిపేటకు తెలంగాణకు

# పేగుబంధం

యువత ర్యాలీని ప్రారంభించిన హరీష్ రావు



02

లష్కరే టాప్ కమాండర్

## అల్తాఫ్ లిల్లీ హతం



02

శ్రీనగర్,(నినాదం): పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో జమ్ముకశ్మీర్ అంతటా భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలు పెట్టారు. ఉగ్రమూకల కోసం రాష్ట్రమంతటా జల్లెడ పడుతున్నాయి. తాజాగా లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లిల్లీని భద్రత బలగాలు మట్టుబెట్టాయి. బందీపొరాలో అల్తాఫ్ ఉన్నట్లు-సమాచారం తెలిసింది. దీంతో శుక్రవారం ఉదయం ఆర్మీ-పోలీసులు జంటగా ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ముందు ఓ ఉగ్రవాది ఈ ఎన్‌కౌంటర్‌లో గాయపడ్డాడు. ఆ తర్వాత భద్రతా బలగాల్లో ఓ అధికారికి బులెట్ తగిలింది. ఈ క్రమంలో భద్రతా బలగాలు అల్తాఫ్‌ను మట్టు-బెట్టాయి.

# గుండె చెదిరింది

బాధిత కుటుంబానికినటి అనన్య నాగళ్ల పరామర్శ

నెల్లూరు,(నినాదం): సినిమా పరిశ్రమనుంచి పవన్ తప్ప ఎవ్వరూ పహల్గామ్ బాధితుల ఇళ్లకు వెళ్లలేదు. కానీ, హీరోయిన్ అనన్య నాగళ్ల మాత్రం నెల్లూరు కావలిలో ఉన్న మధుసూదనరావు ఇంటికి వెళ్లింది. మధుసూదనరావు కుటుంబసభ్యుల్ని పరామర్శించింది. మధుసూదనరావు పార్థివదేహానికి నివాళులు అర్పించింది. అనంతరం అక్కడే ఉన్న మీడియా ప్రతినిధులతో ఆమె మాట్లాడింది. మీడియా ప్రతినిధులతో మాట్లాడిన తర్వాత అక్కడినుంచి వచ్చేసింది. గురువారం ఇందుకు సంబంధించి తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో పహల్గామ్ ఘటన గురించి చెబుతూ ఎమోషనల్ అయింది



02

ఇస్రో శాస్త్రవేత్త

కస్తూరిరంగన్

# కన్నుమూత



02

బెంగుళూరు, (నినాదం): ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూరులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రం గన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మిం చారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదాబాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. 1990 నుంచి 1994 వరకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు.

దేశాన్ని చీల్చడమే

# ఉగ్రవాదుల లక్ష్యం

ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం

శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్

02

శ్రీనగర్,(నినాదం): పహల్‌గామ్ ఉగ్రదాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేం దుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను.



జగన్ హయాం కన్నా

# మిన్నగా అప్పులు

చంద్రబాబు సర్కార్‌పై మాజీమంత్రి పేర్ని నాని విమర్శలు

అమరావతి, (నినాదం): కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ.. బిజినెస్ తక్కువ అని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. ఎన్నికల ముందు సీఎం చంద్రబాబు ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చారు.. గత జగన్ ప్రభుత్వం అప్పుల ఊబిలో కూరుకు పోయిందని ప్రచారం చేశారు.. కలెక్టర్ కార్యాలయాలు కూడా తనఖా పెట్టి అప్పులు చేస్తున్నారని నానా యాగీ చేశారు.. ఇప్పుడు, చంద్రబాబును జాకీలు పెట్టి లేపారు.. ప్రపంచ ఆర్థిక వేత్తలకు కూడా చంద్రబాబు పాఠాలు చెబుతారని చెప్పారు..చంద్రబాబును సీఎంని చేస్తే ఆయన సంపద సృష్టిస్తారు.. జగన్ చేసిన అప్పులు కూడా తీరుస్తారని డబ్బాలు కొట్టారు..



# పిఠాపురంలో వందపడకల ఆస్పత్రికి పవన్ శంకుస్థాపన

## లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ పడం



కాకినాడ, (నినాదం): పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా ఏపీ ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసింది. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీపడం,అసాంఘిక కార్యక్రమాలు చేస్తే యాక్షన్ తీసుకుంటాం అని పేర్కొన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. ప్రధాన మంత్రి మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సారథ్యంలో పిఠాపురం అభివృద్ధిపథంలో ముందుకు వెళ్తుంది అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. 30పడకల ఆసుపత్రిని 100పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేశాం.. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నాం అని వెల్లడించారు.



ముగిసిన చంద్రమౌళి

## అంత్యక్రియలు

అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రులు

ఉగ్రవాద చర్యలను తుదముట్టించాలన్న హోంమంత్రి

విశాఖపట్నం, (నినాదం): పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖ వాసి చంద్రమౌళి అంతిమయాత్రలో హోంమంత్రి అనిత, మంత్రి సత్యకుమార్, కూటమి నేతలు పాల్గొని నివాళులర్పించారు. ఉగ్రవాదుల చర్యను పార్టీలు, కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. చంద్రమౌళి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటు-ంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 25 మంది భారతీయులు కాగా, ఒకరు నేపాల్‌కి చెందిన వ్యక్తి. ఈ దాడిలో 25 మంది భారతీయులలో ఇద్దరు తెలుగు వ్యక్తులు కూడా ఉన్నారు. నెల్లూరులోని కావలికి చెందిన మధుసూదన్ రావు, విశాఖపట్నానికి చెందిన చంద్రమౌళి ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో బాధిత కుటుంబానిక


02

# పహల్గాం ఘటన.. కేంద్ర నిర్ణయానికి మద్దతిస్తాం

## ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు

న్యూఢిల్లీ, (నినాదం): ప్రధాని మోదీతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీలో భేటీ అయ్యారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ.. కేంద్ర నిర్ణయానికి రాష్ట్రం మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం మే 2న అమరావతి పునఃప్రారంభ పనులకు ప్రధానిని సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. సుమారు రూ. లక్ష కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టులకు మోదీతో శంకుస్థాపన చేయించేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రోడ్‌మ్యాప్ తయారు చేసింది.

వెలగపూడి సచివాలయం వెనక అమరావతి పునఃప్రారంభ పనులకు ఏర్పాట్లు చేస్తున్నారు. దాదాపు 5 లక్షల మంది సభకు వస్తారని అంచనా వేస్తున్నారు. అదే రోజు రోడ్‌షో కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో దాదాపు 30 వేల మంది పాల్గొంటారని అంచనా. రూ.లక్ష కోట్ల పనుల ప్రారంభ సూచికగా ప్రధాని మోదీ.. పైలాన్‌ను ఆవిష్కరించనున్నారు. ప్రధానితో భేటీ సమయంలో అమరావతి, ఏపీకి సంబంధించిన వివిధ అంశాలపై సీఎం చర్చించినట్లు తెలుస్తోంది. రాయలసీమ అభివృద్ధిపై ప్రత్యేకంగా చర్చించారు. సీమలో పారిశ్రామిక కారిడార్, డ్రోన్ సిటీ, ఆటోమొబైల్, ఏవియేషన్, డిఫెన్స్ కారిడార్ ఏర్పాటుకు కేంద్రం సహకారం కోరారు. వీరిద్దరి భేటీ దాదాపు గంటన్నరపాటు కొనసాగింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి,



పెండింగ్ సమస్యలపై మోదీతో చంద్రబాబు చర్చించారు. భేటీ అనంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరాటంలో కేంద్రానికి సంఘీభావం ప్రకటించానని చెప్పారు. "పహల్గాం ఉగ్రదాడి దేశాన్ని తీవ్ర వేదనకు గురి చేసింది. బాధితుల కుటుంబాలకు ఏపీ ప్రభుత్వం అండగా నిలుస్తుంది. దేశ భద్రతను కాపాడటంలో ప్రధాని నాయకత్వానికి పూర్తి మద్దతు ఇస్తున్నాం"అని తెలిపారు.

ఆ లారీలకు

# నో రూల్స్

ఆగని బూడిద ఓవర్ లోడ్

## స్పెషల్ చెక్ పోస్టుపై భిన్నాభిప్రాయాలు

అందరి ఆశీర్వాదముందని ఆరోపణలు



కుందనపల్లి చెరువునుండి రాజీవ్ రహదారి వైపు ఓవర్ లోడ్ తో వస్తున్న బూడిద లారీలు

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 25 (నినాదం): వాటి వెనకున్న పవరేంటో గానీ ఎన్టీపీసీ బూడిద లారీలకు ఏ రూల్సూ వర్తించటం లేదు. పరిమితికి మించి 15 నుండి 20 టన్నులు వేసుకుని ప్రయాణిస్తున్నా ఎవ్వరూ ఆపటంలేదు. అధిక బరువుతో సదరు లారీలు రహదారులను పాడుచేస్తున్నా,మనుషుల ప్రాణాలు హరిస్తున్నా బాధ్యులెవరికీ పట్టింపులేదనే విమర్శలు తలెత్తుతున్నాయి. జిల్లాయేతర వివిధ ప్రాంతాలనుండి రొటేషన్ పద్ధతిన ఆర్టీఏ ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహించినా,ఆ లారీల బరితెగింపు ధోరణిలో ఏ మార్పూ రావటంలేదు. అడ్డగోలు అధిక బరువుతో పట్టపగలే ప్రయాణిస్తూ సదరు లారీలు పలు నష్టాలకు మూలమవుతున్నాయి.

### చిదంబర రహస్యంగా స్పెషల్ చెక్ పోస్టు





పై వ్యవహారాన్ని ఎత్తిచూపుతూ నినాదం పలు ప్రత్యేక కథనాలు ప్రచురించగా,జిల్లా సరిహద్దు ప్రాంతమైన బొమ్మకల్ లో రవాణా శాఖ ఉన్నతాధికారులు ఓ ప్రత్యేక చెక్ పోస్టే ఏర్పాటుచేసారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఇటీవల స్థానికంగా చోటుచేసుకున్న కొన్ని పరిణామాలు విస్మయానికి గురి చేస్తున్నాయి.లారీల ఓవర్ లోడ్ పూర్తిగా ఆగకపోయినా చెక్ పోస్టు ఎత్తేయటం,ప్రస్తుతం నిత్యం పదులసంఖ్యలో లారీలు ఆర్టీఏ కార్యాలయం ముందునుండే వెళ్తున్నా ఒకటి రెండు మాత్రమే పట్టుబడటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ నేపథ్యంలో అసలు ఆ చెక్ పోస్టు ఎందుకు పెట్టినట్లు,సమస్య పరిష్కారానికి ముందే ఎందుకు తొలగించినట్లని పలువు ప్రశ్నిస్తున్నారు. కాగా శుక్రవారం 03 లారీలను పట్టుకుని ఒక్కోదానికి రూ 20 వేల చొప్పున ఫెనాల్టీలు విధించినట్లు అధికారులు తెలిపారు.

పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ

# కొవ్వొత్తుల ర్యాలీ

పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ప్రదర్శన

మరోసారి పాకిస్థాన్‌ను ఓడించాలి: రేవంత్



హైదరాబాద్,(నినాదం): జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ హైదరాబాద్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శనలో సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో నగరవాసులు పాల్గొని పహల్గాం మృతులకు సంతాపం తెలిపారు.

2వ పేజీలో..

పాక్ పౌరుల

# జాబితా పంపండి

సిఎంలకు అమిత్‌షా ఆదేశం

అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు

న్యూఢిల్లీ, (నినాదం): ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమి త్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉం టున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు.



02

అమెరికా కోసమే

## నానా గడ్డీ కరిచాం



02

ఉగ్రవాదులను అందుకే పెంచి పోషించాం

పాక్ రక్షణమంత్రి ఖవాజా సంచలన వ్యాఖ్యలు

ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

మద్దతు ధరలు రాక దళారులను ఆశ్రయిస్తున్న రైతులు

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హారీష్ రావు

02

అధునాతన వంతెనపై

# అలసత్వమేలా...

శిథిలావస్థకు చేరిన అడవి సోమన్‌పల్లి బ్రిడ్జి

- 54 ఏండ్ల క్రితమేస్ప్రింగ్ సిస్టంతో నిర్మాణం
- మధ్యలోనే ఆగిపోయిన మరమ్మతు పనులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

అధునాతన వంతెనపై అధికారులు అలసత్వం వహిస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పెద్దపల్లి- భూపాలపల్లి జిల్లాలకు అనుసంధానంగా మంథని మండలం అడవి సోమన్‌పల్లి వద్ద మానేరు నదిపై నిర్మించిన వంతెన మరమ్మత్తులకు నోచుకోవడం లేదు. 1971లో అప్పటి మంథని ఎమ్మెల్యే, రాష్ట్రముఖ్యమంత్రిగా వ్యవహరించిన స్వర్గీయ పీవీ నర్సింహారావు హయాంలో మానేరు నదిపై వంతెన నిర్మించారు. సుమారుగా 54ఏండ్ల చరిత్ర కలిగిన ఈవంతెన శిథిలావస్థకు చేరుకోగా మరమ్మత్తు పనులు ప్రారంభించిన అధికారులు మధ్యలోనే ఆపివేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



02

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR
O.S.No. 307 OF 2025
BETWEEN:
Smt. Pamarthi Jayalakshmi & Ors ...Plaintiffs
AND
The Tahsildar, Abdullapurmet Mandal & Anr. ...Defendants
To,
Defendant No. 2
All Concerned
NOTICE
Please take notice that, the Plaintiffs, Smt. Pamarthi Jayalakshmi & Ors has filed a suit bearing O.S. No. 307 of 2025 on the file of the Hon'ble VII Addl. Junior Civil Judge, R.R. Dist. At Hayathnagar, to declare them as the Legal Heirs of Late Sri Pamarthi Venkataswamy.
Please take notice that the said matter is posted to 13.06.2025 for appearance and counter, of any interested parties and they are hereby directed to appear either in person or through counsel along with relavant documents, if any, at 10.30 AM before the Hon'ble VII Addl. Junior Civil Judge, R.R. Dist. At Hayathnagar on 13.06.2025, failing which the matter will be heard and decided ex-parte.
SCHEDULE OF PROPERTY
All that piece and parcel of land bearing Plot No.37, admeasuring 300 Sq Yards equivalent to 250.84 Sq.Mtrs., in Sy. No. 459, situated at Taramatipet Village, Abdullapurmet Mandal, Rangareddy District, Telangana and bounded by NORTH Plot No.38, SOUTH Plot No. 36 EAST Plot No. 26, WEST: 30'Wide Road.
(By Order of the Hon'ble Court)
[Counsel For Plaintiffs]
Sri G. BHARATH REDDY
Advocate
First floor, Plot No. 33, Road No.2, Vasthu Colony. Siris Road, L.B.Nagar Hyderabad.

# ముగిసిన చంద్రమౌళి అంత్యక్రియలు



ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చారు. విశాఖపట్నానికి చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి ఇంటికి వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రమౌళి కుటుంబం ఈ ఘటనను తలచుకుని తీవ్రంగా విలపించింది. మంత్రి వారిని ఓదార్చి, ప్రభుత్వం వారి పక్షాన నిలుస్తుందని ధైర్యం చెప్పారు. 'పహల్గామ్ ఘటనపై మాట్లాడుతూ.. ఏకతాటిపై నిలబడాల్సిన సమయం ఇది అని, టెర్రరిజానికి మతం లేదన్నారు. కానీ.. పహల్గామ్ ఘటనలో మాత్రం హిందువులను టార్గెట్ చేసి చంపారన్నారు. కల్మా చదవమన్నారని, రాదని చెప్పిన వారిని మోకాళ్లపై కూర్చోబెట్టి బుల్లెట్లు దింపారని బాధితులు చెబుతున్నారని బాధాకరంగా అనిపించిందని ఆయన తెలిపారు. అమానుషంగా చంపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు తమ బాధను తను చెప్పుకున్నప్పుడు నోటివెంట మాటలు రాలేదని ఆయన అన్నారు. ఇది అందరి బాధ్యత అని, ఇది పూర్తి ఖండించాల్సిన విషయమన్నారు. పార్టీలకు అతీతంగా ఈ మారణ హోమాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు.

# ఇస్రో శాస్త్రవేత్త కస్తూరిరంగన్ కన్నుమూత

1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు- భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జెఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్నాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాదంట ప్రణాళిక సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు- మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు. ఇస్రో శాస్త్రవేత్త నంబి నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచినట్లు- కుటుంబసభ్యులు వెల్లడించారు. కస్తూరిరంగన్ 1990-1994 వరకు యూఆర్‌ఎస్‌సీ డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం ఆయన 9 ఏళ్లపాటు- (1994-2003) ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలో ఇస్రో తొలి లూనార్ మిషన్‌కు అడుగులు పడ్డాయి. జేఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్నాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-09 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళిక సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే, 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు.

## అమెరికా కోసమే
# నానా గడ్డి కరిచాం

### ఉగ్రవాదులను అందుకే పెంచి పోషించాం: పాక్ రక్షణమంత్రి ఖవాజా

**కడప, (నినాదం):** తమ గడ్డపై ఉగ్రవాదులే లేరంటూ ప్రగల్భాలు పలికిన పాకిస్థాన్ ఇప్పుడు అసలు నిజాలను బయటపెట్టింది. అమెరికా కోసం అడ్డమైన గడ్డీ కరిచామని పేర్కొంది. ఉగ్ర సంస్థలకు నిధులు, ఉగ్రవాదులకు శిక్షణ నిజమేనంటూ స్వయంగా ఆ దేశ రక్షణ మంత్రే అంగీకరించారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు దాయాది దేశం పాక్ ఇంత కాలం దాస్తూ వచ్చిన నిజాలను ప్రపంచానికి చెప్పకనే చెప్పేసింది. ఎలా ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చిందీ అన్న నీచ బుద్ధిని బయటపెట్టాయి. అయితే, అమెరికాకోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ ఆ మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉగ్ర సంస్థలకు నిధుల సమీ కరణ, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు వంటివి పాక్ చాలాకాలంగా చేస్తోంది? దీనిపై మీ స్పందన ఏంటని జర్నలిస్టు ప్రశ్నించారు. దీనికి ఖవాజా బదులిస్తూ.. అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు- మేం ఈ చెత్త పనులన్నీ చేస్తున్నాం. అయితే అది పొరబాటు- అని అర్థమైంది. దానివల్ల పాక్ చాలా ఇబ్బందులు పడింది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో మేం చేరకపోయి ఉంటే.. పాక్‌కు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేదని అన్నారు. ఇదే ఇంటర్వ్యూలో లష్కరే తోయిబా గురించి ప్రస్తావించారు. అది పాత పేరు అని, ఇప్పుడు తమ దేశంలో దాని ఉనికి లేదని అన్నారు. మరోవైపు, ఉద్రిక్తత వేళ సరిహద్దుల్లో పాక్ తన బలగాలను పెంచుకున్నట్లు తెలుస్తోంది. అఫ్గానిస్థాన్ సరిహద్దులతో పాటు- బలోచిస్థాన్‌లో ఉన్న మిలిటరీ సిబ్బందిని నియంత్రణ రేఖ వద్దకు పంపిస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. అటు- జవాన్ల సెలవులను కూడా పాక్ మిలిటరీ రద్దు చేసినట్లు- సమాచారం. కొత్త సెలవులను ఆమోదించొద్దని కార్ప్స్ కమాండర్లకు ఆదేశించినట్లు- ఆ కథనాలు పేర్కొన్నాయి. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈఘటనలో 26మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనక 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' హస్తం ఉన్నట్లు భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఇదిపాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ. దీన్ని భారత ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది. అయితే ఉగ్రకుట్రలో పాల్గొన్న వారిని స్వాతంత్ర్య సమరయోధులుగా అభివర్ణించిన ఆయన అభాసు పాలయ్యాడు. ఈ వ్యాఖ్యలపై దేశ, విదేశాల్లో తీవ్రనిరసనలు వచ్చాయి.

# సిద్దిపేటకు తెలంగాణకు పేగుబంధం

### ఆనాడు కెసిఆర్ ఇక్కడి నుంచే కదిలారు
### యువత ర్యాలీని ప్రారంభించిన హరీష్ రావు



**సిద్దిపేట, (నినాదం):** తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు పేగు బంధం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. నేడు విద్యార్థులు, యువత చేపట్టిన పాదయాత్ర రేపు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా కాబోతున్నదని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గం కేంద్రం రంగధాంపల్లి అమర వీరుల స్తూపం నుంచి వరంగల్ సభ వరకు వెయ్యి మంది విద్యార్థి, యువత చేపట్టిన పాదయాత్రను హరీశ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నాడు సిద్దిపేట నుంచే కేసీఆర్ సైకిల్ యాత్ర చేపట్టి వరంగల్ సభకు ఉత్సాహంతో ఊళ్లకు ఊళ్లు కదిలివచ్చారని గుర్తుచేశారు. చాలా పార్టీలు పుడుతుంటాయి, పోతుంటాయి. కానీ బీఆర్ఎస్ మాత్రం లక్ష్యాన్ని ముద్దాడిందని తెలిపారు. కేసీఆర్ అనే ఒక గొంతుక కోట్ల గొంతుకలను ఏకం చేసిందన్నారు. 14 ఏండ్ల ఉద్యమం, పదేండ్ల ప్రభుత్వం, ఇప్పుడు ఏడాదిన్నర ప్రతిపక్షం.. ఏ పాత్ర అయినా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ పక్షమేనని స్పష్టం చేశారు. లంకలో రావణుడి అరాచకాలను అరికట్టడానికి ఆనాడు రాముడి దండు కదిలింది. నేడు మన రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదిలిందని చెప్పారు. "పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి 2 నిమిషాలు శ్రద్ధాంజలి ఘటిద్దాం. ఈరోజు మన సిద్దిపేట నుంచి పాదయాత్రలో పాల్గొంటున్న విద్యార్థి, యువ మిత్రులకు, ఉద్యమకారులకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరికి శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నా. 44 డిగ్రీల ఎండను కూడా లెక్క చేయకుండా 1500 మంది ఈనెల 27న వరంగల్‌లో జరగబోయే పార్టీ రజతోత్సవం కోసం స్వచ్ఛందంగా తరలివచ్చిన మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

## నోవాటెల్‌లో
## భారత్ సమ్మిట్ ప్రారంభం

ఆహ్వానించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు. భారత్ సమ్మిట్ - 2025 లో డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాల్గొన్నారు. ఎంపీ లు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఫిన్ ల్యాండ్, థాయ్ లాండ్, బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ.సదస్సుకు సమన్వయ అధికారిగా వ్యవహరించారు.

## పాక్ పౌరుల
## జాబితా పంపండి

బయటకు తీసుకువస్తానని బోరుగడ్డ చెప్పడం సంచలనంగా మారింది. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉం టుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాం లో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావ రణం నెల కొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నా యి. అలాంటి వేళ దేశంలోనివివిధరాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది.

# అధునాతన వంతెనపై అలసత్వమేలా...?



వంతెనపై అక్కడక్కడ మరమ్మత్తుల కోసం వంతెన స్లాప్‌లను తవ్వి వదిలేశారు.ఒక వైపు మరమ్మత్తులు చేపట్టడంతో మరోవైపు నుంచి రాకపోకలు సాగుతున్నాయి. అయితే ఎదురుగా వస్తున్న వాహనాలు మరమ్మత్తు పనులను గుర్తించకపోతే తవ్విన గోతిలో పడి ప్రమాదాలు జరుగుతున్నా యి.అయినా సంబంధితశాఖ అధికారులు ఎలాంటి చర్యలు చేప ట్టడం లేదు. నిత్యం ఇసుక, బొగ్గు లారీలతోపాటు ఆర్టీసీ బస్సులు,ప్రైవేటు వాహనాలు రాకపోకలు సాగిస్తుం టాయి. ఈ క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

**పీవీ హయాంలో వంతెన నిర్మాణం...**

మంథని ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన స్వర్గీయ పీవీ నర్సింహరావు 1971లో అడవి సోమన్‌పల్లి మానేరు వంతెనపై బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆనాడు వంతెన లేకపోవడంతో మానేరు వాగు మీదుగానే రాకపోకలు సాగేవి. మంథని నియోజకవర్గంలోని నాలుగు మండలాలు మానేరుకు అవతలివైపు ఉండటంతో ప్రజల సౌకర్యార్థం ఆనాడు పీవీ నర్సింహరావు వంతెన నిర్మించారు. అయితే శిథిలావస్థకు చేరిన వంతెనకు అప్పటి నుంచి తరచూ మరమ్మత్తులు చేస్తూనే ఉన్నాయి. అయితే ఇటీవలి కాలంలో భారీగా శిథిలం కావడంతో అధికారులు మరమ్మత్తులు చేపట్టి మధ్యలోనే ఆపివేశారు.

**దేశంలోనే రెండో అధునాతన వంతెన...**

పెద్దపల్లి జిల్లా మంథని మండలం అడవి సోమన్‌పల్లి మానేరు వంతెనపై నిర్మించిన అధునాతన వంతెన దేశంలోనే రెండోదిగా పేరుంది.ఆకాలంలోనే స్ప్రింగ్ సిస్టంతో వంతెన నిర్మించారు. ఎంత బరువుతో వాహనాలు వెళ్లినా స్ప్రింగ్ తరహాలోనే ఊగు తుందే తప్ప ఎలాంటి ప్రమాదం ఉండదు. కానీ అతిగా వాహనాల రాకపోకలతో వంతెనపై అక్కడక్కడ శిథిలాలు ఏర్పడ్డాయి. స్ప్రింగ్ ల్లాంటి ఇనుప రాడ్‌లను సైతం గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకుపోవడంతో ఆ ప్రాంతంలో పెద్ద గొయ్యిలు ఏర్పడ్డాయి. వాటితో ద్విచక్రవాహనాలకు ప్రమాదాలు జరిగేవి. అయితే గత నెలలో అధికారులు మరమ్మత్తు పనులు మొదలుపెట్టి అర్ధాంతంగానే నిలిపివేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.


**రూ. 40లక్షల నిధులు మంజూరు...**

54 ఏళ్ల క్రితం అడవిసోమనపల్లి మానేరుపై నిర్మించిన వంతెన మరమ్మత్తులకు ప్రభుత్వం రూ.40లక్షల నిధులు మంజూరీ చేసింది. వంతెనపై ప్రయాణం ప్రమాదకరంగా మారడంతో అధికారుల ప్రతిపాదన మేరకు నిదులు మంజూరీ చేయగా గత నెలలో పనులు ప్రారంభించారు. కానీ పనులు పూర్తిస్థాయిలో చేపట్టకపోవడంతో మరింత ప్రమాదకరంగా మారింది. ఆదమరిచి ప్రయాణిస్తే పెనుప్రమాదం జరిగే అవకాశాలు లేకపోలేదు. అధికారుల పర్యవేక్షణాలోపం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అడవిసోమన్‌పల్లి మానేరు వంతెనపై ప్రారంభించిన మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేసి వాహనదారుల ఇబ్బందులను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

**శ్రీనగర్,(నినాదం):** పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడిం చేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒక రిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినం దున వారిని కలుసుకోలేకపోయాను. కుటుంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటి తంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు-న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్ను గా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలు సుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియ జేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధిం చినవారిని కలుసుకున్నారు.

# సెలవులతో యాదగిరిగుట్టలో పెరిగిన రద్దీ



**యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ బాగా పెరిగింది. సెలవుల కారణంగా భక్తులు స్వామివారి దర్శనానికి వచ్చారు. దీంతోఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. వేసవి సెలవుల దృష్ట్యా భక్తులు ఆలయానికి తరలివచ్చారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దర్శనానికి భక్తులు క్యూలైన్లలో బారులుతీరారు. ప్రసాద విక్రయశాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండకింద విష్ణు పుష్కరిణి, కారు పార్కింగ్, బస్టాండ్ ప్రాంతాల్లో భక్తుల సందడి నెలకొంది. మరోవైపు జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో ముందస్తుగా దేవస్థానం తమ భద్రతా బలగాలను అప్రమత్తం చేసినట్లు ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు.

# పాక్ పౌరుల జాబితా పంపండి

## సిఎంలకు అమిత్‌షా ఆదేశం

దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. జమ్మూ కాశ్మీర్‌లో అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. అందులోభాగంగా పాకిస్థాన్‌కు వ్యతిరే కంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసు కుంది. ఆ క్రమంలో భారత్‌లో పర్యటి స్తున్న పాకిస్థానీయులకు జారీ చేసిన వీసా గడువు ఏప్రిల్ 27వ తేదీతో ముగిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ లోపు వారంతా దేశం వీడి వెళ్లవలసి ఉంటు-ందని పేర్కొంది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు ద్వారా తమ దేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. తమ బంధువులను కలుసుకునేందుకు తాము 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని వారు పేర్కొన్నారు. అంతే కాదు.. ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ-వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్తాన్ రాయబారి కార్యాలయంలోని దౌత్య వేత్తతో పాటు- మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందు కోసం వారికి వారం రోజుల గడువు విధిం చింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసి వేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు 3 గంటల పాటు జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణ యాలు తీసుకొంది.

AMBIT Finvest
Pragati ke partner
**AMBIT FINVEST PRIVATE LIMITED**
కార్పొరేట్ కార్యాలయం: కనాకియా వాల్ స్ట్రీట్, 5వ అంతస్తు, ఎ 506-510, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి- 400093
స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (1) క్రింద)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ నమోదిత కార్యాలయం: అంబిత్ హౌస్, 449, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్, ముంబై - 400 013, కార్పొరేట్ కార్యాలయం: కనకియా వాల్ స్ట్రీట్ - 5వ అంతస్తు, ఎ 506-510, అంధేరీ-కుర్లా రోడ్, అంధేరీ ఈస్ట్, ముంబై-400093 కలిగిన అంబిత్ ఫిన్‌వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువసంతకందారు దిగువ తెలిపిన తేదిన డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీతలను కోరడమైనది. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తులను దిగువ సంతకందారు స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు/ హామీదారులు & రుణ ఖాతా నెంబర్ | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం | స్వాధీనత తేదీ / స్వాధీనత రకం |
|---|---|---|
| 1. భువనేశ్వరి ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ 2. ఎం. నగేష్ 3. మ్యాదారి మంజుల Lan Nos. SNG000000084584 | 15.01.2025. తేదీ: 13.01.2025 నాటికి రూ. 21,66,895.42/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల అరవై ఆరు వేల ఎనిమిది వందల తొంభై ఐదు మరియు నలభై రెండు పైసలు మాత్రమే) | 24.04.2025 లాంఛనప్రాయ స్వాధీనత |
| **స్థిరాస్తి/తనఖా పెట్టిన ఆస్తుల వివరణ:** సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, తెలంగాణ- 502269, టి.ఎస్. 502269, మెదక్ జిల్లా, అల్లాదుర్గ్ మండలం, రాంపూర్ గ్రామం వద్ద ఉన్న మొత్తం 6534.00 చ.అ.లు లేదా 726.00 చ.గ.లు లేదా 607.02 చ.మీ.ల విస్తీర్ణములో 2276.00 చ.అ.లు లేదా 260.00 చ.గ.లు లేదా 217.39 చ.మీ.ల బిల్టప్ టిన్ షెడ్ ఏరియా మరియు 4158.00 చ.అ.లు లేదా 462.00 చ.గ.లు లేదా 389.63 చ.మీ.ల విస్తీర్ణము గల ఖాళీ ప్రదేశము మొత్తం 6534.00 చ.అ.లు లేదా 726.00 చ.గ.లు విస్తీర్ణము, సర్వే నెం. 232/ఎ5/1లోని ఇంటి నెం. 3-65 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎన్‌హెచ్ రోడ్డు 161, పడమర: ఎం.వెంకమ్మ భూమి, ఉత్తరం: ఎం.వెంకమ్మ భూమి, దక్షిణం: ఎం.వెంకమ్మ భూమి. | | |
| 1. MHQ ఎంటర్‌ప్రైజెస్, 2. MOHD హాజీ పాషా ఖురేషీ 3. జీనాథ్ ఫాతిమా Lan Nos. HYD000000036755 | 21.10.2024. 10.10.2024 నాటికి రూ.18,01,227.75/- (రూపాయలు పద్దెనిమిది లక్షలు ఒక వెయ్యి రెండు వందల ఇరవై ఏడు మరియు పైసలు డెబ్బై ఐదు మాత్రమే) | 23.04.2025 లాంఛనప్రాయ స్వాధీనత |
| **స్థిరాస్తి/తనఖా పెట్టిన ఆస్తుల వివరణ:** తెలంగాణ- 500064, హైదరాబాద్, గోల్డెన్ స్కూల్ వెనుక వైపు, మైలారం ట్యాంక్, తాడ్‌బండ్, బహదూర్‌పుర, ఘౌస్ నగర్ వద్ద ఉన్న 150.00 చ.గ.లు లేదా 125.41 చ.మీ.ల విస్తీర్ణము గల మున్సిపల్ నెం. 19-4-278/40 గల గృహము యావదాస్తి. సదరు ఆస్తి సరిహద్దులు: తూర్పు: పొరుగువారి ఆస్తి, పడమర: 25-0 వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఇం.నెం. 19-4-278/41, దక్షిణం: ఇం.నెం. 19-4-278/40/ఎ. | | |
| 1) సమిక్ నేచురల్ ఫుడ్స్ 2) అయాజ్ మొహమూద్ 3) మెహమూద్ ఐల్ 4) అతిఫ్ మెహమూద్ 5) జబీన్ సుల్తానా Lan No. HYD000000074239 | 19.12.2024. తేదీ: 18.12.2024 నాటికి రూ.49,49,842.04/- (రూపాయలు నలభై తొమ్మిది లక్షలు నలభై తొమ్మిది వేల ఎనిమిది వందల నలభై రెండు మరియు పైసలు నాలుగు మాత్రమే) | 23.04.2025 లాంఛనప్రాయ స్వాధీనత |
| **స్థిరాస్తి/తనఖా పెట్టిన ఆస్తుల వివరణ:** హైదరాబాద్- 500008, హకీంపేట్, టోలిచౌకి, కబా హాస్పిటల్ ప్రక్కన, బఖ్తావర్గుడ వద్ద ఉన్న 200 చ.గ.ల విస్తీర్ణము గల ఎంసిహెచ్ నం.9-4-62/109 గల గృహం యావదాస్తి. ఆస్తి యొక్క సరిహద్దులు: తూర్పు: రోడ్డు పశ్చిమం: పొరుగువారి ఆస్తి, ఉత్తరం: పొరుగువారి ఆస్తి, దక్షిణం: పొరుగువారి ఆస్తి. | | |
| 1) మహిమ శ్రీ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ 2) పాము కనక్ రాజు 3) పాము మల్లేశ్వర్ Lan Nos. KMT000000091925 | 24.12.2024. తేదీ: 18.12.2024 నాటికి రూ.21,15,892.02/- (రూపాయిలు ఇరవై ఒక్క లక్షల పదిహేను వేల ఎనిమిది వందల తొంభై రెండు మరియు పైసలు రెండు మాత్రమే) | 23.04.2025 లాంఛనప్రాయ స్వాధీనత |
| **స్థిరాస్తి/తనఖా పెట్టిన ఆస్తుల వివరణ:** ఆస్తి 1: ఖమ్మం జిల్లా, ఎస్ఆర్ఓ ఖమ్మం రూరల్ పరిధిలోని తెలంగాణ- 507158, ఖమ్మం, ముదిగొండ మండలం, చిరుమరి వద్ద 158.28 చ.గ.ల విస్తీర్ణము గల షెడ్యూల్ ఆస్తిలో 592.22 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్‌తో ఇం.నం. 4-6/1 (పాతది), ఇం.నం. 4-6/2 (కొత్తది) ఆస్తి. ఎస్ఆర్ఓ ఖమ్మం రూరల్, డాక్యుమెంట్స్ నెం. 2678/2021 తేదీ 27-02-2021 ప్రకారం రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా వాటిని ఆమె పొందినారు. అప్పటి నుండి శ్రీ పాము కనక రాజు షెడ్యూల్ ఆస్తికి యజమానిగా ఉన్నారు. సదరు ఆస్తి సరిహద్దులు: తూర్పు: ఖమ్మం నుండి జగ్గయ్యపేట్ 100-00 అడుగుల ర & భ రోడ్డు, పశ్చిమం: ఖమ్మం నుండి జగ్గయ్యపేట్ 80-00 అడుగులు ర & భ రోడ్డు, ఉత్తరం-ఖమ్మం నుండి జగ్గయపేట్ 100 అ.ల ర&భ రోడ్డు, దక్షిణం: మండేపూడి పద్మారావు యొక్క ఇల్లు (ఇం.నెం. 4-6). ఆస్తి 2: ఖమ్మం జిల్లా, ఎస్ఆర్ఓ ఖమ్మం రూరల్ పరిధిలోని తెలంగాణ- 507158, ఖమ్మం, ముదిగొండ మండలం, న్యూ లక్ష్మీపురం వద్ద ఉన్న 205.21 చ.గ.ల విస్తీర్ణము గల షెడ్యూల్ ఆస్తిలో 497.00 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్, 43.93 చ.అ.ల ఎసిసి షీట్ టాయిలెట్‌నస అన్ని స్థాపనలతో ఇం.నెం. 1-142/3 గల ఆస్తి. ఎస్ఆర్ఓ ఖమ్మం రూరల్, డాక్యుమెంట్స్ నెం. 220/2019 తేదీ 21-02-2019 ప్రకారం రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా వాటిని ఆమె పొందినారు. అప్పటి నుండి శ్రీమతి పాము మల్లేశ్వరి షెడ్యూల్ ఆస్తికి యజమానిగా ఉన్నారు. సదరు ఆస్తి సరిహద్దులు: తూర్పు: సయ్యద్ రఫీ ఇల్లు, దక్షిణం: గ్రామపంచాయత్ రోడ్డు, పశ్చిమం: గ్రామపంచాయత్ రోడ్డు, ఉత్తరం: గ్రామపంచాయత్ రోడ్డు. | | |

ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో వ్యవహరించవద్దని మరియు సదరు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు అయినా పైన పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీ కొరకు అంబిత్ ఫిన్‌వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారిరి ఛార్జీకి లోబడి ఉండును. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి, సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.
తేదీ: 26.04.2025. ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి అంబిత్, ఫిన్‌వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్

# పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

**మరోసారి పాకిస్థాన్‌ను ఓడించాలి: రేవంత్...** మొత్తం 140 కోట్ల మంది ప్రజలు ఏకమై ఉగ్రవాదంపై పోరాడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. భారత్‌లోకి చొచ్చుకొచ్చి.. పాక్ ఉగ్రవాదులు దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. "ఉగ్రవాదంపె పోరులో 140 కోట్ల మంది ప్రజలు ప్రధాని వెంట ఉంటారు. ఈ విషయంలో మోదీకి మద్దతు తెలుపుతున్నా. బాధిత కుటుంబాలకు అండగా ఉండాల్సిన అవసరం ఉంది. 1971లో పాకిస్థాన్‌కు ఇందిరాగాంధీ గట్టిగా బుద్ధి చెప్పారు. ఆనాడు ఇందిరాగాంధీని దుర్గామాతతో వాజ్‌పేయీ పోల్చారు. మరోసారి పాకిస్థాన్‌ను ఓడించాలి. పీవోకేను భారత్‌లో కలపాలి. ఇందిరాగాంధీని గుర్తుకుతెచ్చుకొని పాక్‌కు మరోసారి గట్టిగా బుద్ధి చెప్పాలి. అభివృద్ధి పథంలో నడుస్తున్న భారత్‌పై ఉగ్రదాడి జరిగింది. పార్టీలు, సిద్ధాంతాలకు అతీతంగా ఉగ్రవాదంపై పోరు జరపాలి. అందరం ఏకమై తీవ్రవాదాన్ని అంతం చేసి ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి. ఉగ్రదాడికి పాల్పడిన వారికి కఠినంగా శిక్షించాలి" అని అన్నారు.

# సుప్రీంలో బోరుగడ్డకు చుక్కెదురు

**న్యూఢిల్లీ, (నినాదం):** వైసీపీ నేత బోరుగడ్డ అనిల్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బోరుగడ్డకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. తనపై ఉన్న అన్ని కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ బోరుగడ్డ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ బి వి నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. దీనిపై హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది. నకిలీ పత్రాలు సమర్పించి గతంలో బెయిల్ పొందినందుకు ఈ కేసును హైకోర్టే తేల్చుతుందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో పాటు మంత్రి నారా లోకేష్, జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అసభ్య పదజాలంతో దూషించిన కేసులో బోరుగడ్డను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించి ఇటీ-వల హైకోర్టు కొన్ని వ్యాఖ్యలు కూడా చేసింది. బోరుగడ్డను కొంతకాలం జైలులోనే ఉంచాలని, ఎలా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారు అని ప్రశ్నించింది ధర్మాసనం. నకిలీ పత్రాలు సమర్పించి బెయిల్‌పై బయటకు వచ్చారంటూ బోరుగడ్డ బెయిల్ రద్దు చేయాలంటూ ఇటీవల పోలీసులు పిటిషన్ వేశారు. ఈ నేపథ్యంలో తనపై నమోదైన అన్ని కేసుల్లో బెయిల్ ఇవ్వాలంటూ బోరుగడ్డ అనిల్ సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. జస్టిస్ బి వి నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. అయితే అంశాన్ని హైకోర్టులోనే తేల్చుకోవాలని, నకిలీపత్రాలు సమర్పించి గతంలో బెయిల్ పొందినందున ఈ కేసును హైకోర్టులోనే తేల్చుకోవడం మంచిదని సుప్రీం కోర్టు ధర్మాసనం అభిప్రాయపడుతూ బోరుగడ్డకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. కాగా.. చర్చ్ స్థల వివాదంలో సీఐను బెదిరించారంటూ బోరుగడ్డపై కేసు నమోదు అయిన నేపథ్యంలో ఇటీవల అతడిని అనంతపురం కోర్టులో హాజరుపర్చారు. ఈ సందర్భంగా కోర్టు వద్ద బోరుగడ్డ సంచలన వ్యాఖ్యలు చేశారు. బెయిల్ కోసం తాను ఎలాంటి నకిలీ సర్టిఫికెట్లు- పెట్టలేదని, ఒరిజినల్ సర్టిఫికెట్‌నే ఇచ్చినట్లు- తెలిపారు. డాక్టర్ తనకు ఒరిజినల్ సర్టిఫికెట్ ఇచ్చారన్నారు. దీనిపై కోర్టులోనే నిజాలను తేల్చుకుంటానని చెప్పుకొచ్చారు. అవసరమైతే గూగుల్ టేక్ అవుట్ కూడా బయటకు తీసుకువస్తానని బోరుగడ్డ చెప్పడం సంచలనంగా మారింది.

# పాక్ పౌరులు తోణం దేశం విడిచి వెళ్లాలి


## ప్రకటన విడుదల చేసిన డిజిపి

**హైదరాబాద్, (నినాదం):** : తెలంగాణలో వీసాలతో ఉన్న పాక్ పౌరులు వెంటనే దేశం విడిచి వెళ్లాలని, లేకుంటే చటంటప్రకారం చర్యలు తప్పవని డిజిపి హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్తాన్‌ను అన్ని రకా లుగా దెబ్బ కొట్టడానికి సిద్ధమైంది. ఇందులో భాగంగా పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. 48 గంటల్లో పాకిస్తానీలు దేశం వదలి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఇక, తెలంగాణ పోలీసులు శాఖ కూడా వీసాల రద్దు నేపథ్యంలో రాష్ట్రంలో ఉంటున్న పాకిస్తానీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో ..తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే తమ దేశానికి వెళ్లిపోవాలి. పాకిస్తానీల వీసాలు 27 తర్వాత పనిచేయవు. మెడికల్ వీసాల మీద ఉన్నవారికి ఏప్రిల్ 29 వరకు మాత్రమే గడువు ఉంది. లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన వారికి ఈ నిబంధన వర్తించదు. పాకిస్తానీలు తమ దేశానికి అటారి బార్డర్ నుంచి వెళ్లొచ్చు. ఈనెల 30 వరకు అటారి బార్డర్ తెరుచుకుని ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పాకిస్తానీలు తమ దేశానికి వెళ్లిపోవాల్సిందే. ఒకవేళ అక్రమంగా తెలంగాణలో ఉంటే న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

## మద్దతు ధరలు రాక దళారులను ఆశ్రయిస్తున్న రైతులు

### వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీష్ రావు



**సిద్దిపేట, (నినాదం):** వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాల మాకుల గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు సందర్శించారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. ఖమ్మం, నల్గొండ, సూర్యా పేట వంటి జిల్లాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేయకపోవడం వల్ల రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు. క్వింటాకి 2,320 రూపాయలు మద్దతు ధర రావాల్సి ఉం డగా దళారులకు 2 వేలు, 2,100 రూపాయలకే అమ్ముకుంట ున్నారని చెప్పారు. ఇది రైతు కంటక ప్రభుత్వం అని హరీశ్‌రావు అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మందికి చేయలేదని.. రైతు బంధుని వానకాలంలో ఎగ్గొట్టి యాసంగిలో రెండు మూడు ఎకరాలకే ఇచ్చారని తెలిపారు.అకాల వర్షాలు, వడగండ్ల వానల భయంతో రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని దళారులకు అమ్ముకునే దుస్థితి నెలకొందని హరీశ్‌రావు అన్నారు. గతేడాది వానాకాలంలో మొత్తం 1 లక్షా 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్నీ సేకరిస్తామని చెప్పి, కేవలం 52 వేల మెట్రిక్ టన్నులే సేకరించగలిగిందని అన్నారు. మిగతా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బయటకు వదిలేసిందని.. అంటే మూడొంతుల్లో ఒక వంతు మాత్రమే కొనుగోలు చేయగలిగిందని అన్నారు. రెండొంతుల ధాన్యాన్ని రైతులు తక్కువ ధరకు అమ్ముకు న్నారని చెప్పారు. యాసంగి పంటకు కూడా ప్రభుత్వంలో అదే నిర్లక్షయం కనబడుతోందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు, గాలి దుమారం వల్ల మూడు నాలుగు లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నది. అందుకు ఎకరాకి 20 వేల రూపాయలను ఇన్‌పుట్ సబ్సిడీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ల ద్వారా నివేదిక తెప్పించుకొని రైతులను ఆదుకోవాలన్నారు. నంగునూరు మండలం పాలమాకుల వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్లు కొని వారం అయినా ఇంకా రైతులకి డబ్బులు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏమో 48 గంటల్లో రైతులకు డబ్బులను అకౌంట్‌లో వేస్తున్నామని హైదరాబాద్‌తో చెబుతారని అన్నారు. గన్నీ బ్యాగులు నాణ్యంగా లేకపోవడం వల్ల హమాలీలకు ఇబ్బందిగా ఉందని.. తూకంలో క్వింటాకి రెండు కిలోలు తరుగు తీస్తున్నారని మండిపడ్డారు. అటు- అకాల వర్షాలు, ఇటు- రైతు బంధు, మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని వెంటనే ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**Protium** **ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ఆఫీస్ ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్వాధీనతా ప్రకటన**
**(సెక్షన్ 13(4) & అనుబంధం- IV ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా)**

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) (SARFAESI యాక్ట్) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకముందు ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్**గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది : 17 జనవరి, 2025**తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీతలు: తహజీబ్ ఉడ్ & స్టీల్ ఫర్నీచర్ దాని యజమాని మహమ్మద్ అమీర్ తండ్రి మహమ్మద్ బాబా మియా & సహ-రుణగ్రహీత : 1) మహమ్మద్ అమీర్ తండ్రి మహమ్మద్ బాబా మియా, 2) రజియా బేగం భర్త మహమ్మద్ అమీర్ తండ్రి మహమ్మద్ షర్ఫ్** వారికి చెందిన **రుణ ఖాతా నెం. GS012EEL598821** క్రింద నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **తేది : 16 జనవరి, 2025 నాటికి రూ.52,44,408.93 (రూపాయలు యాభై రెండు లక్షల నలభై నాలుగు వేల నాలుగు వందల ఎనిమిది మరియు పైసలు తొంబ్బై మూడుమాత్రమే)**ను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత(లు) బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు చట్టములోని సెక్షన్ 13 ఉప సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది : 24 ఏప్రిల్ 2025న స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం **తేది : తేది : 16 జనవరి, 2025 నాటికి రూ.52,44,408.93 (రూపాయలు యాభై రెండు లక్షల నలభై నాలుగు వేల నాలుగు వందల ఎనిమిది మరియు పైసలు తొంబ్బై మూడు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ + వెచ్చించిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.
**స్థిరాస్తి వివరణ: ఎ) స్థిరాస్తులు :** హైదరాబాద్, సయ్యద్ అలీగూడ వద్ద గల 108.16 చ.గ.లు లేదా 90.43 చ.మీ.ల విస్తీర్ణం భూమితో కలిపి గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగిన నెం.12-1-558/12 (పిటిఐఎన్ నెం.1071202942) గల ఇంటి ఆస్తి టైటిల్. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి ఇల్లు, **దక్షిణం:** రోడ్, **తూర్పు:** పొరుగువారి ఇల్లు, **పడమర :** పొరుగువారి ఇల్లు ఇం.నెం.12-1-558/13. ఇతర అన్ని హక్కులు, భవనములు, కట్టడాలు అదనము.
**తేది: 24 ఏప్రిల్ 2025** ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్ కొరకుర
ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి

**SHRIRAM Finance** **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు**
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, అరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **24.04.2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **1) న్యూ బర్కతుల్లా ఎలక్ట్రానిక్స్, ప్రొప్రైటర్: మహమ్మద్ అబ్దుల్ అక్బర్ హుస్సేన్,** నివాసం: ఇం.నెం. ప్లాట్ నెం: 07, మెయిన్ రోడ్, అచ్చంపేట్ (ఎం & పి), నాగర్‌కర్నూల్ (జిల్లా), పిన్ కోడ్: 509375, ఫోన్ నెం. 9912211895. **2) మొహమ్మద్ అబ్దుల్ అక్బర్ హుస్సేన్ తండ్రి మొహమ్మద్ అబ్దుల్ రజాక్,** వయస్సు: 36 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 19-61/1, మారుతీ నగర్, అచ్చంపేట్, నాగర్‌కర్నూల్ (జిల్లా), పిన్ కోడ్: 509375, ఫోన్ నెం. 9912211845, **3) షబానా బేగం, భర్త మొహమ్మద్ అక్బర్ హుస్సేన్,** వయస్సు: 36 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 19-61/1, మారుతీ నగర్, అచ్చంపేట్, నాగర్‌కర్నూల్ (జిల్లా), పిన్ కోడ్: 509375, ఫోన్ నెం. 9912211845, **4) కనకాని ఆంజనేయులు, తండ్రి కనకాని రాములు,** వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, ఇం.నెం. చిన్నకుంట (గ్రా॥), పద్ర (ఎం & పి), నాగర్‌కర్నూల్ (జిల్లా), పిన్ కోడ్: 509375, ఫోన్ నెం. 9885783771. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధవారసులు | రూ. **42,03,380/-** (రూపాయలు నలభై రెండు లక్షల మూడు వేల మూడు వందల ఎనభై మాత్రమే) |

**MHBNRTF2103310003 - స్థిరాస్తి యొక్క వివరణ:** నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట్ గ్రా॥ మరియు మం॥ వద్ద సర్వే నెం. 154లో 170.71 చ॥గ॥ల విస్తీర్ణములోని ఒక్కొక్కటి 85.16 చ॥గ॥ల గల వాణిజ్య సముదాయములోని నెం. 1-37/ఎ/బి (అసెస్‌మెంట్ నెం. 1191007658) యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** షట్టర్ స్థలం నెం. 06, **పడమర:** ఇతరుల యొక్క భూమి, **ఉత్తరం:** ఆర్ & బి రోడ్డు, **దక్షిణం:** 15 అడుగుల రోడ్డు.
ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.
ప్రదేశం: అచ్చంపేట సం/- అధీకృత అధికారి
తేది: 24.04.2025 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**Protium** **ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, Off. ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్వాధీనతా ప్రకటన**
**(సెక్షన్ 13(4) క్రింద మరియు అనుబంధం- IV ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా)**
ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) (SARFAESI చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకముందు ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్** గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది : 29 జనవరి, 2025**తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీతలు: క్రిస్టల్ టెక్నాలజీస్ దాని ప్రొప్రైటర్ శ్రీవాణి ఆకవరం తండ్రి ఆకవరం పుల్లయ్య & సహ-రుణగ్రహీత: 1. శ్రీవాణి ఆకవరం తండ్రి ఆకవరం పుల్లయ్య 2. ప్రవీణ్ బొందుగుల కేరాఫ్ సత్యనారాయణ బొందుగుల** వారికి చెందిన **రుణ ఖాతా నెం. GS003MF01638148** క్రింద నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **తేది: 28 జనవరి, 2025 నాటికి రూ. 30,12,464.26/- (రూపాయలు ముప్పై లక్షల పన్నెండు వేల నాలుగు వందల అరవై నాలుగు మరియు పైసలు ఇరవై ఆరు మాత్రమే)**ను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత(లు) బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది : 24 ఏప్రిల్, 2025న** స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం **తేది: 28 జనవరి, 2025 నాటికి రూ. 30,12,464.26/- (రూపాయలు ముప్పై లక్షల పన్నెండు వేల నాలుగు వందల అరవై నాలుగు మరియు పైసలు ఇరవై ఆరు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ + వెచ్చించిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**చరాస్తి వివరణ- షెడ్యూల్ ఆస్తుల వివరాలు**

| సరఫరాదారు/ OEM పేరు | | వివరణ | పరిమాణం | ఇన్వాయిస్ నెం. & తేదీ |
|---|---|---|---|---|
| ZIPTRONICS MACHINE TOOLS PVT LTD | 1 | BATLIBOI MAKE (CHETAK 80 MC) BT40 FANUC OI MF PLUS | 1 | ZMTPL/CT/ 23-24 Dated 10.03.2023 |
| | 2 | OPT 8000 RPM | 1 | |
| | 3 | 4th Axis Provision W/o Cable, Connectors | 1 | |
| | 4 | 4th Axis Motor & Drive Suitable for Ucam 250 Dia | 1 | |
| | 5 | 4th Axis Motor Cable & Connectors Up to M/c Roof | 1 | |
| | 6 | Air Gun | 1 | |
| | 7 | Coolant Gun | 1 | |
| | 8 | First Fill of Oil | 1 | |
| | 9 | Full Pack | 1 | |
| | 10 | Transportation with transit insurance | 1 | |
| | 11 | Extra 2 Years Warranty | 1 | |
| | 12 | Stabilizer | 1 | |
| | 13 | Cutting Tool Holders 24 No's | 1 | |

స్వాధీనతా తేది: 24 ఏప్రిల్, 2025 సం/- అధీకృత అధికారి
స్వాధీనతా ప్రదేశము: హైదరాబాద్ ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్

# పహల్గాం ఉగ్రవాదుల దాడి అమానుషం

**• ఆలూరులో ముస్లిం మైనారిటీల ర్యాలీ**



**చేవెళ్ల, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** కశ్మీర్‌లోని పహల్గామ్ లో పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని కాల్చి చంపడాన్ని నిరసిస్తూ, చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో ముస్లింలు మైనార్టీల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో పహాల్గం లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ అలూర్ ముస్లిం మైనారిటీస్ కమిటీ ముఖ్త కంఠంతో ఖండించారు. శుక్రవారంరోజున మధ్యాహ్నం నమాజ్ చదివిన తర్వాత నల్ల బ్యాచ్ ధరించి ర్యాలీ నిర్వహించారు.,పాకిస్థాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ, చనిపోయిన.వారి ఆత్మ కు దేవుడు శాంతిని చేకూర్చాలని మౌనం పాటించి ప్రార్థనలు చేశారు. ఏ కులం ఏ మతం అని అడిగి చంపడం హీనమైన చరియా అని, జంతులవలే ప్రవర్తించడం ఇది ఇస్లాం కి వెతిరేకం భరత ప్రజలు అందరూ ఐక్యత తో ఉండి ఉగ్రవాదుల అంతు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు గ్రామ ముస్లిం మైనార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల గొంతుకై పుట్టిన పార్టీ బీఆర్ఎస్

**• ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ అధ్యక్షతన ఈ నెల 27 న జరగనున్న "చలో వరంగల్" 25వ రజతోత్సవ వేడుకల ఏర్పాట్లపై పెట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని జిహెచ్ఎంసి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి మున్సిపాలిటీ లకు చెందిన కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు హాజరైనారు. ఈనెల 27వ తేదీ ఆదివారం రోజున వరంగల్లో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల ఏర్పాట్లపై ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న వివక్షతపై మన నాయకులు, పెద్దలు కేసీఆర్ తెలంగాణ స్వరాష్ట్ర సాధన తోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి 2001 లో టిఆర్ఎస్ పార్టీని స్థాపించారు. పార్టీ స్థాపించిన వాటి నుంచి ఎన్నో అవమానాలను తట్టుకుంటూ తెలంగాణ వానిని వినిపిస్తూ తెలంగాణ ప్రజల గొంతుకై పాలకులతో కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానేత కెసిఆర్ అన్నారు. స్వరాష్ట్రాన్ని సాధించిన 10 ఏళ్లలోనే అభివృద్ధి, సంక్షేమాలతో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా అభివృద్ధి చేసి సస్యశ్యామలం చేసిన ఘనత బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లేలా అందరం సమన్వయం చేసుకుంటూ బయలుదేరి వెళ్లి చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ డిప్యూటీ మేయర్, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిదులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించుకున్న హైదరాబాద్ వాసీ

**• ఆనందం వ్యక్తం చేసిన కుటుంబసభ్యులు, స్థానికులు**

**• గిన్నిస్‌బుక్ అవార్డు గ్రహీత మందపాటి వేణు**



**జవహర్‌నగర్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** కుటుంబ సభ్యులు స్నేహితుల సహకారం మరువలేనని గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించుకున్న హైదరాబాద్, నాగారం కు చెందిన మందపాటి వేణు అన్నారు. 2024 డిసెంబరు 1న 1046 మంది సంగీతకారులు గంట వ్యవధిలో స్వరాలు వాయించి ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయగా, మందపాటి వేణు ప్రతిభను గుర్తించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గుర్తింపు లభించింది. ఈ ప్రత్యేక ప్రదర్శనలో 18 దేశాల నుండి సంగీత కారులు పాల్గొన్నారు. హైదరాబాద్ లోని లైఫ్ చర్చ్ లో జరిగిన వేడుకలో ఏప్రిల్ 14వ తారీఖు న గిన్నిస్ బుక్ రికార్డ్ ప్రతినిధులు ఆనంద్ రాజేంద్రన్, మరియు బ్రదర్ అనిల్ కుమార్ చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు. ఈ ఘనత సాంధించినందుకు మండిపాటి వేణు ను నాగారం పరిసరప్రాంత ప్రముఖులు, పెద్దలు పుర ప్రముఖులు, హితులు తదితరులు అభినందించారు.

# మూగ వేదన..!

**• మండువేసవిలో పశుగ్రాసం, నీటి కొరత**

**• మండుతున్న గడ్డి ధరలు**

**• కనిపించని నీటి తొట్లు..**



**కోదాడ (నినాదం):** ఓ వైపు భగభగ మండే ఎండలు తినడానికి కడుపునిండా మేత, తాగడానికి నీళ్లు దొరకక మూగజీవాలు పడుతున్న వేదన అంత ఇంత కాదు. మూడేళ్ల వర్షాభావ పరిస్థితుల వల్ల ఇప్పటికే భూగర్భజలాలు అడుగంటి పోయాయి. బోరు బావులు వట్టి పోయాయి. పశువులు తాగడానికి నీరు, తినడానికి మేత దొరికే పరిస్థితి లేదు. గ్రామాల్లో నీటితొట్లను ఏర్పాటు చేసి అందుబాటులో ఉంచాల్సిన పంచాయతి అధికారులు సైతం వట్టించుకోకపోవడం శోచనీయం. సాగు చేసిన వరి చేలు 75 శాతం ఎండిపోయాయి. ఎండిన వరి చేలు గ్రాసం కింద మేసేశారు. రావాల్సిన ఎండు గడ్డిలో పావు వంతు మాత్రమే వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీంతో పశుగ్రాస, నీటి కొరత రైతులను కలవర పాటుకు గురిచేస్తోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3.27 లక్షల ఆవులు, 6.46 లక్షల గేదెలు, 21.31 లక్షల గొర్రెలు, 5.09 లక్షల మేకలు ఉన్నాయి.

## అనంతగిరి మండలంలో ఆవులు 314

గేదెలు 6230,గొర్రెలు 7276,మేకలు 2924 ఉన్నాయి. పెద్ద రకం పశువులకు రోజుకు 5 కిలోలు, దూడలకు రోజుకు 2-3 కిలోల చొప్పున గ్రాసం అవసరం ఉంటుంది. ఒక్కో రోజుకు 30 నుంచి 40 లీటర్ల నీళ్లు అవసరమవుతుంది. సగటున చూసినట్లయితే మండలంలోని మొత్తం పశు వులకు రోజుకు 16.5 మెట్రిక్ టన్నుల గడ్డి, 94 వేల లీటర్ల నీళ్లు అవసరం ఉంటుంది. వేసవి రెండు నెలల కాలంలో చూసినట్లయితే 990 మెట్రి టన్నుల గడ్డి పశువులకు నిలువ చేయాల్సి ఉంది. మండలంలో ఈ యాసంగి సీజన్లో 20126 ఎకరాల్లో మాత్రమే వరి సాగు చేశారు. మంచిగా పంటలు పండితే ఎకరాకు 1మెట్రిక్ టన్ను ఎండగడ్డి రావాల్సి ఉంది. కానీ కోత యంత్రాల వల్ల రావాల్సినంత రావడం లేదనీ అధికారులు అంటున్నారు. నిలువ చేసుకుందామంటే ధరలు భగభగ మండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## భారీగా పెరిగిన పశుగ్రాసం ధర...

ఈఏడాది వరిసాగు విస్తీర్ణం తగ్గడంతో పశు గ్రాసం కష్టాలు మొదలయ్యాయి. దీనికి తోడు ఆధునిక వ్యవసాయం పేరిట కోత యంత్రాలతో వరి పంట కోయడం వల్ల రావాల్సినంత ఎండు గడ్డి రాకుండా పోతుందని రైతులు వాపోతున్నారు. గ్రాసం కొరతను నివారించేందు ప్రతి ఏడాది ప్రభుత్వం వేసవి ప్రారంభంలోనే గడ్డి విత్తనాలను పశు వైద్య శాఖ ద్వారా రైతులకు అందించేది. కానీ ఈ ఏప్రిల్ నెల ముగిసే సమయానికి రైతులకు సరఫరా చేయలేదు. గతంలో మండలంలోని పరిసర ప్రాంతాల్లో ట్రాక్టర్ గడ్డి ధర రూ.6 వేల నుంచి 7 వేల ధరకు లభించేది. ప్రస్తుతం రైతులు పొరుగున్న చిలుకూరు మునగాల మండలాల గ్రామాలకు వెళ్లి రూ.10వేల నుంచి 15వేల వరకు వెచ్చించి పశుగ్రాసం తెచ్చుకుంటున్నారు. ఒక గడ్డి బిండ రూ. 100 కు దొరుకుతుందని అంటున్నారు. అధిక ధరలు వెచ్చించి గడ్డి కొనాలా ఉన్న పశువులను సంతలో అడ్డికి పావు పేరు చొప్పున అమ్మేయాలా అని రైతులు ఆవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వమే ఉచితంగా గడ్డిని పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.

## కనిపించని నీటితోట్ల జాడ...?

మండలంలో 20 గ్రామ పంచాయతీలు కేవలం రెండు గ్రామాలలో మాత్రమే నీటి తోట్లను నిర్మించింది. భూగర్భ, అడుగంటిపోయి బోరుబావులు ఎండి పోవడంతో ప్రస్తుతం తాగునీటి కోసం మూగజీవాలు అల్లాడుతున్నాయి. అధికారులు మాత్రం మిగిలిన గ్రామాలలో పశు వుల కోసం నీటి తొట్లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపించడం లేదు.

## బహువార్షిక పశు గ్రాసం పెంచుకోవాలి.

**పశువైద్యాధికారి, సురేందర్ (అనంతగిరి మండలం)**

ఇప్పటికే అనంతగిరి ఆసుపత్రి పరిధిలో 600 కిలోల గడ్డి విత్తనాలు 75శాతం సబ్సిడీపై పంపిణీ చేశాం. రైతులు ఉన్న కొద్దిపాటి నీళ్లతో బహు వార్షిక పశు గ్రాసం పెంచుకోవాలి. తమ పశువులను నేత కోసం ఎండల్లో తోలకూడ దన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే ఆరుబయట మేపాలన్నారు. తమ పశువులను పాకల్లోనే ఉంచాలన్నారు. పశు వులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందు జాగ్రత్త చర్యల కోసం ఇంజక్షన్లు వేస్తున్నాం.

**Unity Small Finance Bank Limited** UNITY
రిజిస్టర్డ్ కార్యాలయము: బసంత్ లోక్, బసంత్ విహార్, న్యూ ఢిల్లీ-110057.
కార్పొరేట్ ఆఫీస్: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీన, శాంతక్రజ్ (ఇ), ముంబయి-400098

**డిమాండ్ నోటీసు** సెక్షన్ 13(2) క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని నిబంధల క్రింద.
చట్టము క్రింద యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు రూల్ 3తో చదవబడే చట్టములోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీత(లు)ను కోరుతూ చట్టములోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. నోటీసు(లు)లో కొన్ని పోస్టల్ రిమార్కుల ప్రకారం అందజేయబడనందున సదరు నోటీసు(లు) ప్రత్యామ్నాయ సర్వీస్ పద్ధతి ద్వారా అంటే వార్తా పత్రికలలో ప్రచురించడం ద్వారా సదరు నోటీసు(లు) రుణగ్రహీత(లు)కు అందజేయబడుతున్నవి.

| | రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | డిమాండ్ నోటీసు తేది: |
|---|---|---|
| 1 | 1. భార్గవి ట్రేడర్స్ (రుణగ్రహీత) 2. బిల్లకంటి మహేందర్ రావు (సహ-రుణగ్రహీత) 3. బిల్లకంటి మానస (సహ-రుణగ్రహీత & తనఖాదారు). ఎన్‌పిఎ తేది: 04.04.2025. మంజూరు తేది: 22.11.2022 రుణ ఖాతా నెం. USFBWARLOAN000005005924 రుణ మొత్తం: రూ. 25,49,327/- | 15.04.2025 పంపిన తేది: 17.04.2025 09.04.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 25,03,214.96 మరియు వడ్డీ & ఇతర చార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: జిల్లా రిజిస్ట్రేషన్ హన్మకొండ, పర్కాల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో హన్మకొండ జిల్లా, నడికుడ మం॥, నడికుడ గ్రా॥ వద్ద భూమి విస్తీర్ణము 358.8 చ॥గ॥లలోని 1204.00 చ॥అ॥ల ఆర్‌సిసి బిల్టప్ ఏరియా కలిగిన డోర్ నెం. 1-159 యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: 50"-00' వెడల్పు రోడ్డు, దక్షిణం: 16"-00" వెడల్పు రోడ్డు, పడమర: కప్పల రాయేష్ యొక్క ఇల్లు, ఉత్తరం: మద్దెల కోటేశ్వర్ యొక్క ఇల్లు.

[illegible]


| | రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | డిమాండ్ నోటీసు తేది: |
|---|---|---|
| 20 | 1. శ్రీ శ్రీ సేవాలాల్ మోటార్ డ్రైవింగ్ స్కూల్ (రుణగ్రహీత), 2. ముదావత్ చందు (సహ-రుణగ్రహీత) 3. ముదావత్ లాలు (సహ-రుణగ్రహీత & తనఖాదారు), 4. ముదావత్ రూప్లి (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేది: 04.04.2025. మంజూరు తేది: 08.12.2023 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005014025 రుణ మొత్తం: రూ. 15,20,191/- | 15.04.2025 పంపిన తేది: 17.04.2025 09.04.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 15,72,490.12 మరియు వడ్డీ & ఇతర చార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మం॥, వెంకటాపూర్ తాండ గ్రామపంచాయతీ మరియు పడ్కల్ రెవెన్యూ గ్రా॥ వద్ద భూమి విస్తీర్ణము 553.00 చ॥గ॥లలోని 675.00 చ॥అ॥ల బిల్టప్ ఏరియా గల ఎ.సి.సి. గృహము ఇం.నెం. 15-96 (పిటిఐఎన్ నెం. 328175801402) యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: ఎం. మేగ్య యొక్క ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: రోడ్డు, పడమర: గోబ్య యొక్క ఇల్లు.

సదరు బకాయిలు 60 (అరవై) రోజులలోగా తిరిగి చెల్లించడములో విఫలమైతే చట్టములోని నిబంధనల క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులు జప్తు చేయడం దిగువ సంతకముదారుకు తప్పనిసరి అవుతుంది. చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం మీరు అమ్మకము, లీజు, ఇతరత్ర ఏ రూపములోనైన ఇందులో తెలిపిన స్థిరాస్తులలో దేనితోనైన వ్యవహరించడం నుంచి లేదా బదిలీ చేయడం నుంచి నిరోధించబడతారు. ఈ నిబంధనలలో దేనినైన ఉల్లంఘిస్తే నేరమవుతుంది. చట్టము క్రింద శిక్షించబడగలరు. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకముదారు వద్ద కలదు. రుణగ్రహీత(లు) తాము కోరుకుంటే దానిని దిగువ సంతకముదారు నుంచి ఏ పనిరోజునైన సాధారణ పనివేళల్లో పొందవచ్చును.
ప్రదేశం: తెలంగాణ సం/- (అధీకృత అధికారి)
తేది: 26.04.2025 యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**• మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



**చేవెళ్ల, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** చేవెళ్ల మండల పరిధి రావులపల్లి గ్రామానికి చెందిన దాదాపు 25 మంది వివిధ పార్టీల యువకులు డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో,మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈనెల 27న జరగబోయే టిఆర్ఎస్ రజకోసవసభ ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలను ప్రజలను తరలించి, విజయవంతం చేయాలని అన్నారు.

# పాక్ ఎప్పుడూ పక్కలో బల్లెమే !




సంపాదకీయం

భారత్‌లో ఉగ్రదాడులు జరినప్పుడల్లా పాక్ బుకాయింపులతో కాలక్షేపం చేస్తుంది. తనకు సంబంధం లేదని చెబుతుంది. ఉగ్రవాదులకు మాదేశంలో స్థానం లేదని చెప్పడం కూడా అలవాటు చేసుకుంది. ముంబై ఉగ్రదాడుల సమయంలోనూ ఇదే చెప్పింది. అలాగే అజ్మల్ కసబ్ గురించి వివరాలు చెప్పినా కసబ్ మా దేశస్థుడు కాదని బొంకింది. చివరకు కసబ్ పుట్టుపూర్వోత్తరాలు బయటపడ్డాక కూడా అదే పాట పడింది. ఇప్పుడు పహల్గాం ఉగ్రదాడితో తమకు సంబంధం లేదని పేర్కొంది. మరి ఢిల్లీలోని పాక్ రాయబాబరి కార్యాలయంలో కేక్ సంబరాలపై ఆ దేశం స్పందించాల్సి ఉంది. ముష్కరులకు పాక్ పూర్తి మద్దతు ఇస్తోందన్న వాదనకు కేక్ వ్యవహారం పక్కా రుజువుగా నిలిచింది. ఇవన్నీ మరచిపోయి బలూచిస్థాన్ ఘటనలను భారత్‌కు అంటగట్టె ప్రయత్నం చేసి చేతులు కాల్చుకుంది. మనం టెర్రరిస్టుల జాబితా సమర్పించినా, వారు పాక్‌లో తిష్టవేసుకుని వున్నా వారిని మాత్రం అప్పగించడం లేదు. హాఫీజ్ సయీద్ లాంటి ఉగ్రవాదులను దాచిపెడుతోంది. వారికి పాలుపోసి పెంచుతోంది. ఇదంతా ఒక ఎత్తయితే దాడి తరవాత పాక్ నాయకులు చేస్తున్న ప్రకటనలు ఆ దేశ కుత్సితాన్ని బయటపెడుతున్నాయి. దాడులను ఏనాడు పాక్ ఖండించడం లేదు. ఆధారాలు చూపితే చర్యలు తీసుకోవడం లేదు. సరికదా తాజాగా కూడా పాక్ నేతల ప్రకటనలు ఉగ్రవాదులకు ఊతమించ్చేలా, పాక్ అండదండలతో వ్యవహారం నడిచినట్లుగా కనిపిస్తోంది. నిజానికి మత ప్రాతిపదికన భారత్‌ను చీల్చుకుని ఏర్పడ్డ పాక్ పాలకులు ఏనాడూ నిజాయితీగా లేరు. భారత్‌ను వర్గశతృవుగా చూపించి పబ్బం గడుపుకోవడం, కాశ్మీర్ బూచి చూపి ప్రజలను వశపర్చుకోవడం తప్ప..ఆ దేశం సర్వ నాశనం అయినా వారికి పట్టింపు లేదు. ఇదంతా నాటి భాతర పాలకులు చేసిన దుర్మార్గపు రాజకీయ క్రీనీడ కారణంగా మనకు సంక్రమించిన రావణకాష్టంగా చెప్పుకోవాలి. దీనికి ఎక్కడో ఓ చోట మందు పెట్టాలి. వ్రణం తీవ్రమయితే కాలు తీసేయాల్సిందే. పాక్ కాల్లూచేతులు విరిచేందుకు వెనకాడరాదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడ్డ టెర్రరిస్టుల విషయంలో దాయాది పాక్ దేశ అసలు రంగు ఇప్పుడు బయటపడింది. బయటకు మాత్రం పహల్గాం టెర్రరిస్ట్ దాడితో మాకు సంబంధం లేదని సుద్దాపూస మాటలు మాట్లాడి.. దాడిని ఖండించింది. కానీ పాక్ ఉప ప్రధాని వ్యాఖ్యలతో వారి నిజస్వరూపం బట్టబయలైంది. 28 మంది అమాయక ప్రజలను అత్యంత కిరాతకంగా ఊచకోత కోసిన నరరూప రాక్షసులను పాక్ డిప్యూటీ పీఎం ఇషాక్ దార్ స్వాతంత్య్ర సమరయోధులతో పోల్చాడు. ఆయన వ్యాఖ్యలతో పాక్ వక్రబుద్ధి ప్రపంచదేశాల ముందు మరోసారి తేటతెల్లమైంది. పహల్గాం ఘటనపై ఇషాక్ దార్ ఇస్లామాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ జిల్లాలో దాడులు చేసిన వారు స్వాతంత్య్ర సమరయోధులు అని అభివర్ణించారు. భారత్ సింధూ నది జలాల ఒప్పందాన్ని రద్దు చేయడంపైన కూడా తనకు తోచిన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్‌లో 240 మిలియన్ల మందికి సింధు నది నీరు అవసరం. మీరు ఆ ఒప్పందాన్ని ఆపలేరు. ఒకవేళ ఇండస్ ట్రీటీ- రద్దు చేస్తే అది యుద్ధ చర్యకు సమానం అని హెచ్చరించారు. ఆ దేశం కూడా అదే విధమైన ప్రతిచర్యను ఎదుర్కొంటుందని అన్నారు. 28 మందిని మానవత్వం లేకుండా మట్టుబెట్టిన ఉగ్రవాదులను పాక్ ప్రధాని ఏకంగా స్వాతంత్ర సమరయోధులతో పోల్చడంపై భారత ప్రజలు భగ్గుమంటున్నారు. ఇదే పాక్ అసలైన బుద్ధి అని విమర్శిస్తు న్నారు. పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోంది అనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. పర్యాటకులను మతం ఆధారంగా పరిశీలించి, అడిగి మరీ ఉగ్రమూకలు విచక్షణరహితంగా కాల్పులు జరిపాయి. ముష్కరుల పాశవిక దాడిలో 26మంది అమాయక ప్రజలు మృతి చెందగా.. మరికొందరు పర్యాటకులు బుల్లెట్ గాయాలకు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో పహల్గాంలో దాడికి పాల్పడిన ముష్కరుల కోసం భారత దళాలు జమ్మూ కాశ్మీర్‌ను అణువణువునా శోధిస్తున్నారు. అందరూ నిరాయుధులు.. సామాన్యులు..తమను విడిచిపెట్టాలని బతిమలాడినా ఉగ్రమూకలు పట్టించుకోలేదు. తలకు తూపాకీ గురిపెట్టి అత్యంత కర్కశంగా వారిని కడతేర్చారంటే ఎంతటి మత దురహంకారులో అర్థం చేసుకోవాలి. . కశ్మీర్‌లోని బైసరన్ లోయలో జరిగిన ఈ దాడి వెనక లష్కరే తయ్యూబా చీఫ్ హాఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్టు తాజాగా వెలుగులోకి వచ్చింది. సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు సైఫుల్లా..ఉగ్రమూకలను అమాయకుల మీద ఊసిగొల్పారని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎల్ఈటీకి అనుబంధంగా ఉన్న కరుడుగట్టిక ఉగ్రవాదుల బృందం బైసరన్‌లో నిర్దాక్షిణ్యంగా 26 మంది అమాయకులను మట్టుపెట్టింది. నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఈ బృందంలో ప్రధానంగా విదేశీ ఉగ్రవాదులు ఉంటారు. వీరికి స్థానిక మిలిటెంట్లు తోపాటు కశ్మీర్‌లో మద్దతుదారులు మరికొందరు పని చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. పాక్ ప్రభుత్వ మద్దతుతో హాఫీజ్ సయీద్, అతడి ముఖ్య అనుచరులు ఈ ఉగ్రమూకలకు నేరుగా సహాయపడి ఉండొచ్చని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎప్పుడైనా టెర్రరిస్టులు పాక్ నుంచే వస్తుంటారు. పాక్ నుంచే శిక్షణ పొందుతారు. పాక్ వారిని ఉసిగొల్పుతుంది. కనుక మనం తీసుకునే చర్యలు ప్రపంచం కూడా హర్షించేలా.. పాక్ నడ్డివిరిచేలా ఉండాలి. పాక్ ఇక జన్మలో కోలుకోకుండా చేయాలి. దెబ్బకొడితే జీవితాంతం మరచిపోకుండా చేయాలి. అప్పుడే మనకు ఈ ఉగ్రదాడుల బెడద ఉండదు. అయితే ఎంతసేపు ఎవరు దాడిచేస్తారో అన్న అప్రమత్తతో పాటు ఉగ్రవాదుల ఏరివేతలో ఇజ్రాయిల్ సహకారం తీసుకుంటే మంచిది.

# కాందహార్ హైజాక్ నుంచి క్రమంగా దాడులు

## పాక్‌లో తిష్టవేసి మాస్టర్ ప్లాన్స్ వేస్తున్న టెర్రర్ గ్రూపులు.. హాఫీజ్ సయీద్ ఇందులో మాస్టర్ మైండ్

**న్యూఢిల్లీ, (నినాదం): కాందహార్ విమానం హైజాక్ ఘటనను ఏ భారతీయుడు మరచిపోడు. నేపాల్ వెళ్లిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేయించి, జైలు నుంచి విడుదలయిన ఉగ్రవాదులంతా పాక్‌లోనే ఉన్నారు. వారే తదుపరి అనేక టెరరర్ దాడులకు మూలకారుకులు. ముంబై మారణకాండ లాంటి ఘటనలకు కారకుడైన హాఫీజ్ సయీద్.. టెర్రరిస్టులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి పోషిస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. గత కొంతకాలంగా ఈ టెర్రరిస్టు బృందం కశ్మీర్ లోయలో క్రియాశీలకంగా ఉన్నట్టు నిఘా వర్గాలు చెబుతున్నాయి.**





గతేడాది సోనమార్గ్, బూతాపత్రీ, గందేర్బల్ దాడుల్లో ఈ బృందమే పాలు పంచుకుంది. గత అక్టోబర్‌లో బూతాపత్రిలో జరిగిన దాడిలో ఇద్దరు ఆర్మీ జవాన్లు సహా మొత్తం నలుగురు మృతి చెందారు. అదే నెలలో సోనామార్గ్ టెన్నెల్ కార్మికులను టార్గెట్ చేస్తూ జరిగిన దాడిలో ఆరుగురు కార్మికులతో పాటు ఓ డాక్టర్ కూడా కన్నుమూశారు. అయితే, గత డిసెంబర్‌లో ఈ టెర్రరిస్టు బృందానికి చెందిన జునైద్ అహ్మద్ భట్ అనే లష్కర్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుపెట్టాయి. మిగిలిన వారు ఎలాగోలా తప్పించుకుని, సమీప అడవుల్లోకి పారిపోయారు. భారీ దాడి చేశాక ఈ ఉగ్రమూకలు అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోతాయని నిఘా వర్గాలు చెబుతున్నాయి. పాకిస్థానీ హ్యాండర్ల నుంచి తదుపరి ఆదేశాలు అందే వరకూ అక్కడి అడవుల్లోనే తలదాచుకుంటారని తెలిపాయి. తాజా దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులు ఎల్ఈటీ చీఫ్ హాఫీజ్ సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు నియంత్రణలోని వారే అని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. వీరికి పాక్ మిలిటరీతో పాటు- ఐఎస్ఐ నుంచి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అంది ఉండొచ్చని అనుమానిస్తున్నాయి. బైసరన్ లోయలో మూడు ప్రాంతాలను టార్గెట్ చేసుకున్న ఉగ్రమూకలు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. పోలీసుల కథనాల ప్రకారం, ఓ ప్రాంతంలో ఐదు మందిని, మరో మైదాన ప్రాంతంలో ఇద్దరిని, లోయ సరిహద్దు వద్ద మిగతా వారిని ఉగ్రవాదులు బలి తీసుకున్నారు. ఫెన్సింగ్ దాటి పారిపోగలిగిన వారు ఈ దాడి నుంచి తప్పించుకోగలిగారు. మరోవైపు, దాడికి పాల్పడిన వారి రేఖాచిత్రాలను జమ్మూ కశ్మీర్ పోలీసులు విడుదల చేశారు. వీరిలో ఇద్దరు పాకిస్థానీలు కాగా మరొకరు స్థానిక అనంత్‌నాగ్ జిల్లా వాస్తవ్యుడు. నిందితుల ఆచూకీ చెప్పిన వారికి రూ.20 లక్షల నజరానాను కూడా పోలీసులు ప్రకటించారు. సమీప అడవుల్లో ఉగ్రవాదులు తలదాచుకున్న స్థావరాలను గురువారం భద్రతా దళాలు గుర్తించాయి. వారి జాడ కనిపెట్టేందుకు భద్రతా దళాలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో భారత్- పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు అలుముకుంటున్నాయి. భౌతికమైన దాడులే కాకుండా పాక్ గుండెను దెబ్బతీసేలా చర్యలకు భారత్ పూనుకుంది. సింధునది జలాల నిలిపివేత ఇందులో ప్రధానమైనదని చెప్పాలి. ఎందుకంటే జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో పాకిస్తాన్ పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. లష్కరే తోయిబా అనుబంధ ఉగ్రసంస్థ టీఆర్ఎఫ్ ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది టూరిస్టుల మరణించారు. దీంతో ప్రజలు పాకిస్తాన్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే అరేబియా సముద్రంలోకి భారత నేవీ ఐఎన్ఎస్ విక్రాంత్ ప్రవేశించింది. ఇది ప్రస్తుతం పాకిస్తాన్ దిశలో ఉంది. భారత నేవీ సీ స్కిమ్మింగ్ టార్గెట్లను ఖచ్చితంగా ఛేదించే పరీక్షల్ని విజయవంతంగా నిర్వహించింది. ఇదిలా ఉంటే, మరోవైపు భారత వైమానిక దళం తన కీలకమైన సైనిక విన్యాసాలను చేపట్టింది. ఎక్సర్సైజ్ ఆక్రమన్ పేరు భారీ ఎత్తున సైనిక విన్యాసాలు నిర్వహించింది. గురువారం సెంట్రల్ సెక్టార్‌లో పెద్ద ఎత్తన వార్ గేమ్ ఎక్సర్సైజ్ నిర్వహించింది. పర్వతాలు, భూతల లక్ష్యాలను దాడి చేసే సామర్థ్యాలపై దృష్టి పెట్టింది. ఈ ఎక్సర్సైజ్‌లో రాఫెల్ యుద్ధ వివానాలు పాల్గొన్నాయి. ఇందులో లాంగ్ రేంజ్ దాడులు, శత్రు స్థావరాలపైన దాడుల వంటి వాటిని నిర్వహించాయి. వైమానిక దళాని చెందిన కీలక ఆస్తులు పలు వైమానిక స్థావరాల నుంచి తూర్పు వైపుగా తరలించినట్లు- తెలుస్తోంది. పంజాబ్ అంబాలాలో, పశ్చిమ బెంగాల్ హాషిమారాలో వైమానిక దళం రెండు రాఫెల్ స్క్వాడ్రన్లను మోహరించింది.

# న్యూయార్క్ టైమ్స్ పైత్యం

## పహల్గాం వార్త ప్రజెంటేషన్‌లో తప్పిదం.. తీవ్రంగా తప్పపట్టిన అమెరికన్ ప్రభుత్వం

**వాషింగ్టన్, (నినాదం):** పహల్గాం ఉగ్రదాడిపై అమెరికా పత్రిక న్యూయార్క్ టైమ్స్ కవరేజీని అక్కడి ప్రభుత్వం తీవ్రంగా తప్పుపట్టింది. 'హౌస్ ఫారెన్ అఫైర్స్ కమిటీ- మెజార్టీ' ఎక్స్ హ్యాండిల్‌లో ఈ మేరకు పోస్టు చేసింది. వాస్తవానికి ఆ పత్రిక ప్రచురించిన పహల్గాం ఘటన వార్తలో.. దాడి చేసిన వారిని 'టెర్రరిస్టు'లుగా కాకుండా తప్పుదోవ పట్టించేలా 'మిలిటెంట్లు'గా చిత్రీకరిస్తూ శీర్షికను పెట్టింది. అంతేకాదు వార్తలో కూడా మిలిటెంట్లు, గన్‌మెన్‌లు అని రాసుకొచ్చింది. అలాగే ఇది ఓ సాధారణ కాల్పుల ఘటనలా రాసింది. ఈ వార్త క్లిప్పింగ్‌ను ఎర్రటి అక్షరాలతో సరిచేసిన 'హౌస్ ఫారెన్ అఫైర్స్ కమిటీ- మెజార్టీ' ఎక్స్‌లో పోస్టు చేసింది. హేయ్ న్యూయార్క్ టైమ్స్. నీకోసం ఈ తప్పు మేము సరిచేశాము. ఒక్క ముక్కలో చెప్పాలంటే ఇది 'ఉగ్రదాడి'. ఏది ఏమైనప్పటికీ భారత్ లేదా ఇజ్రాయెల్‌లో ఉగ్రవాదం విషయానికి వచ్చేసరికి న్యూయార్క్ టైమ్స్ నిజాలను మాయం చేస్తుందని ఘాటుగా వ్యాఖ్యానించింది. ఇదిలావుంటేభారత్‌పై అమెరికా విదేశాంగశాఖను ప్రశ్నించి.. ఏదైనా వ్యాఖ్యలు చేయిద్దామని ప్రయత్నించిన పాక్ జర్నలిస్టుకు భంగపాటు ఎదురైంది. దీనికితోడు పహల్గాం దాడి విషయంలో వాషింగ్టన్ న్యూఢిల్లీకి ఎంత అండగా ఉందో చెప్పే ఘటన మరొకటి చోటు-చేసుకొంది. భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తత నెలకొనడంపై అమెరికా విదేశాంగ ప్రతినిధి టామ్మీ బ్రూస్‌ను ఓ పాక్ జర్నలిస్టు అడిగాడు. దీనికి ఆమె స్పందిస్తూ.. నేను దానిపై ఎటువంటి వ్యాఖ్యలు చేయను. మనం ఇంకో సబ్జెక్టు మాట్లాడుకుందాం. ఇప్పటికే అధ్యక్షుడు ట్రంప్, మంత్రి మార్కో రూబియో మాట్లాడారు. అందుకే ఆ విషయంపై నేను మాట్లాడను. చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తాను. క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తాను. ఈ హీనమైన దాడికి పాల్పడిన వారికి శిక్ష పడాలని కోరుకుంటాను అని పేర్కొన్నారు. ఇక ఈ దాడి వెనక పాక్ హస్తం ఉందని భావిస్తున్నారా.. ఉద్రిక్తతలను తగ్గించడానికి ప్రయత్నిస్తారా అన్న ప్రశ్నలకు కూడా ఆమె స్పందించారు. పరిస్థితులు వేగంగా మారుతున్నట్లు మనం చూస్తున్నాం. వాటిని చాలా జాగ్రత్తగా గమనిస్తున్నాం. జమ్మూకశ్మీర్‌పై ఎటువంటి పొజిషన్ తీసుకోలేదని వ్యాఖ్యానించారు. ఈ దాడిపై తన సోషల్ మీడియా ట్రూత్‌లో ట్రంప్ తొలిరోజే పోస్టు చేశారు. కశ్మీర్ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. తీవ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌కు అమెరికా మద్దతుగా నిలుస్తుంది. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. గాయపడినవారు త్వరగా కోలుకోవాలి. ప్రధాని మోదీ, భారత ప్రజలకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని ట్రంప్ పేర్కొన్నారు.



# ఉపప్రధాని ఇషాక్‌దార్ వ్యాఖ్యలు అమానుషం

### టెర్రరిజాన్ని పోషించేదిగా ఉన్నాయి
### క్రికెటర్ డానిష్ కనేరియా పోస్ట్



**వాషింగ్టన్, (నినాదం):** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఘటనపై పాకిస్థాన్ ఉప ప్రధానీ ఇషాక్ దార్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు విమర్శలకు దారితీశాయి. ఉగ్రవాదులను 'స్వాతంత్య్ర సమరయోధులు' అంటూ పిచ్చి ప్రేలాపనలు చేశారు. దీనిపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించాడు. ఇప్పటికే పాక్ ప్రధానీ మౌనంగా ఉండటంపై ప్రశ్నల వర్షం కురిపించిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్ ఉప ప్రధాని ఉగ్రవాదులను ఫ్రీడమ్ ఫైటర్స్ అంటూ సంబోధించారు. ఇది అవమానకరమే కాకుండా.. ఉగ్రవాదానికి మేం మద్దతిస్తున్నాం, ప్రోత్సహిస్తున్నామంటూ బహిరంగంగా అంగీకరించినట్లు- అయిందని డానిష్ పోస్టు పెట్టాడు. ఇప్పటికే పాకిస్థాన్ ఉగ్రవాదులను కాపాడటంతోపాటు ఆశ్రయం కల్పించడంపై డానిష్ సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తూనే ఉన్నాడు. తాను పాక్ లేదా ఇక్కడి ప్రజలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం లేదని స్పష్టంచేశాడు. నేను ఇక్కడ పాకిస్థాన్ లేదా దేశ ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. ఉగ్రవాదం చేతిలో పాక్ తీవ్రంగా బాధపడుతోంది. శాంతి కోసం నిలబడే నాయకత్వం అవసరం ఉంది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించేవారు కాదు. నేను గర్వంగా పాక్ క్రికెట్ జెర్సీని ధరించా. మైదానంలో నా చెమటను చిందించా. చివరికి నన్ను ట్రీట్ చేసిన విధానం కూడా పహల్గాం బాధితులకు భిన్నంగా లేదు. హిందువుగా ఉన్నందుకే లక్ష్యంగా మారా. ఉగ్రవాదాన్ని సమర్థించేవారు సిగ్గుపడాలి. హంతకులను రక్షించేవారు సిగ్గుపడాలి. నేనెప్పుడైనా మానవత్వం, వాస్తవం వైపే నిలబడతా. పాకిస్థాన్ ప్రజలు కూడా ఇలానే ఉంటారని భావిస్తున్నా. వారిని తప్పుదోవ పట్టించొద్దని సుదీర్ఘమైన పోస్టు పెట్టాడు. జమ్మూకశ్మీర్‌లో చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటనపై పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ స్పందించకపోవడంపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా విమర్శలు గుప్పించాడు. ప్రధాని షరీఫ్‌కు వాస్తవం తెలుసంటూ వ్యాఖ్యానించాడు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్నట్లు పేర్కొన్నాడు.

# పాక్‌లో ఉగ్రదాడులకు భారత్ ప్లాన్

## రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు .. పాక్‌కు తిరిగి చేరుకుంటున్న పౌరులు



**ఇస్లామాబాద్, (నినాదం):** పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ పూర్తి యుద్ధానికి బదులుగా, విస్తృత ఉగ్రవాద దాడిని ప్లాన్ చేస్తోందని ఆరోపించారు. మా సమాచారం ప్రకారం, భారతదేశం పూర్తి యుద్ధానికి బదులుగా పాకిస్తాన్ అంతటా విస్తృత ఉగ్రవాద దాడులను ప్లాన్ చేస్తోంది. ఆ ఉగ్రవాద దాడుల్ని తిప్పికొట్టేందుకు మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నాము. అయితే, అలా జరిగితే, అది ప్రతిఫలంగా ఉంటుంది. పాక్ పౌరులు సురక్షితంగా లేకుంటే, వారిపై దాడి జరిగితే, భారత పౌరులు సురక్షితంగా ఉండరు. భారత్ చేసిన దాడి కారణంగా ఒక్క పాకిస్తాన్ పౌరుడు మరణించినా, భారతదేశం భారీ మూల్యం చెల్లించేలా చేస్తాం అని ఆసిఫ్ అన్నారు. పాకిస్తాన్ తన సార్వభౌమాధి, కారం, భద్రతకు ఏదైనా ముప్పు కలిగితే దృఢమైన ప్రతిస్పందన ఎదుర్కుంటారని భారత్‌కి వార్నింగ్ ఇచ్చింది. భారత్ రాజకీయ ఎజెండానున ముందుకు తీసుకెళ్లడానికి పహల్గామ్ వంటి సంఘటనల్ని వాడుకుంటుందని పాకిస్తాన్ జాతీయ భద్రతా కమిటీ- సమావేశం తర్వాత ఒక ప్రకటనలో పేర్కొంది. సింధు జలాల ఒప్పందం రద్దుని యుద్ధ చర్యగా పాకిస్తాన్ అభివర్ణించింది. పహల్గామ్ ఉగ్ర దాడి జరిగిన తర్వాత పాకిస్తాన్ లోలోపల భయపడుతూనే, భారత ప్రతీకారాన్ని ఎదుర్కోవడానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే ఎల్ఓసీ వద్ద పాకిస్తాన్ తన సైన్యాన్ని మోహరించింది. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలో ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. దీని తర్వాత, భారత్‌పై ప్రతీకార చర్యలకు పాల్పడింది. భారత విమానాలకు పాకిస్తాన్ తన గగనతలాన్ని మూసేయడంతో పాటు- ద్వైపాక్షిక ఒప్పందాలను నిలిపేస్తున్నట్లు, వాణిజ్యాన్ని నిలిపేస్తున్నట్లు ప్రకటించింది. ఇదిలా ఉంటే, భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు గుండా తమ దేశానికి తిరుగు ప్రయాణమయ్యారు. పహల్గాంలో 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్న తర్వాత సార్క్ వీసా పథకం ద్వారా భారత్‌లో పర్యటిస్తున్న పాక్ వాసుల్ని 48 గంటల్లోగా తిరిగి తమ దేశానికి వెళ్లిపోవాలని కేంద్ర ప్రభుత్వం కోరిన విషయం తెలిసిందే. దీంతో వివిధ కారణాల దృష్ట్యా భారత్‌లో పర్యటిస్తున్న పాక్ జాతీయుల్లో కొందరు గురువారం అటారీ-వాఘా సరిహద్దు గుండా వెనక్కు వెళ్లిపోయారు. తమ బంధువులను కలుసుకునేం దుకు 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని, ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని కరాచీకి చెందిన ఓ కుటుంబం తెలిపింది. కేంద్ర ఆదేశాల మేరకు బుధవారం అధికారులు అటారీ- వాఘా సరిహద్దును మూసివేశారు.

# విలక్షణ వ్యక్తిత్వం... ఎంఎస్ఆర్‌కే సొంతం



విచిత్ర మనస్తత్వం....నిక్కచ్చిగా వ్యవహరించే నైజం. కుండలు బద్దలు కొట్టినట్లు మాట్లాడే ముక్కుసూటి తనం, నిండైన అమాయకత్వం, మచ్చలేని రాజకీయ జీవితం... వెరసి ఎం.సత్యనారాయణ రావు వ్యక్తిత్వం. మాచినేని సత్యనారా యణ రావు అంటే వెంటనే స్ఫురణకు రాక పోవచ్చు. ఎం ఎస్ ఆర్ అంటే తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. కరీంనగర్ జిల్లాలోని రామడుగు మండలం వెదిర గ్రామంలో ఎంఎస్ఆర్ జనవరి 14, 1934న జన్మించారు. విద్యార్థి దశ నుండే తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై స్పందించే వారు. హైదరాబాద్ లో వి.వి. కళాశాలలో చదువు తున్నపుడు తన గొంతు వినిపించే వారు. 1969 తొలి తెలంగాణ ఉద్యమంలో ఆయన చెన్నారెడ్డి లాంటి నాయకులతో కలిసి చురుకుగా పాల్గొన్నారు. 1971లో తెలంగాణ ప్రజా సమితి ఎంపీగా ఎంఎస్ఆర్ గెలుపొందారు. అనంతరం మరో రెండు పర్యాయాలు కాంగ్రెస్ ఎంపీగా గెలిచారు. 14 ఏళ్ల పాటు ఎంపీగా కొనసాగారు. 1980 నుండి 1983 వరకు ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆయన పార్టీ వ్యవహారాల్లో ఇందిరా గాంధీతో సన్నిహితంగా ఉన్నారు.

1990-94 వరకు ఆర్టీసీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2000 నుంచి 2004 వరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎంఎస్ఆర్ పనిచేశారు. 2004-07 వరకు దివంగత నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి మంత్రివర్గంలో దేవాదాయ, క్రీడ, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రిగా పనిచేశారు. 2007 తర్వాత ఆర్టీసీ చైర్మన్‌గా ఎం.సత్యనారాయణ రావు తిరిగి సేవలందించారు. 77-79 లోక సభ సభ్యుడుగా, హౌస్ కమిటీ బాధ్యునిగా ఆస్ట్రేలియా మరియు ఇతర దేశాలకు పార్లమెంటరీ ప్రతినిధి సభ్యునిగా వెళ్లారు. ఇందిరాగాంధీతో పాటు నెహ్రూ కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా ఆయనకు పేరుంది. చాలా సందర్భాల్లో ఆయన హైకమాండ్‌కి ఎదురు తిరిగేవారు కూడా. ఆయన ఎప్పుడు ఎలా స్పందిస్తారో అని హైకమాండ్ ఒక్కోసారి ఆందోళన చెందేది. తన పర భేదం లేకుండా వ్యాఖ్యానాలు చేసేవారు. అవి అప్పుడప్పుడు సంచలనాలుగా మారేవి. రాజకీయాలు వేడెక్కివి. అలా ముఖ్యమంత్రిగా వైఎస్ ఉన్న సమయంలో సహచర మంత్రిగా 2006లో, టిఆర్ఎస్ చీఫ్ కెసిఆర్ ను సవాలు విసిరి కరీంనగర్‌లోక్ సభ ఉప ఎన్నికకు కారణమై, కేసిఆర్ గెలుపుకు బాధ్యులుగా, రాజీనామా చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడిగా ఎంఎస్ఆర్ విసిరిన సవాలుకు ప్రతిస్పందనగా కెసిఆర్ 2006 లో తెలంగాణకు ఎంపి పదవికి రాజీనామా చేశారు. తెలంగాణ వాదిగా, ఎంపీగా, మంత్రిగా ఎమ్మెస్సార్ ప్రత్యేక శైలి కనబరిచారు. ఇందిరా గాంధీతో సన్నిహితంగా మెలిగిన ఆయన... రాజకీయాలు బహు దూరంగా పైలెట్ గా ఉన్న రాజీవ్ గాంధీని, ఇందిర కోరిక మేరకు తానే రాజీవ్ ను మెప్పించి ఒప్పించి రాజకీయాల్లోకి తెచ్చానని చెపుతుండే వారు.

ఎం.ఎస్. ఆర్. కు కరోనా సోకి, తీవ్రత అధికం కావడంతో, హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించబడి, చికిత్స పొందుతూ, 2021 ఏప్రిల్ 26న తుదిశ్వాస విడిచారు. తెలంగాణ వాదిగా, ఎంపీగా, ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా, ఆర్టీసీ చైర్మన్ గా ఎమ్మెస్సార్ ప్రత్యేక శైలి కనబరిచి, రాజకీయాల్లో ముక్కుసూటి మనిషిగా పేరొందిన ఎం ఎస్ ఆర్ మృతితో తెలంగాణ ఒక నిబద్ధత కలిగిన రాజకీయ నాయకున్ని కోల్పోయింది.

# అసమాన గణిత శాస్త్రజ్ఞుడు రామానుజుడు

**ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గణిత మేధావుల్లో ఒకరిగా గుర్తింపు సాధించిన భారతీయుడు శ్రీనివాస రామానుజన్. గత సహస్రాబ్దిలో ప్రపంచానికి అత్యుత్తమ గణితశాస్త్ర సిద్ధాంతాలను, సూత్రాలను అందించిన అత్యుత్తమ అ'గణిత' మేధావి శ్రీనివాస రామానుజన్ భారతీయుడు కావడం మనందరికీ గర్వకారణం. అపారమైన మేధస్సుతో భారత దేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్. శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ (డిసెంబర్ 22, 1887ఏప్రిల్ 26, 1920) 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు.**

## శ్రీనివాస రామానుజన్ వర్ధంతి

ఆయనకు పది సంవత్సరాల వయసులోనే గణిత శాస్త్రంతో అనుబంధం ఏర్పడింది. పదమూడేళ్లకే ఎస్ఎల్ లోనీ త్రికోణమితిపై రాసిన పుస్తకాన్ని ఔపోసన పట్టడమే కాదు తను సొంతంగా సిద్ధాంతాలు కూడా ప్రారంభించారు. కుంభకోణం గవర్నమెంటు కాలేజీలో చేరిన రామానుజన్ గణితం మీదే శ్రద్ధ చూపి మిగిలిన సబ్జెక్టులపై దృష్టి పెట్టక పోవడంతో ఎఫ్.ఎ. పరీక్ష తప్పారు. ఆ తరువాత మద్రాస్‌లోని పచ్చయ్యప్ప కాలేజీలో చేరారు. అక్కడ ప్రతిభను గమనించిన ప్రొఫెసర్ సింగారవేలు ముదలియార్, రామానుజన్‌తో కలిసి మ్యాథమెటికల్ జర్నల్స్‌లో క్లిష్టమైన సమస్యలను చర్చించి సాధిస్తుండేవారు. మ్యాజిక్ స్క్వేర్స్, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, ప్రధాన సంఖ్యలు, పార్టిషన్ ఆఫ్ నంబర్స్, ఎలిప్టిక్ ఇంటిగ్రల్స్ వంటి విషయాలపై రామానుజన్ విశేష పరిశోధనలు చేశారు. 1729 సంఖ్యను రామానుజన్ సంఖ్యగా పిలుస్తారు. తీవ్రమైన అనారోగ్యంతో హాస్పిటల్లో ఉన్నప్పుడు కూడా హార్డీతో 1729 సంఖ్య యొక్క ప్రత్యేకతను తెలియజెప్పి ఆయన్ను ఆశ్చర్య చకితుణ్ణి చేశారు. రామానుజన్ అనారోగ్యంతో హాస్పిటల్లో వున్నపుడు, హార్డీ ఆయనను పలుకరించటానికి వెళ్లి మాటల మధ్యలో తాను వచ్చిన కారు నంబరు 1729, దాని ప్రత్యేకత ఏమైనా ఉన్నదా ? అని అడిగారు. అందుకు రామానుజన్ తడుము కోకుండా ఆ సంఖ్య ఎంతో చక్కని సంఖ్య అని, ఎందుకంటే రెండు విధాలుగా రెండు ఘనముల మొత్తముగా వ్రాయబడే సంఖ్యా సమితిలో అతి చిన్నసంఖ్య అని తెల్పారు. ($1729 = 1^3 + 12^3 = 9^3 + 10^3$ ). ఈ సంఘటన గణితంపై ఆయనుకున్న అవ్యాజమైన అనురాగానికి, అంకిత భావానికి నిదర్శనం.

మహా మేధావులు కూడా సాధించలేని సమస్యలను అలవోకగా ఎలాంటి పుస్తకాల సాయం లేకుండా సాధించి, ప్రపంచం దృష్టిని తనవైపు తిప్పుకున్న భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్. రామానుజన్ ఆ కాలంలో సుప్రసిద్ధులైన ఆయిలర్, గౌస్, జకోబి మొదలైన సహజ సిద్ధమైన గణిత మేధావులతో పోల్చదగిన వారు. రామానుజన్ లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన హార్డీ, అసలు తను గణిత శాస్త్రానికి చేసిన అత్యుత్తమ సేవ



రామానుజాన్ని కనుగొనడమే అని వ్యాఖ్యానించడం విశేషం..

15ఏళ్ళకే రామానుజన్‌లోని తెలివితేటలను ప్రపంచానికి చాటడానికి దోహదం చేసిన గ్రంథం జార్జ్ స్కూచ్‌సిడ్జ్‌కార్ రాసిన 'సినాప్సిస్'. అందులో ఆల్‌జీబ్రా, అనలిటికల్ జామెట్రీ వంటి విషయాల మీద దాదాపు 6165 సిద్ధాంతాలున్నాయి. వీటి నిరూపణలు చాలా కష్టంగా ఉండేవి. పెద్దపెద్ద ప్రొఫెసర్‌లు సైతం అర్థం చేసుకోలేకపోయిన ఈ సిద్ధాంతాలను, సూత్రాలకు రామానుజన్ ఎటువంటి పుస్తకాలను తిరగేయకుండా వాటి సాధనలను అలవోకగా కనుక్కునేవారు. 3,500 గణిత ఫలితాలను సమీకరించిన రికార్డును సొంతం చేసుకున్న మేధావి.

1903లో మద్రాసు విశ్వ విద్యాలయంలో స్కాలర్‌షిప్ వచ్చింది. లెక్కల వల్ల కొడుకుకి పిచ్చి పడుతుందేమోనని భయపడిన రామానుజం తండ్రి ఆయనకు పెళ్ళి చేశారు. సంసారం గడవటం కోసం 25 రూపాయల వేతనం మీద రామానుజన్ గుమాస్తాగా చేరారు. చిత్తు కాగితాలను కూడా బహు జాగ్రత్తగా వాడుకుంటూ గణితమే లోకంగా బతికేవారు. గణితంలో ఆయన ప్రదర్శిస్తున్న ప్రజ్ఞను చూచి ఏ డిగ్రీ లేకపోయినా మద్రాసు విశ్వ విద్యాలయం నెలకు 75 రూపాయల ఫెలోషిప్ మంజూరు చేసింది. 1913లో మద్రాస్ పోర్ట్‌ట్రస్ట్‌కు వచ్చిన ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త డా.వాకర్ రామానుజన్ పరిశోధనలు చూసి ఆశ్చర్యపోయి, రామానుజన్ కనుగొన్న 120 పరిశోధనా సిద్ధాంతాలను ఆ కాలంలో ప్రసిద్ధుడైన కేంబ్రిడ్జి ప్రొఫెసర్ గాడ్ ఫ్రెహెరాల్డ్ హార్డి (1877-1947)కి పంపారు.

ఉన్నతస్థాయి గణితజ్ఞుడు రాయగల ఆ ఫలితాలను చూసి వెంటనే రామానుజన్‌ను జి.హెచ్.హార్డీ కేంబ్రిడ్జి యూనివర్శిటీకి ఆహ్వానించారు. జీవిత చరమాంకంలో రామానుజన్ రాసిన మ్యాజిక్ స్క్వేర్, ప్యూర్ మాథ్స్‌కు చెందిన నెంబర్ థియరీ, మాక్ తీటా ఫంక్షన్స్ చాలా ప్రసిద్ధి పొందాయి. 33 ఏళ్ళకే ఆయన 1926, ఏప్రిల్ 26న మరణించారు. ఫెలో ఆఫ్ ద ట్రినిటీ కాలేజి గౌరవం పొందిన తొలి భారతీయుడిగానూ, ఫెలో ఆఫ్ ద రాయల్ సొసైటీ గౌరవం పొందిన రెండో భారతీయుడిగానూ ఆయన చరిత్రకెక్కారు. రామానుజన్ స్వరాష్ట్రమైన తమిళ నాడు, ఆ రాష్ట్ర వాసిగా ఆయన సాధించిన విజయాలకు గుర్తుగా ఆయన జన్మదినమైన డిసెంబర్ 22 ను రాష్ట్ర సాంకేతిక దినోత్సవంగా ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962 వ సంవత్సరంలో ఆయన 75వ జన్మదినం నాడు, సంఖ్యా శాస్త్రంలో ఆయన చేసిన విశేష కృషిని కొనియాడుతూ స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసింది. 2012లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ రామానుజన్ పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారు. 125వ జయంతి సందర్భంగా 2014ను భారత ప్రభుత్వం జాతీయ గణితశాస్త్ర సంవత్సరంగా ప్రకటించింది. రామానుజన్ ఆ కాలంలో సుప్రసిద్ధులైన ఆయిలర్, గౌస్, జకోబి మొదలైన సహజ సిద్ధమైన గణిత మేధావులతో పోల్చదగిన వారు. రామానుజన్ లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన విదేశీ ప్రొఫెసర్ హార్డీ, అసలు తను గణిత శాస్త్రానికి చేసిన అత్యుత్తమ సేవ రామానుజాన్ని కనుగొనడమే అని వ్యాఖ్యానించడం విశేషం..

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# జగన్ హయాం కన్నా మిన్నగా అప్పులు

**- చంద్రబాబు సర్కార్‌పై మాజీమంత్రి పేర్ని నాని విమర్శలు**

**అమరావతి, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ.. బిజినెస్ తక్కువ అని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. ఎన్నికల ముందు సీఎం చంద్రబాబు ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చారు.. గత జగన్ ప్రభుత్వం అప్పుల ఊబిలో కూరుకు పోయిందని ప్రచారం చేశారు.. కలెక్టర్ కార్యాలయాలు కూడా తనఖా పెట్టి అప్పులు చేస్తున్నారని నానా యాగీ చేశారు.. ఇప్పుడు, చంద్రబాబును జాకీలు పెట్టి లేపారు.. ప్రపంచ ఆర్థిక వేత్తలకు కూడా చంద్రబాబు పాఠాలు చెబుతారని చెప్పారు.. చంద్రబాబును సీఎంని చేస్తే ఆయన సంపద సృష్టిస్తారు.. జగన్ చేసిన అప్పులు కూడా తీరుస్తారని డబ్బాలు కొట్టారు.. ఆయనకు వత్తాసు పలికే పవన్ మాటలు నమ్మి ప్రజలు ఓటేశారు.. ఇప్పుడు తలకు మించిన అప్పులు చేస్తున్నారు అని పేర్ని నాని తెలిపారు. ఇక, కూటమి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా అప్పులు చేస్తున్నారని వైసీపీ నేత పేర్నినాని తెలిపారు. మంత్రిగా ఎవరున్నా పద్ధతి ప్రకారం అప్పులు తీసుకుంటారు.. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇంత బరితెగించి అప్పులు చేయటం లేదు.. బిల్డపు బాబారు చంద్రబాబు, చిన్న బిల్డప్ బాబారు పవన్ కళ్యాణ్ ఎన్నో కథలు చెప్పారు.. అప్పులు చేయకుండా సంపద సృష్టిస్తానని చెప్తారు.. రాష్ట్రం అంటే అమరావతి మాత్రమే అన్నట్లు-గా లక్ష కోట్లు- ఖర్చు చేస్తున్నారు.. తగుదునమ్మా అన్నట్లు-గా మరో 44 వేల ఎకరాలు భూములు తీసుకుంటు-న్నారు.. అసలు రాష్ట్రాన్ని ఏం చేద్దామనుకుంటు-న్నారు అని ప్రశ్నించారు. వెరీసపూరిత మాటలతో ఓట్లు- వేయించుకుని విరీ సంపద పెంచుకుంటున్నారు.. ఇవాళ చూస్తే చంద్రబాబు ఆస్తులు పెరిగాయి.. స్పెషల్ ఫ్లైట్‌లో తిరుగుతున్నారు.. డిప్యూటీ- సీఎం విమానాలు, హెలిక్రాప్టర్లలో తిరుగుతున్నారంటూ పేర్నినాని మండిపడ్డారు. ఇక, జగన్ ప్రభుత్వం చేసిన అప్పులు 3.32 లక్షల కోట్లు- అని మాజీ మంత్రి పేర్నినాని అన్నారు. సీఎంగా చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఏర్పా-టైన ప్రభుత్వం సరాసరి అప్పులు 1.03 లక్షల కోట్లు- చేసిందన్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా తెచ్చిన అప్పు 40 వేల కోట్లు-.. జగన్ తెచ్చిన అప్పుల్లో 2.70 లక్షల కోట్లు- డీబీటీ-ల ద్వారా ప్రజలకు ఇచ్చారు.. జగన్ చేసిన అప్పులకు లెక్కుంది.. ఏడాది కూడా తిరక్కముందే 1.47 లక్షల కోట్లు అప్పులు చేసి ఏం చేశారు అని ప్రశ్నించారు. ఇక, చంద్రబాబు వాళ్ల అబ్బాయి లోకేష్ ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారు.. హావిరీలు అడిగితే భయం వేస్తుంది అని చెబుతారు.. ఇప్పుడేవెరీ చెవిలో చెప్పాలి అంటున్నారు.. రాజ్యాంగ విరుద్ధంగా అప్పులు చేయటం కోసం జీవో కూడా విడుదల చేస్తున్నారని పేర్నినాని పేర్కొన్నారు.



## శాంతిభద్రతలపై రాజీలేదు

- **డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**



**కాకినాడ, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా.. పార్టీతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. కూటి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని అన్నారు. అలాగే సంక్షేమకార్యక్రమాలకు నిధులు వెచ్చిస్తున్నామని అన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకువెళ్తోందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కూటమి ప్రభుత్వ నాయకుల మంతా సమన్వయంతో.. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నామన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో రూ.100 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు, మహిళలకు కుట్టు-మిషన్లు పంపిణీ చేశారు. పిఠాపురంలో 100 పడకల ఆస్పత్రికి పునాదిరాయి వేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలంలో పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి రూ.100 కోట్లు- మంజూరు చేశామన్నారు. 30 పడకల ఆస్పత్రిని 100 పడకలకు పెంచుతున్నట్లు- చెప్పారు. సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

## పీఎస్ఆర్‌కు మూడు రోజుల పోలీస్ కస్టడీ

**అమరావతి, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు కస్టడీ పిటిషన్‌పై విజయవాడ కోర్టులో విచారణ జరిగింది. ఆయన్ను వారం రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ సీఐడీ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. వాదనలు విన్న న్యాయస్థానం మూడు రోజుల కస్టడీకి అనుమతించింది. ఆది, సోమ, మంగళవారాల్లో సీఐడీ అధికారులు ఆయన్ను కస్టడీకి తీసుకోనున్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విచారించనున్నారు. న్యాయవాదుల సమక్షంలో విచారణ చేయాలని కోర్టు ఆదేశించింది. ముంబయికి చెందిన సినీనటి కాదంబరి జెత్వానీ, ఆమె కుటుంబ సభ్యులపై అక్రమ కేసు బనాయించి వేధించిన కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టయ్యారు. ప్రస్తుతం విజయవాడలోని జిల్లా జైల్లో రిమాండు ఖైదీగా ఉన్నారు.

## పిఠాపురంలో వందపడకల ఆస్పత్రికి పవన్ శంకుస్థాపన

**కాకినాడ, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా ఏపీ ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ పడం అని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు చేస్తే యాక్షన్ తీసుకుంటాం అని పేర్కొన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. ఇక, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి సారథ్యంలో పిఠాపురం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుంది అని డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేశాం.. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నాం అని వెల్లడించారు.

## మధుసూధన్ రావు కుటుంబ సభ్యులకు పరామర్శ

**- తన గుండె చెదరిందనన్న నటి అనన్య నాగళ్ల**



**నెల్లూరు,ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** సినిమా పరిశ్రమనుంచి పవన్ తప్ప ఎవ్వరూ పహల్గామ్ బాధితుల ఇళ్లకు వెళ్లలేదు. కానీ, హీరోయిన్ అనన్య నాగళ్ల మాత్రం నెల్లూరు కావలిలో ఉన్న మధుసూదనరావు ఇంటికి వెళ్లింది. మధుసూదనరావు కుటుంబసభ్యుల్ని పరామర్శించింది. మధుసూదనరావు పార్థివదేహానికి నివాళు లు అర్పించింది. అనంతరం అక్కడే ఉన్న మీడియా ప్రతినిధులతో ఆమె మాట్లాడింది. మీడియా ప్రతినిధులతో మాట్లాడిన తర్వాత అక్కడినుంచి వచ్చేసింది. గురువారం ఇందుకు సంబంధించి తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో పహల్గామ్ ఘటన గురించి చెబుతూ ఎమోషనల్ అయింది. పహల్గామ్ సంఘటన నాకెంతో బాధను కలిగించింది. ఈ రోజు నేను ఒక ఈవెంట్ కోసం నెల్లూరుకి వచ్చాను. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వ్యక్తి నెల్లూరు పక్కన కావలి అని తెలుసుకొని చూసేందుకు వచ్చాను. మతం పేరు తెలుసుకుని మరీ చంపేయడాన్ని నేను తీసుకోలేకపోతున్నాను. మధుసూదనరావు గారి ఆత్మకు శాంతి కలగాలి. వారి కుటు-ంబానికి దేవుడు మనోధైర్యం ప్రసాదించాలి. భారత యువతగా మనం ఇలాంటి ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండించాలి. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు మన ప్రభుత్వం దృఢమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటు-న్నాను' అని పేర్కొన్నారు. నివాళులు అర్పిస్తున్న ఫొటోను, మీడియాతో మాట్లాడుతున్న ఫొటోను కూడా పోస్టులో షేర్ చేశారు.

# కశ్మీర్‌లో నరమేధం దారుణం

**- విజయవాడలో జనసేన మానవహారం**

**విజయవాడ, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** జమ్ముకశ్మీర్‌లో అమాయకులైన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు చంపడం అత్యంత దుర్మార్గమని ఏపీ పౌర సరఫరాలశాఖ మంత్రి, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ-ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ జనసేన ఆధ్వర్యంలో విజయవాడలోని పాత బస్టాండ్ కూడలి వద్ద నిర్వహించిన మానవహారంలో మాజీ మంత్రి సామినేని ఉదయభానుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపు మేరకు మూడు రోజుల పాటు- నిరసన కార్యక్రమాలు చేపట్టామని మనోహర్ చెప్పారు. బాధిత కుటుంబ సభ్యులకు తామంతా అండగా ఉంటామన్నారు. ఎంతటి బాధ ఉన్నా ఇలాంటి ఘటనలు జరిగిన సమయంలో ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కావలిలో జనసేన నేత మధుసూదన రావు భౌతికకాయాన్ని చూసి పవన్ కల్యాణ్ చలించిపోయారని నాదెండ్ల పేర్కొన్నారు. జరిగిన దుర్ఘటన గురించి ఆయన భార్య చెబుతుంటే కన్నీరు ఆగలేదన్నారు. ఈ సమయంలో భారత పౌరులంతా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అండగా నిలవాలన్నారు.



జనసేన పక్షాన కొవ్వొత్తుల ర్యాలీ, మౌన దీక్షలు, ఇవాళ మానవహారం నిర్వహించామని మనోహర్ వెల్లడించారు. ఇలాంటి సమయంలో రాజకీయాలు, కుల, మతాలు చూడవద్దని, భారతీయులుగా మనవాళ్లకు అండగా నిలవాలని చెప్పారు. బాధిత కుటుంబాలకు జనసేన పక్షాన కూడా సాయం చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు.

# ముగిసిన చంద్రమౌళి అంత్యక్రియలు

- **అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రులు**
- **ఉగ్రవాద చర్యలను తుదముట్టించాలన్న హోంమంత్రి**

**విశాఖపట్టణం, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖ వాసి చంద్రమౌళి అంతిమయాత్రలో హోంమంత్రి అనిత, మంత్రి సత్యకుమార్, కూటమి నేతలు పాల్గొని నివాళు లర్పించారు. ఉగ్రవాదుల చర్యను పార్టీలు, కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. చంద్రమౌళి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటు-ంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 25 మంది భారతీయులు కాగా, ఒకరు నేపాల్‌కి చెందిన వ్యక్తి. ఈ దాడిలో 25 మంది భారతీయులలో ఇద్దరు తెలుగు వ్యక్తులు కూడా ఉన్నారు. నెల్లూరులోని కావలికి చెందిన మధుసూదన్ రావు, విశాఖపట్నానికి చెందిన చంద్రమౌళి ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వ అండగా ఉంటుందని మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చారు. విశాఖపట్నానికి చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి ఇంటికి వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రమౌళి కుటుంబం ఈ ఘటనను తలచుకుని తీవ్రంగా విలపించింది. మంత్రి వారిని ఓదార్చి, ప్రభుత్వం వారి పక్షాన నిలుస్తుందని ధైర్యం చెప్పారు. పహల్గామ్ ఘటనపై మాట్లాడుతూ... ఏకతాటిపై నిలబడాల్సిన సమయం ఇది అని,



టెర్రరిజానికి మతం లేదన్నారు. కానీ.. పహల్గామ్ ఘటనలో మాత్రం హిందువులను టార్గెట్ చేసి చంపారన్నారు. కల్మా చదవమన్నారని, రాదని చెప్పిన వారిని మోకాళ్లపై కూర్చోబెట్టి బుల్లెట్లు దింపారని బాధితులు చెబుతుంటే బాధాకరంగా అనిపించిదని ఆయన తెలిపారు. అమానుషంగా చంపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు తమ బాధను తను చెప్పుకున్నప్పుడు నోటివెంట మాటలు రాలేదని ఆయన అన్నారు. ఇది అందరి బాధ్యత అని, ఇది పూర్తి ఖండిచాల్సిన విషయమన్నారు. పార్టీలకు అతీతంగా ఈ మారణ హోమాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు.

# 8న విశాఖలో తలసేమియా రన్

- **ఎన్టీఆర్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి**

**విజయవాడ, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** తలసేమియా బాధితుల కోసం మే 8న విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో 3కె, 5కె, 10కె రన్ నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. తలసేమియా బాధితులకు అండగానిలవాలని సంకల్పించామని అన్నారు. విజయవాడలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. ఓ గొప్ప లక్ష్యం కోసం ఈ రన్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో పాల్గొని తలసేమియా బాధితులకు అండగా




వుంటామన్న భరోసా కల్పిద్దామని పిలుపునిచ్చారు. ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, విపత్తు నిర్వహణ, ఉపాధి కల్పన వంటి కార్యక్రమాలు చేస్తున్నాం. చాలా మందికి తలసేమియా వ్యాధి గురించి అవగాహన ఉండదు. ఈ వ్యాధి బాధితుల కోసం 25 పడకలతో తలసేమియా సెంటర్ ప్రారంభించాం. ఈ వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి నెలా రక్త మార్పిడి చేయాలి. మనం చేసే గొప్ప సేవ రక్తదానమే.. అందరూ 4 నెలలకు ఒకసారి రక్తదానం చేయాలి. తలసేమియా బాధితుల కోసం ఈ రన్‌లో పాల్గొని వారికి భరోసా కల్పిద్దాం. ఒక్క పరుగు వంద జీవితాల్లో వెలుగునిస్తుంది'అని భువనేశ్వరి అన్నారు.

# నామమాత్రపు ధరలకు చెరువులో మట్టి

- **రైతులు ఉపయోగించుకోవాలన్న మంత్రి**

**విజయవాడ, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** రైతుల అవసరాల కోసం చెరువుల్లో పూడిక తీసిన మట్టిని, క్యూబిక్ మీటర్ ఒక్క రూపాయికే, రైతులకు సరఫరా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశం ఇచ్చారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. చెరువుల్లో పూడిక తీయడంతో పాటు రైతుల పంట పొలాలకు సారవంతమైన మట్టి లభిస్తుంది అన్నారు. విజయవాడలోని జలవనరుల క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్ కు ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, ఈఎన్సీ ఎం. వెంకటేశ్వరరావు, ఆయా ప్రాజెక్టుల సీఈలు, ఎస్ఈలు, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. గత 6 ఏళ్ళ నుంచి సీఈ స్థాయి నుంచి కింది స్థాయి ఏఈఈ ఉద్యోగుల వరకు ప్రమోషన్స్ కు నోచుకోని, 466 మందికి పదోన్నతులను జలవనరుల శాఖ కల్పించిందని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. అయితే, గత ప్రభుత్వం



లష్కర్లకు ఎగ్గొట్టిన ఏడాది జీతం బకాయిల కోసం సుమారు 9 కోట్ల 57 లక్షల రూపాయలను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. అలాగే, ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టుల్లో పెండింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఉన్నతాధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

## రాజ్యాంగాన్ని అవమానిస్తున్న బీజేపీపైనే మా పోరాటం : వైఎస్ షర్మిల

**అమరావతి, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** రాజ్యాంగాన్ని అవమానిస్తున్న బీజేపీపైనే మా పోరాటం ఉంటుందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. ఈ నెల 9న ఏఐసీసీ ఆధ్వర్యంలో అహ్మదాబాద్‌లో జరిగిన మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోయే తదుపరి కార్యక్రమాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. దీనిపై ఇవాళ ఏపీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సమావేశంలో చర్చించారు.



ఈ సమావేశానికి ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల, మాజీ పీసీసీ రాఘువీరా రెడ్డి సహా ఏపీ కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. మహనీయుడు డా. బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాగాన్ని బీజేపీ అడుగడుగున అవమానాలకు గురి చేస్తుందని, రాజ్యాంగాన్ని అవమానిస్తున్న బీజేపీపై పోరాటం చేయాలని సమావేశంలో నిర్ణయించామని తెలిపారు. అలాగే బీజేపీ చేస్తున్న పాలనకు వ్యతిరేకంగా.. ప్రజల ముందు బీజేపీ వైఖరిని ఎండగడతామని స్పష్టం చేశారు. ఇక అహ్మదాబాద్ రిజల్యూషన్‌ను గడప గడపకు తీసుకెళ్లాలని, అందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఇందులో భాగంగా 40 రోజులు పాటు రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక న్యాయంపై క్యాంపైన్ చేయాలని అన్నారు. రాజ్యాంగం సమాన హక్కులు అందరికీ కల్పించింది. కానీ కొందరికే మేలు చేసేలా బీజేపీ పాలన ఉందని సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ సిద్ధాంతం న్యాయ పథ్ అని, అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ పోరాటం ఉంటుందని షర్మిల వ్యాఖ్యానించారు.


UNITY Small Finance Bank

**యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయము : బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూ ఢిల్లీ- 110057
కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి-400098

**డిమాండ్ నోటీస్ సెక్షన్ 13(2) క్రింద**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (రూల్స్) లోని నిబంధనల క్రింద.
రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీనా జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీత(ల)ను నోటీసు(ల)లో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కొన్ని నోటీసు(లు) పోస్టల్ రిమార్క్స్ ప్రకారం అందజేచబడలేదు, అందువలన సదరు నోటీసు(ల)ను సర్వీసు యొక్క ప్రత్యామ్నాయ విధానము అనగా వార్తా పత్రికలలో ప్రచురించడం ద్వారా రుణగ్రహీత(ల)కు అందజేయబడుతుంది.

| క్ర.సం. | రుణ ఖాతా వివరాలు | సెక్యూర్డ్ ఆస్తులు |
|---|---|---|
| 1. | రుణగ్రహీత(లు) పేరు: 1) బాల సాయిబాబు ప్యాకింగ్ సొల్యూషన్స్ (రుణగ్రహీత) 2) దుర్గ ఇందుర్తి (సహ-రుణగ్రహీత) 3) ఇందుర్తి బాల సాయిబాబు (సహ-రుణగ్రహీత్ తనఖాదారు) మంజూరు తేదీ: 29/03/2024 రుణ ఖాతా సంఖ్య: - USFBVJWLOAN000005017078 రుణ మొత్తం: రూ. 11,67,039.00/- ఎన్‌పిఎ తేదీ: 04/04/2025 డిమాండ్ నోటీసు తేదీ: 10/04/2025 (21/04/2025న పంపబడింది) డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 08/04/2025 నాటికి రూ. 12,16,655.92/- మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | బాపట్ల జిల్లా, చీరాల ఉప జిల్లా, చీరాల మండలం, ఈపురుపాలెం శివారు, తోటవారిపాలెం గ్రామ పంచాయతీ, 3వ బ్లాక్, ఈపురుపాలెం గ్రామం డి.నెం. 497లో ఉన్న స్థిరాస్తి, 242 చదరపు గజాల స్థలం, ఎసిసి షీటెడ్ ఇల్లు కలిగిన డోర్ నెం. 3-77ఎ యావదాస్తి. సరిహద్దులు: **సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం):** తూర్పు: పాపన పోతురాజు ఆస్తి. పశ్చిమం: గంగిశెట్టి ఉబ్బారావు ఆస్తి. ఉత్తరం: రంగినేని సుబ్బారావు ఆస్తి. దక్షిణం: 10 అడుగుల వెడల్పు ప్యాసేజ్ రోడ్డు. |
| 2. | రుణగ్రహీత(లు) పేరు: 1) దుండి లక్ష్మీపతిరెడ్డి (రుణగ్రహీత & తనఖాదారు) 2) దుండి శ్రీలక్ష్మి (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 28/03/2024 రుణ ఖాతా సంఖ్య: USFBVJWLOAN000005017331 రుణ మొత్తం: రూ. 15,46,794.00/- ఎన్‌పిఎ తేదీ: 04/04/2025 డిమాండ్ నోటీసు తేదీ: 10/04/2025 (21/04/2025న పంపబడింది) డిమాండ్ నోటీసు మొత్తం: 09/04/2025 నాటికి రూ. 16,27,303.50/- మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రార్, ఎం.వి. పాలెం సబ్ రిజిస్ట్రార్, నిజాంపట్నం మండలం, నిజాంపట్నం శివారు, గోకర్ణమటం గ్రామం, నిజాంపట్నం గ్రామ పంచాయతీ ప్రాంతం నిజాంపట్నం గ్రామంలో 460 చదరపు గజాలు లేదా 384.61 చదరపు మీటర్ల ఇంటి స్థలం మరియు అందులో నిర్మించబడిన ఆర్‌సిసి నివాస భవనం డి.నెం. 298/2ఎ లోని డోర్ నెం. 23-8 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: **సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం):** తూర్పు: పులుగు శివరామకృష్ణ రెడ్డి తండ్రి నాగేశ్వరరెడ్డి స్థలం పశ్చిమం: అక్కల బురకాయలరెడ్డి తండ్రి జయరామిరెడ్డి భూమి దక్షిణం: కుక్కల కృష్ణ రెడ్డి స్థలం ఉత్తరం: పులుగు శివరామకృష్ణ రెడ్డి తండ్రి నాగేశ్వరరెడ్డి స్థలం పైన పేర్కొన్న సరిహద్దులలో 460 చదరపు గజాలు లేదా 384.61 చదరపు మీటర్ల ఇంటి స్థలం అక్కడ నిర్మించబడిన ఆర్‌సిసి నివాస భవనం ప్లింత్ ఏరియా 1092 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. డి.నం.298/2ఎలోని డోర్ నెం.23-8. (ఈ ఆస్తి ఎస్ఆర్ఓ ఎం.వి. పాలెంలోని డాక్యుమెంట్ నం.1728/2019కి అనుసంధానమై ఉన్నది). |
| 3. | రుణగ్రహీత(లు) పేరు: 1) జయలక్ష్మి హోటల్ మరియు కిరాణ జనరల్ స్టోర్స్ (రుణగ్రహీత) 2) కొమ్మూరి కిషోర్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) కొమ్మూరి జయలక్ష్మి (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 28/06/2023 రుణ ఖాతా సంఖ్య: - USFBVJWLOAN000005010580 రుణ మొత్తం: రూ. 12,82,038.00/- ఎన్‌పిఎ తేదీ: 04/04/2025 డిమాండ్ నోటీసు తేదీ: 10/04/2025 (21/05/2025న పంపబడింది) డిమాండ్ నోటీసు మొత్తం: 09/04/2025 నాటికి రూ. 13,06,728.61/- మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | బాపట్ల జిల్లా, చెరుకుపల్లి ఉప జిల్లా, చెరుకుపల్లి మండలం, రాజవోలు గ్రామ పంచాయతీ ప్రాంతం, రాజవోలు గ్రామం, డి.నం. 211/1లో ఆర్‌సిసి భవనంతో కూడిన 198 చదరపు గజాల స్థలం డోర్ నంబర్.1-98, అస్సెస్‌మెంట్ నెం. 89 కలిగి ఉన్న స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు:- **సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం):** తూర్పు: ఆస్తి ఎండారు లక్ష్మీ నారాయణ కుటుంబ సభ్యులకు చెందినది. దక్షిణం: ఆస్తి కొమ్మూరి రాజారావు మరియు కొమ్మూరి హైమావతికి చెందినది. పడమర: కళ్యాణ మండపం ఆస్తి. ఉత్తరం: గూడవల్లి నుండి నాగరం ర & భ రోడ్డు. ఈ సరిహద్దుల లోపల 198 చదరపు గజాల విస్తీర్ణం లేదా 165.54 చదరపు మీటర్ల స్థలం ఆర్‌సిసి భవనంతో 722 చదరపు అడుగులు మరియు ఎసిసి రూఫ్ షెడ్ ప్లింత్ ఏరియా 272 చదరపు అడుగులు, ఎసిసి లాట్రిన్ బాత్రూమ్ ప్లింత్ ఏరియా 40 చదరపు అడుగులు. |
| 4. | రుణగ్రహీత(లు) పేరు: 1) ప్రమీల డైరీ ఫామ్ (రుణగ్రహీత) 2) బొడ్డు దావిదు (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) బొడ్డు ప్రమీల (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 22/09/2023 రుణ ఖాతా సంఖ్య: - USFBVJWLOAN000005012356 రుణం మొత్తం: రూ. 12,28,834.00/- ఎన్‌పిఎ తేదీ: 04/04/2025 డిమాండ్ నోటీసు తేదీ: 10/04/2025 (21/04/2025న పంపబడింది) డిమాండ్ నోటీసు మొత్తం: 09/04/2025 నాటికి రూ.12,60,727.22/- మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | కృష్ణా జిల్లా, వీరుల్లపాడు మండలం, నరసింహారావు పాలెం గ్రామం & గ్రామ పంచాయతీకి చెందిన ఆర్ఎస్ నెం. 5/1బిలో ఆర్‌సిసి దాబా డోర్ నంబర్ 2-129 అసెస్‌మెంట్ నంబర్: 560తో పాటు 96.8 చదరపు గజాల స్థిరాస్తి యావత్తు. ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లా కంచికచెర్ల సబ్-రిజిస్ట్రీ క్రింద ఉన్నది. సరిహద్దులు: **సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం):** తూర్పు: రోడ్డు పశ్చిమం: ఎం. యేశోభు ఆస్తి ఉత్తరం: కె. రామకృష్ణ ఆస్తి దక్షిణం: పి. శ్రీనివాసరావు ఆస్తి కొలతలు 96.8 చదరపు గజాల ఆస్తి. |
| 5. | రుణగ్రహీత(లు) పేరు: 1) శంకర్ గోల్డ్ వర్క్స్ (రుణగ్రహీత) 2) తెలప్రోలు శంకర్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) తెలప్రోలు ఉదయశ్రీ (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 15/12/2023 రుణ ఖాతా సంఖ్య: - USFBVJWLOAN000005014029 రుణ మొత్తం: రూ. 15,51,165.00/- ఎన్‌పిఎ తేదీ: 04/04/2025 డిమాండ్ నోటీసు తేదీ: 15/04/2025 (17/04/2025న పంపబడింది) డిమాండ్ నోటీసు మొత్తం: 09/04/2025 నాటికి రూ. 16,25,087.44/- మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | గుంటూరు జిల్లా, బాపట్ల జిల్లా, చెరుకుపల్లి ఉప జిల్లా, చెరుకుపల్లి మండలం, రాజవోలు గ్రామ పంచాయతీ ప్రాంతం, రాజవోలు గ్రామం డి.నెం. 211-1, పాత తలుపు నెం. 2-50 కొత్త తలుపు నెం.-1-1008 వద్ద ఉన్న స్థిరాస్తి మొత్తం 145.2 చదరపు గజాల విస్తీర్ణంలో ఆర్‌సిసి భవనంతో కూడిన స్థలంతో స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు: **సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం):** తూర్పు: వింజమూరి రాజేంద్ర ప్రసాద్ ఆస్తి. దక్షిణం: మాండ్రు సాంబశివరావు ఆస్తి. పశ్చిమం: పంచాయతీ బజార్. ఉత్తరం: గొర్రె నాగ భూషణం మరియు అతని కుటుంబం యొక్క ఆస్తి. పై సరిహద్దుల లోపల 145.2 చదరపు గజాలు లేదా 121.40 చదరపు మీటర్ల స్థలం మరియు 406 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం. |
| 6. | రుణగ్రహీత(లు) పేరు: 1) శ్రీనివాస డైరీ అండ్ షీప్ ఫామ్ (రుణగ్రహీత) 2) ముత్యాల శ్రీనివాసరావు (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) ముత్యాల ఉషారాణి (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 03/01/2024 రుణ ఖాతా సంఖ్య: - USFBVJWLOAN000005014726 రుణ మొత్తం: రూ. 10,28,835.00/- ఎన్‌పిఎ తేదీ: 04/04/2025 డిమాండ్ నోటీసు తేదీ: 10/04/2025 (21/04/2025న పంపబడింది) డిమాండ్ నోటీసు మొత్తం: 09/04/2025 నాటికి రూ. 10,77,197.66/- మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | ఎన్.టి.ఆర్ జిల్లా, రెడ్డిగూడెం మండలం, విస్సన్నపేట, సబ్-రిజిస్ట్రీ, నరుకుల్లపాడు గ్రామం & గ్రామ పంచాయతీలోని ఆర్.ఎస్. నెం. 45-3లో ఎసిసి షెడ్, డోర్ నెం. 2-168, అసెస్‌మెంట్ నెం. 168తో పాటు ఎ. 0.06 సెంట్లు చదరపు గజాల స్థిరాస్తి. సరిహద్దులు: **సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం):** తూర్పు: పంచాయతీ రోడ్డు పశ్చిమం: పంచాయతీ రోడ్డు ఉత్తరం: పంచాయతీ రోడ్డు దక్షిణం: డి. వెంకటేశ్వరరావు ఆస్తి. కొలతలు: 0.06 సెంట్లు లేదా 291.0 చదరపు గజాల ఆస్తి. |

(60) రోజులలో పైన తెలిపిన బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనట్లయితే, సదరు చట్టములోని నిబంధనల క్రింద పై సెక్యూర్డ్ ఆస్తులను అమలు చేయుటకు దిగువసంతకందారు ముందుకు సాగెదరు. చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా ఇతరత్ర రూపములో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులలో దేనినైనా బదిలీచేయుట లేదా విక్రయించుట నుండి మీరు నిషేధించబడినారు. ఈ నిబంధనను ఉల్లంఘించినచో చట్టం క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది.
డిమాండ్ నోటీస్ కాపీ రుణగ్రహీత(లు) కోరినట్లయితే దిగువసంతకందారు వద్ద లభ్యమగును, వాటిని ఏదేని పని దినమున వద్ద కార్యాలయ వేళలల్లో దిగువ సంతకందారు నుండి సేకరించుకోవచ్చును.

సం/-
ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్ & తెలంగాణ (అధీకృత అధికారి)
తేది: 26.04.2025 యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


## కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ, బిజినెస్ తక్కువ..

**- మాజీమంత్రి ఎద్దేవా**

**అమరావతి, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ, బిజినెస్ తక్కువ అని మాజీమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత పేర్ని నాని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న అప్పుల గురించి మాట్లాడుతూ.. కూటమి పార్టీల అధినేతలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా నాని.. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వం వత్తాసుతో ప్రధాని మోడీ అండదండలతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు నేరుగా లక్షా 3వేల కోట్ల అప్పు చేసిందని మండిపడ్డారు. ఇదిగాక వివిధ కార్పొరేషన్ల ద్వారా రూ.44 వేల కోట్ల అప్పు తెచ్చారని, ఏడాది కూడా కాకుండానే లక్షా 47 వేల కోట్లకు పైనే అప్పు చేసి ఆశ్యర్యానికి గురి చేశారని విమర్శలు చేశారు. గత ప్రభుత్వంలో జగన్ చేసిన 3 లక్షల 33 వేల కోట్ల రూపాయల అప్పులో 2 లక్షల 90 వేల కోట్ల రూపాయలు ప్రజలకే ఖర్చు పెట్టామని, కరోనా సమయంలో 30 వేల కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందని తెలిపారు. అంతేగాక రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట కోసం 2 లక్షల ఉద్యోగాలను కల్పించామని, ఇప్పుడు వారికి జీతాలు కూడా పెరిగాయని అన్నారు. అలాగే జగన్ చేసిన అప్పులతో మూడు పోర్టుల నిర్మాణం ప్రారంభం, సచివాలయాలు, ఆర్బీకేలు, స్కూళ్ల అభివృద్ధి ఇలా అనేక రూపాల్లో కనిపిస్తున్నాయని వివరించారు. జగన్ తెచ్చిన అప్పు.. ఖర్చు చేసిన ప్రతి రూపాయికి లెక్క ఉందని, కానీ ఏడాది నిండకుండానే చంద్రబాబు, పవన్, మోడీలు కలిసి చేసిన అప్పు ఏం చేస్తున్నారో చెప్పడం లేదని, అసలు చేస్తున్న ఖర్చుకు లెక్క పత్రం లేదని నాని వ్యాఖ్యానించారు.

# ఇస్లాంలో హింసకు తావు లేదు



**సత్తుపల్లి, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** కాశ్మీర్ పర్యాటకులపై ఉగ్రవాదుల మరణకాండను తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం సత్తుపల్లి మసీద్ అధ్యక్షులు ఎస్.కె రసూల్ సెక్రటరీ ఎండి కమల్ పాషా ఆధ్వర్యంలో సత్తుపల్లిలోని అన్ని మసీదులో ఎదురుగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాంచేశారు. దేశం కోసం అనేక మంది అమరులయ్యారని, దేశాన్ని కాపాడుకోవడానికి ఉగ్రవాదాన్ని తుడిమట్టించటానికి ముస్లింలు ఎవ్వరూ వెనకాడరని అన్నారు ఇస్లాంలో అసలు హత్యలకు స్థానం లేదని తెలియజేశారు. దోషులు ఎవ్వరైనా. ఏ మతస్తులైనా తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని మసీదుల కమిటీ సభ్యులు ఎండి రియాజుద్దీన్, ఎస్ కే వాహిద్, యూసుఫ్, ఖలీల్, సలీం, వయాజలీ, అయుపాషా, షౌకత్, బుడెన్, ఆవిద్, మౌలానా, ముబారక్, జానీ పాల్గొన్నారు.

## 27న సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్.యాక్ట్ అమలు

• ఖమ్మం సీపీ సునీల్‌దత్



**ఖమ్మం, ఏప్రిల్25( నినాదం న్యూస్):** ఏప్రిల్ 27న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మోడల్ స్కూల్ లలో 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాలు, 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం ఏప్రిల్ 27న నిర్వహిస్తున్న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షల కేంద్రాల సమీపంలో గల ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ షాప్ లకు 200 మీటర్ల రేడియస్ లో సెక్షన్ 163 బి.ఎన్. ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని అన్నారు.ఏప్రిల్ 27న ఉదయం 8.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు పరీక్షా కేంద్రాల సమీపంలో ఈ సెక్షన్ అమలులో ఉంటుందని, ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడటానికి వీలు లేదని, ఎవరైనా ఈఆదేశాలను అతిక్రమిస్తే సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నర్సంశెట్టి చరణ్ తేజకు సన్మానం



**ఖమ్మం, ఏప్రిల్25( నినాదం న్యూస్):** సివిల్స్ లో జాతీయ స్థాయిలో 231 ర్యాంకు సాధించిన ఖమ్మం జిల్లా చింతకాని మండలం మత్కేపల్లి నామారంకు చెందిన నర్సంశెట్టి చరణ్ తేజను సన్మానించిన మున్నూరు కాపు సంఘం నేతలు.. నర్సంశెట్టి హరినాథ్ బాబు నాగమణి దంపతుల రెండో కుమారుడు ముంబై ఐఐటీలో ఇంజనీరింగ్‌లో ప్యూటర్ సైన్స్‌లో చదివి ప్రముఖ ఐటీ కంపెనీలో ఏడాదికి 32 లక్షల వేతనం పొందుతూ ఇంకా ఎదో సాధించాలనే తపనతో సివిల్స్ వైపు అడుగులేసి ఎలాంటి కోచింగ్ లేకుండానే మూడో సారీ 231 ర్యాంక్ సాధించి అందరిచేత మన్ననలు పొందాడు. చరణ్ తేజను మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు ఆధ్వర్యంలో పగడాల కిషోర్ ఇంట్లో ఘనంగా సన్మానించారు.ఈసందర్బంగా చరణ్ తేజను మున్నూరుకాపు సంఘం నేతలు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం నగర అధ్యక్షులు మాదూరి పూర్ణ, నాయకులు సముద్రాల శ్రీను, మాటేటి రవి,పగడాల కిషోర్, కమటం రఘు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

• ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ




**ఆళ్లపల్లి, ఏప్రిల్ 25 నినాదం న్యూస్ :** ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సంఘమిత్ర ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ... ప్రజలందరూ దోమతెరలు వాడుతూ దోమ కాటును నివారించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించాలని, దోమల నియంత్రణ ప్రజలందరి బాధ్యతని తెలిపారు. నిల్వ ఉన్న నీరు దోమలకు పుట్టినిల్లు అని వేపాకు పొగ దోమల సెగని దోమకాటు వద్దు దోమతెరలు ముద్దు అని వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ పార్వతి, హెచ్ వి సులోచన, ఏఎన్ఎం సుగుణ, స్టాఫ్ నర్స్ సంజీత రాణి, హెల్త్ అసిస్టెంట్ నరేష్, మురళీమోహన్, యాకూబీ, మాలు తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

• ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి




**చేవెళ్ల, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్ని పురస్కరించుకొని, ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఎల్ బి నగర్ నియోజకవర్గంలోని చైతన్యపురి డివిజన్‌లోనీ ఫణిగిరి కాలనీ తెలంగాణ చౌరస్తాలో శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు శివ ప్రకాష్ ఆధ్వర్యంలో జెండా పండగను ఘనంగా నిర్వహించారు.. ఈ జెండా పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్నాలుగేళ్లు ఉద్యమం, పదేళ్లు ప్రభుత్వంలో.. ఇప్పుడు ఏడాదిన్నరగా ప్రతిపక్షం.. ఏ పాత్ర అయినా బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ తెలంగాణ పక్షమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కొత్తపేట, చైతన్యపురి మాజీ కార్పొరేటర్లు సాగర్ రెడ్డి, విటల్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ తోట మహేష్ యాదవ్, మహిళా ప్రెసిడెంట్ నాగలక్ష్మి, చంద్రశేఖర్, ఫణిగిరి కాలనీ ప్రెసిడెంట్ అజయ్ కుమార్, రవి యాదవ్, కడియం మోహన్, ప్రవీణ్ కుమార్, సాయినాథ్ రాజ్, సాయి యాదవ్, సుబ్బు, సుధాకర్, తరుణ్, పవన్, గణేష్, వల్లీ, ఆసిఫ్, శ్రీహరి, పవన్, నరేష్, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# 'స్ఫూర్తి' సేవలు ప్రశంసనీయం

• నిరుపేద విద్యార్థి తల్లిదండ్రులకు ఉన్నత విద్యాభ్యాసానికి చెక్ అందిస్తున్న కలెక్టర్



**ఖమ్మం, ఏప్రిల్25( నినాదం న్యూస్):** విద్యారంగంలో 'స్ఫూర్తి ఫౌండేషన్' అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లాలోని కామేపల్లికి చెందిన పేద విద్యార్థి తేజవత్ శ్రీనివాస్, కాన్పూర్ ఐఐటి లో విద్యను అభ్యసించడానికి ప్రవేశం పొందగా, ఆర్థిక పరిస్థితి కారణంగా ఆ కోర్సు చదివే అవకాశం లేకుండా పోవడంతో, అతని తల్లిదండ్రులు ఖమ్మంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే పరిష్కృతి కార్యక్రమానికి వెళ్లి అధికారులకు తన ఆవేదన తెలిపారు. ఆవేదన విన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సదరు విద్యార్థికి ఆర్థిక సాయం విషయమై జిల్లా విద్యాశాఖ సీఎంఓ రాజశేఖర్ కు బాధ్యతను అప్పగించారు.విద్యాశాఖ సీఎంఓ సూచన మేరకు స్ఫూర్తి ఫౌండేషన్ వారు సదరు విద్యార్థికి ఐఐటి చదువు పూర్తయ్యేంతవరకు అయ్యే మొత్తం ఖర్చును భరిస్తామని ముందుకు వచ్చారు. దీంతో స్ఫూర్తి ఫౌండేషన్ అధికార ప్రతినిధి వరక రామారావు తమ సంస్థ తరఫున తొలివిడతగా రూ. 50 వేల చెక్కును శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావు తమ సంస్థ చైర్మన్ శ్రీవ్యాల్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాల నిర్వహణకు అందిస్తున్న సహకారాన్ని, సేవలను లబ్ధి పొందిన విద్యార్థుల వివరాలను ఇతర సేవా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో విద్యారంగ అభివృద్ధికి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రభుత్వపరంగా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. నిరుపేద విద్యార్థికి సకాలంలో సాయం అందేలా కృషిచేసిన విద్యాంజలి జిల్లా నోడల్ అధికారి అయిన జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి (సీఎంఓ) యలగందుల రాజశేఖర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్లి రామకృష్ణ, బైర్ల వెంకటేశ్వర్లు, శిరసాని ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మతల్లి, పోతురాజు విగ్రహ ప్రతిష్ట

• పాల్గొన్న తుంబూరు దయాకర్ రెడ్డి, మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం, ఏప్రిల్25( నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండలం భైరవుని పల్లి గ్రామంలో యాదవులంతా భైరవనిపల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో రాజకీయాలు వర్గాల కతీతంగా నూతనంగా గంగమ్మ తల్లి గుడిని ఏర్పాటు చేసుకుని శుక్రవారం నాడు గంగమ్మ తల్లి,పోతురాజు విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం ఘనంగా జరిగింది. . వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు గారి ఖమ్మం క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, జిల్లా అఖిలభారత యాదవ్ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు యాదవ్ లు పాల్గొన్నారు. గ్రామంలోని యాదవులు ఘన స్వాగతం పలికి గంగమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి పంటలు పుష్కలంగా పండాలని, సమృద్ధిగా వానలు కురవాలని, ప్రజలందరికీ అవసరమైనప్పటికీ అనాదిగా కురుమ యాదవులు మాత్రమే గంగమ్మ తల్లికి, పోతురాజుకు బోనాలతో మొక్కులు తీర్చుకొని సేవిస్తుంటారని, ప్రతి గ్రామంలో ఈ సాంప్రదాయం కలిగి ఉండటం చాలా గర్వకారణం అని పేర్కొన్నారు. వనభోజనాల సాంప్రదాయం కూడా శ్రీకృష్ణ పరమాత్మ కాలము నుండి కొనసాగటం చాలా గొప్ప సాంప్రదాయమని తెలిపారు. భైరవునిపల్లి గ్రామంలో ఇంటిలోనుండి బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా గుడి వద్దకు వెళ్లి మొక్కులు చెల్లించారు. గ్రామం అంతా పండుగ వాతావరణం తో జాతరను తలపించింది . విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొని వచ్చి ప్రతిష్ట చేయడం జరిగింది. పూజారులు జొన్నభట్ల ప్రసాద్ శాస్త్రి నాగయ్య శాస్త్రి ఆధ్వర్యంలో యంత్ర స్థాపన, కళ్యాణం, విగ్రహ ప్రతిష్ట, దృష్టి కుంభం, పూర్ణాహుతి, మహదాశీర్వచనం కార్యక్రమాలతో పాటు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మల్లెబోయిన శ్రీనివాస్, మల్లె బోయిన ఉపేందర్, చేతుల నాగేశ్వరరావు మొరిమేకల కోటయ్య, కనక బండి కనకరాజు బుర్ర వెంకన్న, బాలిన చిన్న నారాయణ కనక బండి రమేష్, నూక చిన్న నాగయ్య బొల్లం సత్యనారాయణ, కనక బండి సత్యనారాయణ నూక సీతారాములు, కవిత, బొల్లం రామారావు నూక వెంకటేశ్వరరావు, బుర్రనాగభూషణం, బాలిన కోటయ్య శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య కొర్లకుంట నాగేశ్వరరావు, గోళ్ళ శ్రీనివాసరావు మరికంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయండి





• షాబాద్ మాజీ జడ్పీటీసి పట్నం అవినాష్ రెడ్డి

**చేవెళ్ల, ఏప్రిల్ 25( నినాదం న్యూస్):** ఈ నెల 27 తేదీన వరంగల్ లో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని షాబాద్ మాజీ జడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27వ తేదీన పార్టీ అధినేత కేసిఆర్ నేతృత్వంలో వరంగల్ లో నిర్వహించే బహిరంగ సభకు షాబాద్ మండలం నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్లామని సూచించారు. ప్రతి ఇంటి నుంచి కార్యకర్త స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు నర్సింగ్ రావు, శ్రీరామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు నక్క శ్రీనివాస్ గౌడ్, పొన్న నర్సింహారెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి చాంద్ పాషా, మాజీ సర్పంచ్ వెంకట్ యాదవ్, పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో సమస్యల పరిష్కారం

• ఆడపిల్లలలో ఆత్మరక్షణ, ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు సమ్మర్ క్యాంపులు
• నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** ఆత్మవిశ్వాసంతో సమస్యలను పరిష్కరించుకోవచ్చునని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. ఆడపిల్లలలో ఆత్మరక్షణ, ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు సమ్మర్ క్యాంపులు దోహదపడుతాయన్నారు. సీపీ సాయి చైతన్య ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి మే 2 వరకు (వారం రోజుల పాటు) నిర్వహించే ఆర్మూర్ రోడ్డులోని ఆర్బీవీఆర్ఆర్ స్కూల్ లో సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం సమ్మర్ క్యాంపును నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ సాయి చైతన్య మాట్లాడారు. పాఠశాలలోని చదువులకు సమ్మర్ క్యాంపులకు చాలా తేడాగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో ముందుకు వెళ్లాలి, సమస్యలను ఎలా ఎదుర్కోవాలి అనే ప్రతి ఒక్క అంశంపై ఈ క్యాంపులో వివరిస్తామన్నారు. విద్యార్థులకు, ముఖ్యంగా ఆడపిల్లలకు, ఆత్మరక్షణ, ఆత్మస్థైర్యం పెంపొందించడం నేరాలపై అవగాహన కల్పిస్తామన్నారు. శిబిరంలో వారు తమను తాము రక్షించుకోవడానికి అవసరమైన నైపుణ్యాలను, ధైర్యాన్ని ఎలా పొందాలనే దానిపై శిక్షణ పొందుతారన్నారు. శిబిరంలో, విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకునేందుకు సెల్ఫ్ మోటివేషన్ (ప్రేరణ) క్లాసెస్ కూడా ఉంటాయన్నారు. ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు తైక్వాండో ట్రైలర్ మనోజ్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు శిక్షణ ఇచ్చారు. అనంతరం నిజామాబాద్‌కు చెందిన మానసిక వైద్యుడు డాక్టర్ విశాల్ మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో సెల్ఫోన్ మోజులో తప్పుదారులు పడుతున్నారన్నారు. మంచి భవిష్యత్తు కోసం ముందుకు వెళ్లే విధంగా పలు సూచనలు చేశారు. అనంతరం మోటివేషనల్ స్పీకర్, వై బ్రాంట్స్ ఆఫ్ కలాం తిరుణగిరి శ్రీహరి మాట్లాడుతూ.. సమాజంలో విద్యార్థులు ఎలా ఉండాలో మెలకువలను నేర్పించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను ఎలా ఎంచుకోవాలి ఎలా లక్ష్యసాధనకు ముందుకు వెళ్లాలో పలు అంశాలను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సాయికిరణ్, యోగా గురువు కిషన్, జేసీఐ సభ్యులు విజయానంద్, సుమారు వందమంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పదేండ్ల సంక్షేమం కేసీఆర్ పాలన

• మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** కేసీఆర్ పాలన 10 ఏండ్ల సంక్షేమం అయితే రేవంత్ రెడ్డి పాలన 17 నెలల విధ్వంసం అని మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తో కలిసి ఆయన మీడియా సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేముల మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ పుట్టింది తెలంగాణ ప్రజల కొరకు అని 15 ఏండ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రజలకు విముక్తి కలిగించిన పార్టీ కేసీఆర్ పార్టీ అని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత 10 ఏండ్ల పాలనలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా కేసీఆర్ నిలబెట్టారని కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన 17 నెలల్లోనే తెలంగాణ ను విధ్వంసం చేసారని ఎద్దేవా చేశారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తలసరి ఆదాయంలో దేశంలోనే నెంబర్ 1 గా ఉన్న తెలంగాణ రాష్ట్రం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 11వ స్థాయికి జీఎస్డీపీ లో 3 స్థానంలో ఉండగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 14వ స్థానానికి పడిపోయింది అని,ఈ లెక్కలే తెలంగాణ కు రేవంత్ రెడ్డి చేసిన విధ్వంసానికి ఉదాహరణ అని ఎమ్మెల్యే అన్నారు. అనేక మాయ మాటలు ,మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చింది అని రేవంత్ రెడ్డి మాటలు విని తెలంగాణ ప్రజలు మోసపోయారని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిననాటి నుండి ప్రజల సంక్షేమం గాలికొదిలి దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు.భూకబ్జాలు, కాంట్రాక్టుల దగ్గర కమీషన్లు తీసుకొనిదే బిల్లులు మంజూరు చేయడం లేదు ఎమ్మెల్యే విమర్శించారు. వరంగల్ సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయండి.కేసీఆర్ ని ఆశీర్వదించండని కోరారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ విఠల్ రావు, మాజీ మేయర్ నీతూ కిరణ్, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్, సత్య ప్రకాష్, సిర్ప రాజు, సజీత్ ఠాకూర్, మాజీ జెడ్పిటిసి లు జగన్ గడ్డం సుమన తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రులు ఉండాలి

• జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి భాయ్



**ఖమ్మం, ఏప్రిల్25( నినాదం న్యూస్):** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రులు ఉండాలని జిల్లా వైద్య అధికారి డాక్టర్ కళావతి భాయ్ అన్నారు. శుక్రవారం సాధారణ తనిఖీలలో భాగంగా డీప్యూటీ డి.ఎం.ఎచ్.ఓ. డాక్టర్ సైదులు, డాక్టర్ వెంకట రమణ తో కలసి సురక్ష ఆసుపత్రి ని సందర్శించి తనిఖీలు చేశారు. ముందుగా ఓ.పి., ఐ.పి. రిజిసర్లు చెక్ చేసి ఫీజులు ఎంత వసూలు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు అనంతరం అపరేషన్ థియేటర్, వార్డులను పరిశీలించారు. రోగులకు అందించిన సేవలను అడిగి తెలుసుకొన్నారు. ఆసుపత్రి కి అన్ని అనుమతులను పరిశీలించి స్టాఫ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆఫీస్ కు తెలియచేయాలని ఆదేశించారు జిల్లా లో అన్ని ఆసుపత్రులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ లేకుండా నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మరల వస్తానని అప్పటివరకు అన్ని విభాగాలు, రిజిస్టర్లు, ల్యాబ్, పద్ధతి ప్రకారం ఉంచాలని లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని చెప్పారు.అన్ని వివరాలతో నోటీసు పంపుతామని రెండు రోజులలో వివరణ ఇచ్చి సరిచేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీప్యూటీ డెమో సాంబశివ రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

## పహల్గావ్ ఉగ్రదాడిలో మృతిచెందిన వారికి నివాళులు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ లోని సాయిబాబా కళ్యాణ మండపంలో నిర్వహించిన "ఛలో వరంగల్" బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల వేడుకల సమీక్ష సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకా నంద్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సమావేశ ప్రారంభంలో ఎమ్మెల్యే వివేకానందు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పహల్గావ్ ఉగ్రదాడిలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం అనే విధంగా అన్ని మతాల వారు సంతోషంగా జీవిస్తున్న భారతదేశంలో మతవిద్వేషాలను రెచ్చగొట్టేలా ఉగ్రదాడికి పాల్పడిన వారు, వారి వెనుక ఉన్నది ఎంతటి వారైనా కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు. విహారయాత్రలకు వచ్చే హిందూ లను విచక్షణారహితంగా కాల్చి చంపడం క్షమించరాని నేరమని పేర్కొన్నారు. ఇటువంటి సంఘటనలు కొనరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

• చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు



**చేవెళ్ల, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** ప్రధాని మోదీపై అనుచిత వాఖ్యలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని చేవెళ్ల మండల అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీపై సోషల్ మీడియా మాధ్యమంలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం చేవెళ్ల మండల అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి హతమార్చడంలో మోదీ ప్రమేయం ఉందని అనుమానం కలుగుతుందంటూ పూడూరు మండలం మేడిపల్లికలాన్ కు చెందిన పత్తి మల్లేష్ సామాజిక మాధ్యమాల్లో వీడియో పోస్ట్ చేశాడు. వాట్సాప్, ఫేస్ బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఆ వీడియో వైరల్గా మారడంతో అతనిపై చర్యలు తీసుకోవాలంటూ చేవెళ్ల ఇన్స్పెక్టర్ భూపాల్ శ్రీధర్ ను కోరారు. ప్రధానిపై అనుచిత వాఖ్యలు చేస్తే సహించేది లేదని అన్నారు. నాయకులు కుంచం శ్రీనివాస్, శర్వలింగం, ఆడ్డెట్ల శ్రీనివాస్, కృష్ణాగౌడ్, ఇంద్రసేనారెడ్డి, మధుసూదన్రెడ్డి, మధుకర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, జయసింహా రెడ్డి, ప్రకాష్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడికి వ్యతిరేకంగా ముస్లింలు నిరసన



నర్సంపేట, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్): వరంగల్ జిల్లా ,నర్సంపేట మండలం, ముత్తోజి పేట గ్రామంలోని మజీద్ కమిటీ ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్ పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రవాద దాడికి వ్యతిరేకంగా శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో దాడిలో అమరులైన కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో నర్సంపేట మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి. చాంద్ పాషా,రఫీ (పెద్ద),మజీద్ కమిటీ సదర్ సాబ్,మున్వర్,ఉపసదర్ యాకుబ్ పాషా, క్యాషియర్ ఎండి.రహీం (లాక్యర్),ఎండి.అంకూస్ మౌలి సాబ్, ఎండి.మహబూబ్ పాషా,ఎం డి. అబ్బాస్ అలీ, రహీం చికెన్, అంజాద్ పాషా, రజాక్, రహీం,అజార్, అకీమ్ ఎండి.షరీఫ్,ఇబ్రహీం,అక్బర్, రఫీ, రహీం (షాపురం),అబ్బాసలి, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి



మంగపేట, ఏప్రిల్ 25( నినాదం న్యూస్ ) : బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 27 ( ఆదివారం ) ఎల్కతుర్తిలో జరగబోయే బహిరంగ సభకు ములుగు జిల్లా నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా హాజరై భహిరంగ విజయవంతం చేయాలని భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా యూత్ నాయకులు నిమ్మగడ్డ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన మంగపేటలో శుక్రవారం స్థానిక విలేకరులతో నిమ్మగడ్డ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ములుగు జిల్లాకు తెలంగాణ రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక స్థానం ఉందని, కల్యాణ లక్ష్మి పథకానికి నాంది ములుగు జిల్లా అని అదే విధంగా మరెన్నో సంక్షేమ పథకాలకు ములుగు జిల్లా నాంది కావాలని, కెసిఆర్ మళ్ళీ సీఎం కావాలని, ఎన్నో సంక్షేమ పథకాలను మళ్లీ ములుగు నుంచే ప్రారంభించాలని కోరుకుంటూ ములుగు జిల్లా నుంచి పెద్ద ఎత్తున సభకు హాజరై విజయవంతం చేయాలని అన్నారు.

## మాకుల స్వామి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలి

**- భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేశాం**

**-ఆలయ ఈవో కలకోట వేణుగోపాల్**



డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 25 (నినాదం న్యూస్): మాకుల వెంకటేశ్వర స్వామి(భావ్ సింగ్ భావ్ మహారాజ్ ) పుణ్యక్షేత్రంలో అంగరంగ వైభవంగా జరిగే జాతరకు వేలాదిగా భక్తులు పాల్గొనాలని మాకుల ఆలయ వీవో కలకోట వేణుగోపాల్ కోరారు..ఆలయ ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు... మాకుల పుణ్యక్షేత్రానికి ఎంతో గొప్ప చరిత్ర ఉందని,కోరిన భక్తులకు కోరికలు తీర్చే వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రసిద్ధి చెందిందన్నారు..భక్తుల సౌకర్యార్థం మంచినీటి సౌకర్యం, టాయిలెట్,క్యూలైన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు..మాకుల ఆలయాన్ని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని వారి సౌకర్యార్థం సూర్యాపేట,ఖమ్మం, వరంగల్,మహబూబాబాద్ దూర ప్రాంతాల వారికి ఎల్లప్పుడూ ఆలయాన్ని చేరుకోవడానికి బస్ సౌకర్యాలు ఉన్నాయన్నారు.. చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలన్నారు...కోరిన మొక్కులను చెల్లించుకోవాలన్నారు..ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు...

## రజతోత్సవ సభకు కదలిరండి

**-బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు**




మహాదేవపూర్ ఏప్రిల్ 25, ( నినాదం న్యూస్): ఈ నెల 27 ఆదివారం రోజున వరంగల్లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మండలంలోని ప్రజలు భారీగా కదలి రావాలని మహాదేవపూర్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. 24 వ సంవత్సరం నుండి 25 సంవత్సరంలో అడుగుపెడుతున్న బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ నాయకత్వంలో రెండుసార్లు రాష్ట్రంలో అధికారం చేపట్టి రైతులకు, పేదలకు ఎన్నో సేవలందించిందని తెలిపారు. మండలంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



నూతనకల్ ఏప్రిల్ 25 (నినాదం న్యూస్): ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిసాము.. చదువుల చెట్టు నీడలో అంటూ శుక్రవారం నాడు తాళ్ళసింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009 -2010 బ్యాచ్ చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు శుక్రవారం ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఆప్యాయంగా పలకరించుకున్నారు. సభలో కుటుంబ సభ్యులను పరిచయం చేశారు. ఒకరినొకరు అలింగనం చేసుకొని నిక్ నేమ్ పిలుచుకున్నారు. తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ యోగాలను గురించి వివరించుకున్నారు. పాఠాలను నేర్పించిన ఉపాధ్యాయులను సత్కరించారు.

## అన్యాక్రాంతమైన భూమిని తిరిగి అప్పగించాలి



కోదాడ,ఏప్రిల్ 25 (నినాదం న్యూస్): అన్యాక్రాంతమైన భూమిని తిరిగి ప్రభుత్వ ఆస్పత్రికి అప్పగించాలి డిమాండ్ చేస్తూ ఈ నెల 28న సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మండుటెండలో నిరసన దీక్ష చేయనున్నట్లు సామాజిక కార్యకర్త పొడుగు హుస్సేన్ తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని కొల్లు వెంకటేశ్వరరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సామాజిక కార్యకర్త కుదరవెల్లి బసవయ్యతో కలిసి ఆయన మాట్లాడారు. కోదాడ ప్రభుత్వ ఆస్పత్రి స్థలం అన్యాక్రాంతం అయిందని తాను ఎన్నో ఏళ్లుగా పూర్తి ఆధారాలతో పోరాటం చేస్తున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఏ ఒక్కరూ పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తాను ఎవరిని ఇబ్బంది పెట్టాలనే ఆలోచన కానీ, వ్యక్తిగతంగా ఎవరిపైనా ఎలాంటి కక్ష లేదన్నారు. అన్ని ఆధారాలు ఉండి కూడా పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ ఆస్పత్రి స్థలం కబ్జాకు గురి కావడం, దానిని కాపాడాల్సిన అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా ఉండటం క్షమించరాని నేరం అన్నారు. 100 పడుకల ఆస్పత్రి నిర్మాణం పూర్తి అయితే అన్యాక్రాంతం అయిన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడం కష్టతరం అవుతుందని, తన పోరాటం చివరి అంకానికి వచ్చిందని ఇక చేసేదేమీ లేక విసుగు చెంది దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కలుగజేసుకుని అన్యాక్రాంతమైన ప్రభుత్వ ఆస్పత్రి భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలన్నారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు తన పోరాటం ఆగదని పేర్కొన్నారు.

# భూభారతితో రైతులకు ప్రయోజనాలు

- చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- కాంగ్రెస్ సర్కార్‌లో రైతు సంక్షేమానికి పెద్దపీట
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



భూపాలపల్లి ఎప్రిల్ 25, (నినాదం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతితో రైతులకు అనేక ప్రయోజనాలు చేకూరుతాయని ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణరావు అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ, గోరి కొత్తపల్లి మండలాల్లో రైతు వేదికల్లో నిర్వహించిన భూ భారతి అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా భూమి సాగుచేసుకుంటున్నా పట్టాలు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, భూ భారతి చట్టంతో అలాంటి రైతులకు పట్టాదారు పాసుపుస్త కాలు జారీ చేయడం జరుగుతుందన్నారు. దరణిలో అప్పీలు చేసుకునే అవకాశం లేకపోవడం వల్ల ప్రజలు సివిల్ కోర్టులకు వెళ్లాల్సి వచ్చేదని, దానివల్ల ఎన్నో వ్యవప్రయాసలు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణిని రద్దు చేసి ప్రజలకు సులువుగా భూ హక్కులు కల్పించే చట్టాన్ని తెస్తామని ప్రకటించామని, ఇచ్చిన మాట మేరకు ఈ 14న డా బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భూ భారతి చట్టం అందుబాటులోకి తెచ్చామని అన్నారు. చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు అన్ని మండలాల్లో భూ భారతి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పైలెట్ ప్యాజెక్టు క్రింద ఎంపిక చేసిన మండలాల్లో రైతులతో సభలు, సమావేశాలు నిర్వహిస్తూ రైతుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నామని, రైతులు ఇచ్చిన సలహాలు, సూచనలు పరిశీలించి చట్టంలో చేర్చనున్నట్లు తెలిపారు. ధరణితో రెవెన్యూ అధికారులు, ఇటు ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని కొందరైతే ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. భూమిని నమ్ముకున్న ప్రతి రైతుకు అన్ని హక్కులు కల్పించి వ్యవసాయ పనిముట్లుకు రాయితీ ఇవ్వనున్నామని స్పష్టం చేశారు. సన్నరకం ధాన్యానికి నియోజకవర్గంలో రూ.30 కోట్లు బోనస్ ఇచ్చామని తెలిపారు. అలాగే రూ. 380 కోట్లు రుణమాఫీ జరిగినట్లు తెలిపారు. భూ భారతి చట్టం వల్ల రైతులకు మేలు జరుగుతుందని వివరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ దరణిలో మూటేషన్ లో అభ్యంతరాలకు అప్పీలు చేయడానికి అవకాశం ఇవ్వలేదని, కానీ భూ భారతిలో.అప్పీలు చేయడానికి అవకాశం కల్పించారని అన్నారు. తహసీల్దార్ నుండి రెవిన్యూ డివిజనల్ అధికారికి, ఆపై జిల్లా కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చునని, ల్యాండ్ ట్రిబ్యునల్ కు వెళ్ళడానికి అవకాశం కల్పించారని తెలిపారు. ధరణి చట్టం ప్రకారం సొంత డాక్యుమెంట్ వ్రాసుకోవడానికి అవకాశం లేదని, సర్వే మ్యాప్ లేదని, మ్యుటేషన్ పై అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు వెళ్లడం తప్ప అప్పీల్ చేయడానికి అవకాశం లేదని తెలిపారు. ధరణి చట్టం ప్రకారం, కోర్టు ద్వారా భూమి హక్కులు సంక్రమించినప్పుడు తప్ప మరే విధంగా హక్కులు సంక్రమించినా మ్యుటేషన్ చేసే అవకాశం లేదని తెలిపారు. స్థానిక విచారణ చేసి చుట్టు ప్రక్క రైతులను విచారించి. మౌఖిక, వ్రాత పూర్వక ఆధారాలను పరిశీలిస్తారని, పి.ఓ.టి., సీలింగ్, ఎల్ టి ఆర్ చట్టాల ఉల్లంఘన లేదని నిర్ధారించుకున్న తదుపరి క్రమబద్దీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు తీసుకుని హక్కుల రికార్డులో నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకం ఇస్తారని అన్నారు. భూమి హక్కుల రికార్డులోని వివరాలను ఈ రికార్డులో ఆన్లైన్ ద్వారా పొందుపరుస్తారన్నారు.

## అమాయకులపై ఉగ్రదాడి అమానుషం



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఏప్రిల్ 25(నినాదం): జమ్మూ కాశ్మీర్ లోని పహిల్గాంలో అమాయకులపై ఉగ్రవాదుల దాడి అమానుషమని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన 28మంది అమాయక పర్యాటకులకు అశ్రు నయనాలతో నివాళులు అర్పిస్తూ బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. మారణకాండ సృష్టించిన ఉగ్రవాదులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, ఇందుకు బాధ్యులైన పొరుగు దాయాది దేశానికి గట్టి జవాబు చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉగ్రమూకల దాడులలో అమాయకులు, కీలక రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు, టూరిస్టులు నెలకొరగడం యావత్ భారతీయులను కలిచి వేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని, టూరిస్టులకు భద్రత కల్పించాలని కోరారు. అమానమీయ ఘటనను నిరసిస్తూ మానవ హారం నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేస్తూ దేశభక్తిని పెంపొందిస్తామన్నారు. దేశంలో ఇలాంటి హృదయ విదారకమైన సంఘటనలు జరిగినప్పుడు జాతి యావత్తు ఒకటిగా నిలిచి కేంద్ర ప్రభుత్వానికి అండగా ఉండాల్సిన సమిష్టి బాధ్యత అందరిపై ఉందని, ఇలాంటి అంశాలలో రాజకీయాలకు తావివ్వకూడదని స్పష్టం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తాము రచయితల సంఘం తరపున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని, దేశ పౌరులతో పాటు దేశంలోని జాతీయ, ప్రాంతీయ పార్టీలు, విద్యా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంఘాలు ప్రభుత్వానికి మద్దతు తెలిపి దేశ సమగ్రతకు భారత జాతి ఐక్యత చాటాలని ఆయన పిలుపు నిచ్చారు.

## గోర్ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**హాజరైన మాజీ మంత్రి, సత్యవతి రాథోడ్**



డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 25(నినాదం న్యూస్): లంబాడీల ఐక్య వేదిక డోర్నకల్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 26 శనివారం రోజున భావ్ సింగ్ మహారాజ్ మరియు మ్యారమా యాడి మాకుల క్షేత్రంలో జరిగే గోరు సదస్సు పోస్టర్ ను లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ ఆధ్వర్యం లో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ వారి నివాసం మహబూబాబాద్ లో ఆవిష్కరించడం జరిగినది.తెలంగాణ రాష్ట్రంలో లంబాడీల అస్తిత్వాలను పద్ధతి ప్రకారం కొంతమంది సమూలంగా విస్మరించి అట్టి స్థానాలలో బ్రాహ్మణ వ్యవస్థకు సంబంధించిన దేవీ దేవతల పేర్లు పెడుతూ మా యొక్క క్షేత్రాలను మేము వాడుక భాషలో వాడే పేర్లను కాకుండా ఇతర పేర్లతో చలామణి చేయడానికి సిద్ధమవడం బాధాకరం. హాతిరామ్ మహారాజ్ స్వయాన మా యొక్క గోరుమాటిల బిడ్డ అలాగే హథీ రామ్ మహారాజ్ స్వయాన బాలాజీ దేవుడి యొక్క భక్తుడు అలాగే ఆయనతో ఆడుకున్న గొప్ప భక్తుడు మా జాతి ఆరాధ్య దైవం అలాగే మాకుల క్షేత్రంలో ఉన్న భావ్ సంగ్ మహారాజ్ స్వయానా బాలాజీ మహారాజ్ భక్తుడు అలాగే సేవియా సాద్,బాలాజీ మహారాజ్ భక్తుడు వీళ్ళందరూ అలాగే మా యొక్క ఆరాధ్య దైవం సద్గురువు సేవాలాల్ మహారాజ్ దండి మ్యారామ యాడిని వారి క్షేత్రాలలో స్థాపించడం జరిగినది. అలాంటి మ్యారామా యాడీ లేదా దండి మ్యారామా యాడీ లేదా జగజ్జనని జగదాంబ యాడీ యొక్క పేర్లను మార్చి మారెమ్మలుగా మైసమ్మలుగా చలామణి చేస్తూ ఆదివాసి గిరిజన లంబాడీల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడం గా భావించాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాకుల పూజారి సీతారాం బానోత్,లంబాడీల ఐక్య వేదిక జిల్లా విద్యార్థి విభాగం సమన్వయకర్త బాసు నాయక్, లంబాడి లైవ్ వేదిక మరిపెడ మండల సమన్వయకర్త దేవేందర్ నాయక్, లంబాడీల ఐక్య వేదిక మరిపెడ ఇన్చార్జి దేవేందర్ నాయక్,వెంకట తండా సమన్వయ జాటోత్ రమేష్ నాయక్ పాల్గొన్నారు.

## సామాజిక సేవలో ఆర్యవైశ్యులు ఎల్లప్పుడు ముందుంటారు



డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 25(నినాదం న్యూస్): మహబూబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం,మండల ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం,యువజన సంఘం, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు..మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు..నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గానికి వారు అభినందనలు తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. అనంతరం డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ ను ఆర్య వైష్యులు శాలువాతో కప్పిసన్మానించారు.గౌరీ శంకర్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ,వంగిటి అశోక్ కుమార్,మాజీ హాకా చైర్మన్ మచ్చ శ్రీనివాసరావు,పొద్దుటూరి గౌరీ శంకర్,జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు,మచ్చ వెంకట నరసయ్య,వేంకన్నా,శీనన్న, గోవర్ధన్,ఉప్పల వెంకటేశ్వర్లు,కంది బండ ప్రసాద్,కటకం జానకి శేఖర్, కాంతారావు,పురుషోత్తం,శ్రీనివాస్, మండల ఆర్యవైశ్య సంఘం మహిళలు అపర్ణ,ఉమా,మచ్చ ఉమా,సోమా మమత,పాల్గొని జిల్లాస్థాయి నుండి మండల స్థాయి దాకా ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు...

## వరంగల్ సభకు యావత్ భారత దేశ ప్రజలు ఎదురుచూపు





- చారిత్రాత్మకం కానున్న వరంగల్ బీఆర్ఎస్ మహాసభ
- రాష్ట్ర మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభను తెలంగాణ ప్రజలే కాక యావత్ భారత దేశ ప్రజలు ఎదురుచూస్తున్నారని రాష్ట్ర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈనెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను శుక్రవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బీఆర్ఎస్ శ్రేణులు తరలించడానికి రూట్ మ్యాప్ ను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితో కలిసి నిరంజన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజకీయ చిత్రపటంలో వరంగల్ సభ చారిత్రాత్మకంగా నిలుస్తుందని చెప్పారు. ఉమ్మడి పాలమూరు జిల్లా నుండి తరలివచ్చే బి.ఆర్.ఎస్ శ్రేణులకు ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. తెలంగాణ సాధనలో కేసీఆర్ ఎన్నో చారిత్రాత్మక సభలు నిర్వహించారని, అంతకు మించి సభను నిర్వహించి బి.ఆర్.ఎస్ తన రికార్డును మరోసారి రుజువు చేసుకోబోతున్నదని అన్నారు. పది లక్షల మందికి తగ్గకుండా ఉండే ఈ సభకు పార్టీ అన్ని ఏర్పాట్లు చేసిందని, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేస్తారని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. నిరంజన్ రెడ్డి వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, వనం రాములు, మాణిక్యం, రాళ్ళ కృష్ణయ్య, లక్ష్మారెడ్డి, రఘుపతి రెడ్డి, దిలీప్ రెడ్డి, రఘుపతి రెడ్డి, విజయ్ కుమార్, కర్రేస్వామి, సామ్యా నాయక్, శేషివర్ధన్ రెడ్డి, కుమార్ యాదవ్, ఎల్లారెడ్డి, వడ్డే రమేష్ తదితరులు ఉన్నారు.

## 28 నుంచి వాలీబాల్ టోర్నమెంట్...

మహాముత్తారం, ఏప్రిల్ 25(నినాదం న్యూస్): ఈ నెల 28 నుంచి 30 వరకు పలిమెల పోలీస్‌స్టేషన్ పరిధిలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు మహాముత్తారం ఎస్ఐ పి.మహేందర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం జరిగిందని, మహాముత్తారం మండలంలోని ఆసక్తి గల క్రీడాకారులు తమ టీం వివరాలను ఫోన్ నెంబర్. 9701892608ను సంప్రదించి నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించే విధంగా ఈ పోటీలు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.

అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డదారులు...

## లెటర్లో డేటును మార్చి దర్జాగా మట్టి తవ్వకాలు

**-అధికారుల ఎంట్రీ... ఒక ప్రొక్లైన్ ఐదు టిప్పర్లు సీజ్...**




కోదాడ/రూరల్, ఏప్రిల్ 25(నినాదం న్యూస్): ఇంటి నిర్మాణానికి ,వెంచర్ వేయాలనుకున్న, రోడ్ల నిర్మాణం ఇరువైపులా లెవల్ చేయడానికి ఇలా ప్రతి అవసరానికి మట్టి మరమ్మతులు కీలకంగా మారాయి. దీంతో నిత్యవసర వస్తువుల జాబితాలో మట్టి ఒకటిగా చేరిపోయింది. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో సిమెంట్ రోడ్ల నిర్మాణాలు, అంగన్వాడీ, గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణాలు ,గృహ నిర్మాణాలకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుంది. అభివృద్ధి కార్యక్రమాలకు మట్టి తవ్వకాలకు పర్మిషన్లను కొంతమేర ఇచ్చింది ప్రభుత్వ నిబంధన ప్రకారం మట్టి తవ్వకాలు జరపాలని ఆదేశాలు జారీ చేస్తూ పర్మిషన్ లెటర్లను అందజేసింది. ఈ లెటర్ ను అందుకొని కొంతమంది మట్టి తవ్వకాలను జరుపుతున్నారు. ఈ క్రమంలో కోదాడ మండలంలోని కూచిపూడి గ్రామ శివారులో కూడా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి..జనవరి 16 నుంచి ఫిబ్రవరి 4 వరకు పర్మిషన్ తీసుకొని సిహెచ్ వెంకయ్య కంపెనీ పేరు తోటి పర్మిషన్ తీసుకొన్నారు. ఇక్కడే కేటుగాళ్లు తమ వంకర బుద్ధి చూపించి పర్మిషన్ లెటర్ ను జూన్ 4 వరకు ఉన్నట్లు సృష్టించి అక్రమంగా మట్టి తోలుతు ప్రభుత్వ నిబంధనలోనూ తుంగలో తొక్కారు.సమాచారం తెలుసుకున్న ఇన్చార్జ్ మైనింగ్ ఏడి విజయరామరాజు సంఘటన స్థలానికి చేరుకొని ఒక ప్రొక్లైన్ అయిదు టిప్పర్లను సీజ్ చేసినట్టు తెలిపారు..

## ఉపాధి హామీ పనులు పరిశీలన



కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 25(నినాదం న్యూస్): అనంతగిరి మండలం ఖానాపురం గ్రామ పరిధిలో జరుగుతున్న గ్రామీణ ఉపాధి కూలి పనులను ఏపీవో శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... విపరీతమైన ఎండ ఉన్న నేపథ్యంలో కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు రైతులు తమ పంట పొలాలకు వెళ్లేందుకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులు సులభంగా రాకపోకలు సాగించడానికి మట్టి మొరం రహదారులు పనుల కోసం సంబంధిత గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఉపేంద్ర ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం



నేరేడుచర్ల ఏప్రిల్ 25(నినాదం న్యూస్): నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మిర్యాల గూడ జ్యోతి హాస్పిటల్ సౌజన్యంతో నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి ప్రారంబించారు.ఈ శిబిరంలో గుండె,గ్యాస్ట్రో,కిడ్నీలో రాళ్లు,మోకాళ్ళ నొప్పులు వంటి ఆరోగ్య సమస్యలపై ప్రముఖ వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి,జ్యోతి హాస్పటల్ యాజమాన్యం డాక్టర్ మువ్వ రామారావు మాట్లాడుతూ...ప్రస్తుతం గుండెపోటు వల్ల మరణాలు అధికమవుతున్నాయని అలాంటి పరిస్థితిని ముందుగానే గుర్తించి సరైన వైద్యం అందించగలిగితే గుండె ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చునని అన్నారు.ప్రజలు ఉచిత క్యాంపులను ఉపయోగించుకొని ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని కోరారు.క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి,కోశాధికారి యూసుఫ్,జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి,చార్టర్ ప్రెసిడెంట్,కొణతం సీతారాంరెడ్డి,డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు,హాస్పటల్ యాజమాన్యం ఎస్.కె సైదా,లయన్స్ క్లబ్ సభ్యులు గుండా సత్యనారాయణ, మాశెట్టి సైదయ్య,చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి,చిలకరాజు శ్రీను, మూలగుండ్ల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
శనివారం, తెలంగాణ
26 ఏప్రిల్ 2025
www.ninadam.co.in

## పహల్గాం దాడిని ఖండిస్తున్నాం

• మానవ హక్కుల కమిటీ చీఫ్ డాక్టర్ ప్రదీప్ అరుణోదయ



**అల్వాల్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తునం అని మానవ హక్కుల చీఫ్ డాక్టర్ ప్రదీప్ అరుణోదయ్ తెలిపారు, తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి సంతాపం తెలిపారు, గాయపడినవారు వీలైనంత త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తు. బాధిత వారికి సాధ్యమైనంత సహాయం కేంద్ర ప్రభుత్వం అందచేయాలని కోరారు. ఈ దారుణమైన చర్య వెనుక ఉన్న ప్రతి ఉగ్రవాదిని వారిని నడిపేవారిని వారికి మద్దతు ఇచ్చేవారిని కేంద్ర ప్రభుత్వం గుర్తించి, ట్రాక్ చేసి వారిని శిక్షించాలి అని కొరారు, హుందువులు ఎవరికి భయపడే అవసరం లేదు, మీరు ఒంటరివారు కాదు, ప్రపంచవ్యాప్తంగా కోట్లది మంది హిందువులు ఉన్నారు ఒకరికి అండగా ఇంకొకరు ఉండి మన ధర్మని మనమే కాపాడుకోవాలి. అదేవిధంగా హిందువులను సనాతన ధర్మాన్ని రక్షించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నో త్యాగాలు చేసి, తన కుటుంబాన్ని వదిలి దేశం కోసం పోరాటం ప్రారంభించారు, ఇ సంగటన పై ప్రధాన మంత్రి తాగిన చేర్యాలు తీస్కుంటారు అని హిందూ ప్రజలకు మీడియా ద్వార ధైర్యం తెలియజేసారు. మానవ హక్కుల కమిటీ ఇ సంఘటన లో ప్రధాని మోదీ తీసుకునే ప్రతి నిర్ణయాని స్వాగతిస్తాం అని మీడియా ద్వారా తెలియజేషారు. సమావేశంలో పోషకుడు– నరహరాయ్ రావు, సలహాదారు– నర్సింగ్ రాజ్, చీఫ్– డాక్టర్ ప్రదీప్ అరుణోదయ్, సెక్రటరీ– రితీష్ రాజ్, సంయుక్త కార్యదర్శి– గజానంద్ రాజ్, రాజ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ– రాహుల్, విష్ణు వర్ధన్ రెడ్డి, ప్రెస్ సెక్రటరీ– హరీష్, శరణ్ కుమార్, ఆఫీస్ సెక్రటరీ– నిహారిక, దుర్గా ప్రసాద్, రిపోర్టింగ్ ఆఫీసర్– నరేందర్ సింగ్, లీగల్ అడ్వైజర్– కరుణాకర్ పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌ల రద్దుకై ఉద్యమిద్దాం

• ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దత్తునాయక్




**మహేశ్వరం, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** మేడే అమరవీరుల స్ఫూర్తితో నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లపై ఉద్యమిద్దాం కార్మిక చట్టాలను పరిరక్షించుకుందాం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బి దత్తు నాయక్ తుక్కుగూడ కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. 139 మే డే వాల్ పోస్టర్లను ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి దేవేంద్ర గౌడ్, కే రాజు, ఆటో యూనియన్ నాయకులతో కలిసి ఆయన విడుదల చేశారు ఈ సందర్భంగా బి.దత్తు నాయక్ మాట్లాడుతూ మేడే ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే గొప్ప కార్మిక పండుగ అని వాడవాడల అన్ని గ్రామాలు మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహించే కార్మిక వర్గం పోరాట చైతన్యాన్ని ప్రదర్శించాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను ఎండగట్టే విధంగా మేడే స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. 139 మే డే ను జిల్లాలో అన్ని ప్రాంతాలలో నిర్వహించాలని ఏఐటీయూసీ నాయకత్వానికి కార్యకర్తలకు కార్మిక వర్గానికి ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా తుక్కుగూడ పట్టణంలో వేలాది మంది కార్మికులు నివాసం అంటూ ఫ్యాబ్ సిటీ, హార్డ్వేర్ పార్క్, ఐడియల్ మంకాల, మహేశ్వరం పారిశ్రామిక ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్నారు వారికి ఈఎస్ఐ హాస్పిటల్ లేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకొని వెంటనే మే డే స్ఫూర్తితో కార్మికులకు వైద్య సౌకర్యం ఈఎస్ఐ హాస్పిటల్లో తుక్కుగూడ కేంద్రంలో ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని ప్రభుత్వానికి పోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పి దేవేంద్ర గౌడ్ కే రాజు న్. యాదగిరి,భాను సురేష్ లాలు నరసింహ ఆటో యూనియన్ కార్మికులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా
## సూరారం డాక్యుమెంట్ రైటర్ల నిరసన



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** పహల్గామ్ ఉగ్రదాడి పట్ల దేశ వ్యాప్తంగా ఆందోళనలు, ఆవేదన వ్యక్తమవుతున్న తరుణంలో, కుత్బుల్లాపూర్, సూరారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేసే డాక్యుమెంట్ రైటర్లు తనదైన శైలిలో నిరసన తెలిపారు. ఏప్రిల్ 22న జమ్ము కాశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రదాడిలో 28 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయిన దారుణ సంఘటనపై డాక్యుమెంట్ రైటర్లు శుక్రవారం నల్ల బ్యాచులు ధరించి తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్ల సంఘం ప్రతినిధి రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, "దేశ భద్రతను ఛిన్నాభిన్నం చేయాలని ఉగ్రవాదులు చేపట్టిన ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అమరులైన 28 మంది కుటుంబాల పట్ల తాము ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి," అని వ్యాఖ్యానించారు. దేశ భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, అమాయకుల ప్రాణాలు పోనివ్వకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు డాక్యుమెంట్ రైటర్లు పాల్గొని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తమ భావాలను వ్యక్తపరిచారు. ఇలాంటి సంఘటనలపై సమాజం మేల్కొని సంఘీభావంతో స్పందించడం అవసరమని కార్యక్రమంలో పాల్గొన్నవారు వివరించారు.

## వరంగల్ సభకు తరలిన గిరిజన మహిళలు



**మహేశ్వరం, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** ఈనెల 27న వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో నిర్వహించబోతున్న బీఆర్ఎస్ 25వ రజతోత్సవ సభకు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో కడ్తాల్ గిరిజన మహిళలు కదం తొక్కారు. కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలో పోచమ్మ గడ్డ గ్రామపంచాయతీ నుండి ఇంటింటికి తిరిగి గడపగడపకు బొట్టు పెట్టి ప్రతి మహిళ సభకు హాజరుకావాలని ఆహ్వానించారు. వరంగల్ సభకు కల్వకుర్తి నియోజకవర్గంలోని 212 తాండాల నుండి ప్రతి గిరిజన సోదర సోదరీమణులు భారీ సంఖ్యలో తరలిరావాలని ప్రతిజ్ఞ చేశారు. మళ్లీ కెసిఆర్ ను సీఎం చేసేంతవరకు తమ పట్టును విడబోమని గుర్తు చేశారు. తెలంగాణ రాకముందు తాండాలకు గుర్తింపు ఉండేది కాదని, కనీసం గుక్కెడు మంచినీళ్లు తాగుదామన్నా కూడా దొరకని పరిస్థితి ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత గిరిజనులకు ప్రత్యేక గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందించిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందని అన్నారు. అంతేకాకుండా ఆరు శాతం ఉన్న రిజర్వేషన్లను 10 శాతం పెంచి అన్ని రకాలుగా ప్రోత్సహించిన కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి వచ్చేంతవరకు తమ పోరాటం ఆగదని సూచించారు. దానితోపాటు తమ ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించేలా చేసిన ఘనుడు కేసీఆర్ అని సూచించారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలన చూస్తుంటే గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రజలు ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొన్నామో రేవంత్ సర్కార్ మళ్లీ ఇప్పుడు ఆ పరిస్థితులను పునరావృతం చేస్తుందని సూచించారు. అడుగులు అడుగేస్తూ అందరిని కలుపుకుంటూ కదం కదం తొక్కి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ప్రియతమ నాయకుడు కెసిఆర్ ని మళ్లీ సీఎం చేసేంతవరకు అలుపెరగని పోరాటం చేస్తామని సూచించారు.

# రైతు భూ సమస్యల పరిష్కార వేదిక భూ భారతి

• రెవెన్యూ అధికారులకు సంపూర్ణ అధికారాలు
• అవగాహన సదస్సులో కలెక్టర్ గౌతమ్





**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్2,(నినాదం న్యూస్):** భూభారతితో రైతుల, భూస్వాముల భూసమస్యలు తీర్చే అధికారం రెవెన్యూ అధికారులకు ఈ చట్టంలో ఇవ్వడం జరిగిందని, తద్వారా సమస్యలకు రెవెన్యూ అధికారులు శాశ్వత పరిష్కారం కల్పిస్తారని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పేర్కొన్నారు. శుక్రవారం ఘట్కేసర్ మండలంలోని ఎదులాబాదు గ్రామంలో గల డిఎస్ఆర్ ఫంక్షన్ హాలు లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ భూభారతితో రైతుల, భూస్వాముల భూ సమస్యలు తీర్చే అధికారం రెవెన్యూ అధికారులకు ఈ చట్టంలో ఇవ్వడం జరిగిందని, తద్వారా సమస్యలకు రెవెన్యూ అధికారులు శాశ్వత పరిష్కారం కల్పిస్తారని అన్నారు. ప్రతి గ్రామంలో తహసీల్దారు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆ సదస్సులో మీయొక్క వ్యక్తిగత భూసమస్యలకు సంబంధించిన అప్లికేషన్లు ఇస్తే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ధరణిలోరెవెన్యూ డిపార్ట్ మెంట్ కు ఎలాంటి అధికారాలు కల్పించనందున, ఇప్పటివరకు ఆ సమస్యలన్ని అధిక సంఖ్యలో అలాగే పెండింగ్ లో ఉన్నాయన్నారు. భూభారతి ద్వారా ఆ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. పాసు బుక్కులు రాని వారికి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వడం , అలాగే పాసుబుక్కులలో తప్పులను సవరించడం ఈ భూభారతి చట్టం ద్వారా చేయవచ్చని తప్పనిసరిగా రైతుల సమస్యలు తీరుస్తామని కలెక్టరు అన్నారు. రైతులు కోరుకుంటే లైసెన్స్ సర్వేయర్ల ద్వారా సర్వే చేయించి భౌతిక సరిహద్దుతో చేయించిన ల్యాండ్ మ్యాపులను ప్రభుత్వ సర్వేయర్లు మళ్లీ వాలిడేట్ చేసిన తరువాతే మీకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో ల్యాండ్ మ్యాపులు వస్తాయని, దీని వల్ల ఎవరికి నష్టం జరగదని ఇంకా పకడ్బందీగా మీ భూసరిహద్దులు ఉంటాయని, అది కూడా రైతు ఒప్పుకుంటేనే భూ సర్వే చేస్తామని కలెక్టరు తెలిపారు. ధరణి వల్ల పిఒబి సమస్యలు చాలా ఉన్నాయని, భూభారతి చట్టంలో పిఒబి రద్దుచేసే అధికారం కల్పించడం జరిగిందన్నారు. ఈ భూభారతి చట్టంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న ఆ సంవత్సరంలో జరిగిన మార్పులు, చేర్పులను ఆన్ లైన్ లో ప్రింట్ తీసి ప్రతి గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులలో ప్రదర్శిస్తారని అందువల్ల మీకందరికి మీమీ భూముల రికార్డుల వివరాలు తప్పక తెలుస్తాయని కలెక్టరు వివరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ అధికారుల పై బాధ్యత మరింత పెరిగిందన్నారు. ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని, ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టరు తెలిపారు. ఈ సదస్సులో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, ఘట్కేసర్ తహసీల్దారు రజనీ, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చెట్టు కిందే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం





• బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్25(నినాదం న్యూస్):** మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లేకపోవడం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినూత్న పద్ధతిలో నిరసన తెలుపుతున్నారు. జీహెచ్ఎంసి కార్యాలయం ఎదుట ఉన్న చెట్టు కింద కూర్చొని ప్రజలతో కలిసి ఎమ్మెల్యే ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా ఒక శాశ్వత క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేయాలని ఇప్పటికే ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా, అధికారుల వద్ద విజ్ఞప్తులు చేసినా ఎలాంటి స్పందన లభించలేదని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో చెట్టు కిందే తాత్కాలికంగా క్యాంపు కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు స్వయంగా విని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. తమ బాధలు చెప్పుకునేందుకు ఎక్కడికి వెళ్లాలో తెలియక సందిగ్ధంలో ఉన్న మల్కాజిగిరి ప్రజలకు ఇది కొంత ఊరట కలిగించిన విషయమైంది. అదేవిధంగా నేరేడ్మెట్ ,వినాయక నగర్, గౌతమ్ నగర్ డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే గ చేతుల మీదుగా కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులతో కలిసి చెక్కుల పంపిణీ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న , మురుగేష్, జీకే హనుమంతరావు, రాము యాదవ్, అమినుద్దీన్, శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్మికులకు మూడు నెలలుగా..
## వేతనాలు చెల్లించని కమిషనర్



• దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వైఖరికి నిరసనగా పారిశుధ్య కార్మికుల నిరాహార దీక్ష
• మద్దతు తెలిపిన జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కమిషనర్ మూడు మాసాలుగా జీతాలు చెల్లించడం లేదు. చాలీచాలని జీతాలతో జీవితాలను వెల్లదీస్తున్న మున్సిపల్ కార్మికులను వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న కమిషనర్ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ శుక్రవారం పారిశుధ్య కార్మికులు నిరాహార దీక్ష చేపట్టారు. పారిశుధ్య కార్మికులు చేస్తున్న నిరాహార దీక్షకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి మద్దతు తెలుపుతూ వార్షిక కార్మికులతో కలిసి దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా డా ఎస్ మల్లారెడ్డి మాట్లాడుతూ దుండిగల్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు గత మూడు నెలలుగా కమిషనర్ జీతాలు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న తీరను బీజేపీ తరపున ఖండించారు. చాలీచాలని జీతాలతో కుటుంబాలు నెట్టుకొస్తున్న పారిశుధ్య కార్మికులను వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేయడం కమిషనర్ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఉన్నదా అధికారులందరికీ మూడు నెలలుగా వేతనాలు చెల్లించకుంటే ఉద్యోగాలు చేస్తారని ప్రశ్నించారు. దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఇప్పటికైనా స్పందించి వేతనాల కోసం నిరాహార దీక్ష చేపడుతున్న కార్మికులందరికీ వెంటనే వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు గోనెమల్లారెడ్డి, నల్ల రామచంద్రారెడ్డి, సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డైమండ్ చెస్ అకాడమీని ప్రారంభించిన మైనంపల్లి



**అల్వాల్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** సైనిక్ పురిలో డైమండ్ చెస్ అకాడమీని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావు శుక్రవారం ప్రారంభించారు. అంతర్జాతీయ చెస్ క్రీడాకారులైనటువంటి దివ్య శ్రీ మాశెట్టి,అంకిత గౌడ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చెస్ అకాడమీ ముఖ్యఅతిథిగా మైనంపల్లి హనుమంతరావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ మంచి వాతావరణంలో చెస్ నైపుణ్యతను పెంచుకోవడానికి క్రీడాకారులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించి క్రీడాకారులకు సౌకర్యాలను కల్పించడంతోపాటు నైపుణ్యాలను నేర్పిస్తూ వారి క్రీడల పట్ల అభివృద్ధికి సహకరిస్తున్న అకాడమీ వారికి అభినందనలు తెలుపుతున్నాను అన్నారు. ఉత్తమమైన శిక్షణను వీరు అందిస్తున్నారు అనడానికి ఉదాహరణ వీరి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థి ఇటీవల నోబుల్ వరల్డ్ రికార్డును గుండా కార్తికేయ సాధించడం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుల కుటుంబ సభ్యులు పల్లె రామచంద్ర గౌడ్,మేజర్ శివప్రసాద్, శీలం లింగారెడ్డి, నాగేశ్వరరావు, కార్పొరేటర్లు స్వర్ణ రాజు,వై ప్రేమ్ కుమార్,వెంకటేష్ యాదవ్, ఎస్ఆర్ ప్రసాద్, యాది,చంద్రశేఖర్,ఇందిరా ప్రియదర్శిని, బాబు,సంతోష్, రామదాస్,పిట్టల నాగరాజు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధితో నిరుపేదలకు ఆర్థిక భరోసా..

• పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్):** ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ అండగా నిలుస్తుందని పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలిపారు. శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా 55 మంది లబ్ధిదారులకు ద్వారా మంజూరైన రూ. 24,16,000 ఇరవై నాలుగు లక్షల పదహారు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సిఎం సహాయ నిధి చెక్కులను పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బాధిత కుటుంబాలకి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని అన్నారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలియచేశారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను సీఎం సహాయ అనేది ద్వారా ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని అన్నారు. మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకి సహకారం అందించిన ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, కోనేరు ప్రసాద్, ఎండీ ఇబ్రహీం, మారేళ్ల శ్రీనివాస్, దాత్రి గౌడ్, చంద్రారెడ్డి, చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి, పురెంధర్ రెడ్డి, ఎల్లం నాయుడు, తిరుపతి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## చీర్యాల లక్ష్మి నర్సింహాస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా కిసర మండలం ఈశ్వరాపురం గ్రామంలోని శ్రీ చీర్యాల లక్ష్మి నర్సింహా స్వామి సప్తాదశ 17వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించిన నవకలశ అభిషేకము,అఖండ జ్యోతి స్థాపన, అంకురార్పణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ మర్యాదలతో ఆలయ కమిటీ శాలువాలతో ఘనంగా సత్కరించారు. వేద పండితులు ఆశీర్వచనాలు, ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మి నారాయణ గౌడ్, కిసరా ఎంపిపి ఇందిరా, మల్లవరపు హరి గౌడ్, శివ సాయి గౌడ్, రంగా వెంకటేష్, ఓరగంటి శ్రావణ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## ఉగ్రవాదాన్ని తుద ముట్టించాలి

• పహల్గాంలో కాల్పులు జరిపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి
• కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** భారతదేశంలో సర్వ మతాలు, కులాలు, వ్యక్తులు సోదర భావంతో ఐకమత్యంగా జీవిస్తున్న తరుణంలో ఉగ్రవాదులు చేస్తున్న దాడులు హేయమైన చర్య అని టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో సహా తుడిచిపెట్టాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పెహల్గాం దుర్ఘటనలో మరణించిన అమరలకు శాంతి చేకూరాలని కోరుతూ కొవ్వొత్తులను వెలిగించి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ విహారయాత్రల కోసం వెళ్లే యాత్రికులలో హిందువులను మాత్రమే గుర్తిస్తూ విచక్షణారహితంగా కాల్పులు జరిపి అమాయకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని అప్పుడే మృతుల ఆత్మకు శాంతి చేకూర్తుందని సూచించారు. దేశంలో రక్షణ, శాంతిభద్రతలు కాపాడుకోవడం మనందరి బాధ్యతగా భావించాలని వివరించారు. ఉగ్రదాడుల్లో మృతి చెందిన వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని గాయపడిన వారికి కావలసిన వైద్యం అందించి వారిని ఆరోగ్యవంతులుగా చేసే బాధ్యతను తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రషీద్ బేగ్, లాల్ మహమ్మద్, గాజులరామారం125 డివిజన్ అధ్యక్షులు లాయక్, దండే రాజు, మరలింగ, అన్వర్, మహేష్ గౌడ్, హర్భజన్ సింగ్ ,గఫర్ ,మోహిన్, రజాక్, రామిరెడ్డి, చంద్రగిరి నగర్, శ్రీనివాస్ నగర్ ప్రజలు , పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## డైరెక్టరీ ఆవిష్కరించిన కార్పొరేటర్ ప్రభుదాస్



**నాచారం, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** మీర్పేట్ – హెచ్ బీ కాలనీ డివిజన్ రాజీవ్ పార్క్ లో ఈసీఐఎల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ 2025 వారు నిర్వహించిన సమా వేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొ ని డైరెక్టరీ ఆవిష్కరణ చేసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ సమావేశంలో అమరులైన కె.ప్రమీల గోవర్ధన్ కి మరియు జమ్మూకాశ్మీర్ దారుణకాండలో అమరులైన హిందువులకు సంతాపం ప్రకటించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీల సంక్షేమ సంఘం నాయకులు ప్రతాపరెడ్డి, మల్లేష్ గౌడ్, పి.వీరభద్రరావు, రామ శర్మ మరియు చైర్మన్ షేక్ లాల్, వైస్ చైర్మన్ నర్సింగరావు, కోఆర్డినేటర్ చిట్టిబాబు, కన్వీనర్ బేతి పాండు, కోశాధికారి రామచందర్ పాల్గొన్నారు.

### విజయగణపతి స్వామి బ్రహ్మోత్సవానికి..
## కార్పొరేటర్‌కు ఆహ్వానం



**నాచారం, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** చర్లపల్లి డివిజన్ ఇసి నగర్ శ్రీ విజయగణపతి స్వామి వారి 29వ వార్షిక బ్రహ్మోత్సవానికి కార్పొరేటర్, జిహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బొంతు శ్రీదేవి యాదవ్ ను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలి

- జిల్లా వైద్యాధికారి వెంకటరమణ
- వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



**జమ్మికుంట, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రిలో సిజేరియన్ ప్రసవాలను తగ్గించి నార్మల్ డెలివరీల సంఖ్యను పెంచాలనిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హాజరు పట్టిక , రికార్డులను పరిశీలించారు . ఫార్మసీ స్టోర్ లోని వేసవి కాలానికి సంబంధించి మందుల నిల్వలను, కుక్క కాటు మందులను పరిశీలించారు. లేబరేటరీ ,ఎన్సీడీ క్లినిక్ లను సందర్శించి రక్తపోటు, డయాబెటిస్ రోగులకు సంబంధించిన వివరాలు తెలుసుకొని ప్రతి నెల వారికి మందుల పంపిణీ రికార్డు పరిశీలించారు . ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని నార్మల్ డెలివరీలను పెంచాలన్నారు. అదేవిధంగా అవుట్ రీచ్ కేంద్రాలలో ఆరోగ్య మహిళా హెల్త్ క్యాంపులు నిర్వహించి మహిళలందరికీ ఆరోగ్య మహిళా కార్యక్రమంలో మహిళలందరికీ స్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీలో వావిలాల వైద్యాధికారి డాక్టర్ రాజేష్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్, పంజాల ప్రతాప్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చిరు ధాన్యాల వ్యాపారంలో అపార అవకాశాలు

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్**



**జమ్మికుంట, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):**
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వ్యవస్థాపక అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో డాక్టర్ బి రమేష్ మాట్లాడుతూ మిల్లెట్స్ వ్యాపారంలో యువతకు అపార అవకాశాలు కలవని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక మిల్లెట్ స్ వ్యాపార నిర్వహకురాలు శ్రీమతి సుంకిశాల స్వరూప రాధ గార్లు విద్యార్థులకు ఈ వ్యాపార నిర్వహణలో మెలకువలు తెలిపారు. ఈ మిల్లెట్స్ వ్యాపార నిర్వహణకు ప్రభుత్వం సబ్సిడీతో కూడిన రుణాలు ఇస్తుందని విద్యార్థులు తమ డిగ్రీ తర్వాత ఈ వ్యాపారాన్ని నిర్వహించుకోవచ్చు అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వ్యవస్థాపక మరియు అభివృద్ధి విభాగం కన్వీనర్ డాక్టర్ కె రాజేంద్రన్%శీ% వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఓ కుమార్, డాక్టర్ కె గణేష్ రాజ్కుమార్ డాక్టర్ రవి రవీందర్ కిరణ్ కుమార్ ఉమా కిరణ్ మాధవి సాయి రమేష్ ప్రశాంత్ అరుణ్ రాజ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. తదనంతరం స్థానిక చిరుధాన్యాల వ్యాపార నిర్వహకురాలు శ్రీమతి స్వరూప మరియు పద్మలను ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు సన్మానించారు.

## దత్తత తల్లిదండ్రులకు ఉత్తర్వులు అందజేసిన కలెక్టర్



**కరీంనగర్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :**
మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న ఆరు నెలల శిశువును పూనేకు చెందిన దంపతులు రెండు నెలల క్రితం దత్తత తీసుకున్నారు. దత్తత తల్లిదండ్రులకు దత్తత ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. ఇందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదించా లన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ పర్వీన్, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, సోషల్ వర్కర్ రాజేష్ పాల్గొన్నారు.

## మే 3నుంచి అన్నమాచార్య సంకీర్తనల పోటీలు

**-కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, లీడ్ ఇండియా అధ్యక్షులు**

**కరీంనగర్, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):**
కరీంనగర్‌కు చెందిన లీడ్ ఇండియా నేషనల్ క్లబ్, స్వరమాధురి స్వచ్ఛంద సంస్థల సంయుక్త సౌజన్యంతో 03 మే 2024 శనివారం రోజున కరీంనగర్‌లోని సప్తగిరి కాలనీ శ్రీ కోదండ రామస్వామి ఆలయ ప్రాంగణంలో ఉదయం 8:30 నుంచి 12:30 గంటల వరకు అన్నమయ్య పదయజ్ఞం పేరుతో రాష్ట్రస్థాయి అన్నమాచార్య సంకీర్తనల పోటీలు నిర్వహిస్తున్నామని ఆ సంస్థల అధ్యక్షులు కెప్టెన్: డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, సంగీత విద్వాంసులు కె బి శర్మ సంయుక్తంగా తెలియజేశారు. నేటి డిజిటల్ యుగంలో ప్రజలు, ముఖ్యంగా యువత, పిల్లలు ఆధ్యాత్మిక వాతావరణానికి దూరంగా స్మార్ట్‌ఫోన్ మాయ తెరల్లో చిక్కుకొని విల విల్లాడుతున్నారని, ఈ వేసవి సెలవుల్లో వారి దృష్టిని, ఏకాగ్రతను ఆధ్యాత్మికత వైపు మరల్చాలనే సదుద్దేశంతో ఈ విలక్షణ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారిని సబ్ జూనియర్ 10 ఏండ్ల లోపు వయస్సు, జూనియర్స్ 10 - 16 ఏండ్లు, సీనియర్స్ 16 - 50 ఏండ్లు, సూపర్ సీనియర్స్ 50 ఏండ్లు దాటిన వారు వర్గాలుగా విభజించి పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాల్గొన్న వారికి ప్రశంసా పత్రం, స్వామి వారి వస్త్రం, అన్నమయ్య పాటల పుస్తకం అందజేస్తామని తెలిపారు. ఈ నాలుగు విభాగాల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడం జరుగుతుందని వివరించారు. ఆసక్తి ఉన్నవారు 8019617680కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోగలరని కోరినారు.

## వక్ఫ్ ఆస్తుల సంరక్షణకే సవరణ బిల్లు

**-బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



**కరీంనగర్, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):**
ధార్మిక కార్యక్రమాలకు, సేవా కార్యక్రమాలకు దాతలు దానం చేసిన ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా చూడడం, దాతల యొక్క ఉద్దేశం సక్ర మంగా నెరవేరేలా వక్ఫ్ ఆస్తులను సంరక్షిం చేందుకే సవరణ బిల్లు 2025ను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొ న్నారు. గాజుల మల్లేశం ఆధ్వర్యంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు కన్వీనర్‌గా మల్యాల పట్టణంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో ఏర్పాటు, చేసిన వక్ఫ్ సవరణ చట్టం మండల కార్యశాలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతమైన సంస్థగా ఉన్న భారతీయ వక్ఫ్ బోర్డ్ అధీనంలో దేశంలోని మెట్రో నగరాలు రాష్ట్ర రాజధానులు పెద్ద పట్టణాలు జిల్లాలలో 39 లక్షల ఎకరాల భూములు ఉంటే ఒక్కో ఎకరం నికి కనీసం 500 రూపాయల ఆదాయం కూడా రాకపోవడం దాతలు సూచించినట్టుగా వృద్ధాలయాలు వైద్యాలయాలు, విద్యాలయాలు,హైదరాబాద్ నడిబొడ్డున చార్మినార్ పక్కనే ఉన్న పత్తర్ ఘట్టీ లో వాక్స్ బోర్డు కు 900 దుకాణాల సముదాయం ఉంటే ఒక్కో దుకాణానికి ఐదు నుంచి పది లక్షల కిరాయి అక్కడి మార్కెట్లో నడుస్తూ ఉంటే వక్స్ బోర్డు కు మాత్రం 600 నుంచి 1000 కిరాయి రావడం వక్ఫ్ బోర్డులో వేళ్లూనుకున్న అవినీతికి తార్కాణం అన్నారు. పొన్నం సాయి కుమార్ గౌడ్. సాయి కిరణ్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. నులుగొండ సురేష్.కిల్లేటి రమేష్.కొడిదిల రాజయ్య. గడ్డం నడిపి మల్లేశం. రమ. కోన శ్రీనివాస్. పిల్లి రాజశేఖర్. మల్లేశం యాదవ్ పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం

- రెండంచెల అప్పీలు వ్యవస్థతో రైతులకు మేలు
- ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డుల నిర్వహణ
- అందరికీ కనబడేలా భూముల వివరాలు
- అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి



**జమ్మికుంట, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):**
నిర్ణీత గడువులోగా రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు కలెక్టర్ పమేలా సత్పత్తి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం, ఇల్లందకుంట రైతు వేదికల్లో ఏర్పాటుచేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సుల్లో కలెక్టర్ మాట్లాడారు. ధరణి చట్టంలో నిబంధనలు సరిగా లేకపోవడంతో తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రైతులు కోర్టుల చుట్టూ తిరిగే వారన్నారు.కేవలం కలెక్టర్ కే బాధ్యతలు అప్పగించడంతో పని భారం పెరిగి దరఖాస్తులు పరిష్కరించలేకపోయామని అన్నారు.ధరణి చట్టంలో ఉన్న 33 మాడ్యూల్స్ లో తమ సమస్య ఏం మాడ్యూల్ లోకి వస్తుందో తెలియక .. ఎలా ఫిర్యాదు చేయాలో తెలియక రైతులు ఇబ్బంది పడేవారని పేర్కొన్నారు. భూభారతి చట్టంలో తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కు అధికారాలు ఇవ్వడంతో రైతుల సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయని వివరించారు.కొత్త చట్టంలో మనిషికి ఆధార్ మాదిరి భూమికి భూదార్ సంఖ్య కేటాయించినట్లు తెలిపారు. దీంతో భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. న్యాయ నిపుణులు, రెవెన్యూ ఉన్నతాధికారులు, రైతు సంఘం నాయకులతో సమావేశం నిర్వహించి భూభారతి చట్టం రూపొందించారన్నారు.ధరణి చట్టంలో కబ్జాదారు కాలమ్ అనుభవదారు కాలమ్ పక్కన పెట్టడంతో సమస్యలు తలెత్తాయని.. భూభారతి చట్టంలో మాత్రం క్షేత్రస్థాయిలో సర్వే, విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయనున్నట్లు వివరించారు. ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డులను నిర్వహిస్తారని.. ఏటా జరిగే భూమార్పుల రిజిస్టర్, చెరువులు, కుంటలు వంటి భూముల రిజిస్టర్, గ్రామ పహానీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్ వంటి రికార్డులు నిర్వహిస్తారన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సమయంలో తప్పులు జరిగితే అప్పీలు చేసుకునే హక్కు రైతులకు కల్పించారని వివరించారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని.. అందరి భూ సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ సూచించారు. గతంలో దరఖాస్తులను పరిష్కరించే అధికారం కలెక్టర్ కు మాత్రమే ఉండేదని.. ఇటీవల ప్రభుత్వం డెలిగేషన్ ఆఫ్ పవర్స్ తీసేసి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించే అధికారం తహసిల్దార్, ఆర్డిఓ లకు అప్పగించిందన్నారు. దీంతో జిల్లాలో ఉన్న భూ సమస్యలు 11 వేల నుంచి రెండు వేలకు తగ్గాయని పేర్కొన్నారు. హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు మాట్లాడుతూ.. భారతి చట్టంలో ఉన్న వివిధ సెక్షన్లను వివరించారు. ధరణి చట్టంలో తమ భూముల వివరాలను ఎవరికి కనిపించకుండా బ్లాక్ చేసే అధికారం రైతుకు ఉండేదని.. భూభారతి చట్టంలో బ్లాక్ చేసే అధికారం ఎత్తివేశారన్నారు. దీంతో రైతుల భూముల వివరాలు అందరికీ తెలుస్తాయని వివరించారు. మోకాపై వివాదాలు ఎత్తకుండా చట్టంలో పకడ్బందీ చర్యలు తీసుకున్న ట్లు వివరించారు. ఈ సదస్సుల్లో జమ్మికుంట తహసిల్దార్ రమేష్ బాబు ఇల్లందకుంట తహసీల్దార్ రాణి, జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్లు పిఏసిఎస్ చైర్మన్ ఎంపీడీవో పుల్లయ్య అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి బిడ్డ పౌష్టికాహారం తినాలి

- అంగన్వాడి సేవలు సద్వినియోగం చేసుకోవాలి
- కలెక్టర్ పమేలా సత్పతి



**జమ్మికుంట, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :**
ప్రతి మహిళ తన ఆరోగ్య స్థితిగతులను పరీక్షించుకోవాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి పేర్కొన్నారు, శుక్రవారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని జెడ్ పిహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం సభ ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పమేల సత్పతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికమైన ఆహారం తినాలని చాలామంది మహిళల్లో రక్తహీనత సమస్యతోబాధపడుతున్నారని ప్రతి మంగళవారం, శుక్రవారం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుని సలహా మేరకు పరీక్షలు నిర్వహించుకొని సమస్య ఉన్నట్లయితే మందులు వాడాలని సూచించారు , బిపి, షుగర్ సమస్యతో ఉన్నవారు ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు అందుబాటులో ఉన్నాయని వాటిని వాడాలని పేర్కొన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అనేక సౌకర్యాలు సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం ముగ్గురి మహిళలకు, శ్రీమంతం చేసి అక్షంతలు వేసి పిల్లలకు అన్నప్రాసన చేశారు.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ, డాక్టర్ తులసీదాస్, ఐ, సి, డి, ఎస్ సూపర్వైజర్ జ్యోతి, సి డి పి ఓ సుగుణ, తో పాటు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ తీవ్రవాదుల దిష్టిబొమ్మ దహనం



**కరీంనగర్, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):**
జమ్మూ కాశ్మీర్లో 26మంది పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక దాడిని తీవ్రంగా ఖండిస్తూ రాత్రి మారుతి నగర్ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొయ్యాడ వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షుడు దొంతి గోపి, కరీంనగర్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు కృపా సాగర్ తో పాటు, పలువురు నాయకులు హాజరైనారు . ఈ సందర్భంగా పాకిస్తాన్ తీవ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేయడంతో పాటు పాకిస్తాన్ మిలిటెంట్ల దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా దొంతి గోపి, కొయ్యడ వేణు మాట్లాడుతూ, కాశ్మీర్లోని పహల్గాం లో తీవ్రవాదులు మతం పేరుతో పర్యాటకులపై జరిపిన పాశవిక దాడి దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరిని కలిషివేసింది, ఈ ఉగ్రవాదు దాటిన ఖండిస్తూ ప్రపంచవ్యాప్తంగా భారత్ కు సంఘీభావం తెలిపినప్పటికీ, ఉగ్రవాద నిర్మూలన కోసం దేశవ్యాప్తంగా రాజకీయాలకతీతంగా ఐకమత్యంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైనదని, పాకిస్తాన్ సైన్యాధ్యక్షుడు ముందుగానే హెచ్చరించినప్పటికీ కేంద్రంలోని రక్షణ వ్యవస్థ విఘ్యా వ్యవస్థ నిర్లక్ష్యం వహించడం వల్ల సరైన భద్రత ఏర్పాటు చేయకపోవడం పట్ల అమాయక ప్రజలు ముష్కరుల తూటాలకు బలి కావడం జరిగింది, ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోడీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ ఉగ్రవాదులకు దీటైన సమాధానం చెప్పడానికి దేశంలోని ప్రతి పౌరుని రక్తం మరుగుతుందని, ఇప్పటికైనా ప్రపంచవ్యాప్తంగా తీవ్రవాదాన్ని శాశ్వతంగా నిర్మూలించడానికి భారత్ కు మద్దతు తెలియజేస్తున్న దేశాలు ముందుకు రాకపోతే భవిష్యత్తులో మరింత నష్టం చూడవలసి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా ఫ్రంట్ 4వ జిల్లా కమిటీ సమావేశం



**జమ్మికుంట, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలోని విస్ డమ్ కాలేజీలో శుక్రవారం రోజున కరీంనగర్ జిల్లా తెలంగాణ ప్రజా ఫ్రంట్ 4వ జిల్లా కమిటీ సమావేశాలు జరిగాయి. ఈ జిల్లా కమిటీ సమావేశంకు వచ్చిన రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం రాష్ట్ర కో కన్వీనర్ గొల్లూరు ప్రవీణ్ కుమార్ లు హాజరైనారు. రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం మాట్లాడుతూ ప్రజాస్వామ్య తెలంగాణ (టీపీఎఫ్) ప్రధాన లక్ష్యం అన్నారు. కరీంనగర్ జిల్లాలోని కనిజ సంపదను ఖరీదైన గుట్టల విధ్వంసం యదేచ్ఛగా జరుగుతుంది. ఇంత బహిరంగంగా జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం చాలా బాధాకరం అని అన్నారు ఈ విధంశాన్ని తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకొని ఆపివేయాలి ఇసుక క్వారీలను తక్షణమే ఆపివేయాలి. ఆపరేషన్ కు వ్యతిరేకంగా ఆదివాసీలపై జరుగుతున్న హత్యలను అమాయకులైన ఆదివాసులను హత్యలు చేయడం కేంద్ర రాష్ట్ర పారా మిల్ట్రీ డి.ఆర్.జి బలగాలను నిలిపివేయాలి తదితరులు లక్షలాది మిలిటరీ బలగాలను వెంటనే వెనక్కి రప్పించాలని బోగస్ ఎన్కౌంటర్ లను తక్షణమే ఆపివేయాలని భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాజ్యాంగాన్ని కాపాడాలని ఆదివాసుల హక్కుల మరణాన్ని వెంటనే ఆపేయాలని మావోయిస్టులతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి హాజరైన వివిధ ప్రజా సంఘాల నాయకులు తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి కొత్తూరు ఇంద్రసేన పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి గడ్డం సంజీవ్ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి పాపన్న గౌడ్ హాజరయ్యారు.ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా (టీ పి ఎఫ్) నూతన కమిటీని ఎన్నిక చేశారు. అధ్యక్షులుగా ఆరెల్లి మల్ల గౌడ్ ప్రధాన కార్యదర్శిగా ఆయిందాల అంజన్న ఉపాధ్యక్షులుగా అలుగువెల్లి మల్లారెడ్డి కార్యవర్గ సభ్యులు గా చేరాలు సహాయ కార్యదర్శి చుక్కల శ్రీనివాస్ దేవునూరి రవి లను ఎన్నుకున్నారు.

# ప్రయాణికుల బ్యాగులు దొంగిలిస్తున్న నిందితుడి అరెస్ట్




**కరీంనగర్, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):**
కరీంనగర్ బస్టాండ్‌లో ప్రయాణికుల లగేజీ బ్యాగుల నుండి చోరీలు చేస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుండి 150 గ్రాముల బంగారు ఆభరణాలు 10 లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నామని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. శుక్రవారం రోజున ఉదయం కమాన్ చౌరస్తా వద్ద, కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తమ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా ముఖానికి మాస్క్ ధరించి తిరుగుతున్న చిగురుమామిడి మండలం నవాబ్ పేట గ్రామానికి చెందిన కంది సంపత్ రెడ్డి (47), అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతను బస్టాండ్‌లో రద్దీగా ఉన్న బస్సుల్లో ప్రయాణిస్తూ, లగేజ్ స్టాండ్‌పై ఉన్న ప్రయాణికుల బ్యాగుల నుండి బంగారు నగలు, నగదును దొంగిలిస్తున్నట్లు అంగీకరించాడు. నిందితుడు గతంలో కూడా కరీంనగర్, అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్లలో అరెస్ట్ అయి జైలుకు వెళ్ళి వచ్చాడని పోలీసులు తెలిపారు.సంపత్ రెడ్డి ఇటీవల ఫిబ్రవరి 24న కరీంనగర్ బస్టాండ్‌లో ఒక మహిళా బ్యాగ్ నుండి 47 గ్రాముల బంగారం, ఏప్రిల్ 8న గోదావరిఖని నుండి సికింద్రాబాద్ వెళ్లే బస్సులో ఒక వృద్ధుడి బ్యాగ్ నుండి 13 లక్షల రూపాయలు, ఫిబ్రవరి 14న హైదరాబాద్ వెళ్లే బస్సులో ఒక మహిళా బ్యాగ్ నుండి 16.5 తులాల బంగారు ఆభరణాలు దొంగిలించి నట్లు ఒప్పుకున్నాడు. దొంగిలించిన సొత్తును దాచి ఉంచడానికి ప్రయత్నిస్తుండగా అతన్ని పట్టుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.పోలీసులు నిందితుడి నుండి స్వాధీనం చేసుకున్న నగదు, ఆభరణాలను సీజ్ చేసి, అతన్ని కోర్టులో హాజరు పరచనున్నామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీస్ కమీషనర్ తెలిపారు.

## రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించండి

**-కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):**
ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇల్లందకుంట లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందిని అడిగి కేంద్రానికి వచ్చిన ధాన్యం, సన్న రకాలు, కల్పిస్తున్న సౌకర్యాలు తెలుసుకున్నారు. అనంతరం ధాన్యంలో తేమశాతం స్వయంగా పరిశీలించారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. తహసీల్దార్ రాణి, కేంద్ర ఇన్చార్జి అశోక్ ఉన్నారు.

## చెట్లకు గులాబీ రంగు వేయడం పర్యావరణానికి ముప్పు

**-యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు పిర్యాదు**



**జమ్మికుంట, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):**
ఈ నెల 27న ఎలుకతుర్తి వద్ద నిర్వహించనున్న టిఆర్ఎస్ రజితోత్సవ సభకు రోడ్లకు ఇరువైపులా ఉన్న పచ్చని చెట్లకు గులాబీ రంగు పూసి పర్యావరణానికి ముప్పు తెస్తున్నారని వెంటనే గులాబీ రంగు వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు. సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాష్ట్ర సమితి ఎల్కతుర్తి సమావేశానికి ప్రచార నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామం నుండి చిన్నపాపయ్యపాలి గ్రామం వరకు అలాగే పరకాల క్రాస్ రోడ్ నుండి కందుగుల గ్రామం వరకు రహదారులకు ఇరువైపుల గల చెట్లకు టిఆర్ఎస్ పార్టీ గులాబీ రంగు ప్రచారం వేసి పర్యావరణానికి నష్టం కలిగించే విధంగా చేస్తున్నారని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పర్యావరణాన్ని పార్టీ సమావేశానికి వాడుకొని చెట్లకు అన్నిటికీ గులాబీ రంగు వేయడం జరిగిందని అ రంగులో ఉన్నటువంటి కెమికల్స్ వల్ల చెట్లు చనిపోయే ప్రమాదం ఉందని ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడినటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసువాలని యువజన కాంగ్రెస్ నాయకులు హుజూరాబాద్ ఎంపీడీవో కి పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఆ తరువాత టిఆర్ఎస్ పార్టీ చెట్లకి వేసిన గులాబీ రంగుని తొలగించి చెట్లకి తెల్ల సున్నం వేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్, నియోజికవర్గ కార్యదర్శి ఉమ్మడి సందీప్, హుజురాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్, ఇల్లంతకుంట మండల ఉపాధ్యక్షులు వాలసాని సుమన్, జమ్మికుంట బీసాడి వంశీ కృష్ణ పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ సదయ్యకు ఏఎస్ఐగా పదోన్నతి



**జమ్మికుంట, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సదయ్య కు ఏ ఎస్ ఐ గా పదోన్నతి లభించింది. శుక్రవారం కరీంనగర్ సీపీ గౌస్ చేతుల మీదుగా ఏ ఎస్ ఐ గా స్టార్ అలంకరించుకొని బాధ్యతలు స్వీకరించారు. 1989 లో పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా తన ప్రస్థానాన్ని ప్రారంభించి వివిధ పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ 2014 వ సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది తన సేవలను పోలీస్ శాఖకు అందించారు. తన ఉద్యోగ ప్రస్థానంలో ఎన్నో అవార్డులు రివార్డులు పొంది ఉన్నత అధికారుల ప్రశంసలు అందుకు న్నారు. హెడ్ కానిస్టేబుల్ గా రైల్వే శాఖలో 10 సంవత్సరాలు పనిచేసిన అనుభవం సదా నందం కు ఉన్నది. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ, పోలీసు శాఖలో ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో చేరడం జరిగిందని ఇప్పటివరకు ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేశానని తెలిపారు.



# ఉరుకులు పరుగులతోనే జీవితం

## ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునేదాకా.. కాలంతో పరుగులు

.మహేశ్వరం, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్): నేటితరం.. ఉరుకులు పరుగులతోనే జీవితాన్ని గడిపే స్తున్నది. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునేదాకా.. కాలంతో పరుగులు తీస్తున్నది. ఇంట్లో ఉన్నా, ఆఫీస్కు వెళ్లినా.. వారి పరిస్థితి ఆగమాగమే అవుతున్నది. చివరికి సరదాగా గడపాల్సిన విహారయాత్ర ల్లోనూ.. ప్రశాంతంగా ఉండలేకపోతున్నది. ఈ పరిస్థితికి ఓ కొత్త ట్రెండ్ పరిష్కారం చూపుతు న్నది. 'సాఫ్ట్ ట్రావెల్'.. విహారయాత్రలను అందంగా, ఆహ్లాదంగా మారుస్తున్నది. మొత్తం కష్టపడి.. వారాంతంలో ఒక వాట్రిప్ ప్లాన్ చేస్తారు. సరదాగా గడిపొద్దామని బయల్దేరి.. అంతటా హడావుడి పడుతుంటారు.

ప్రయాణం మొదలైనప్పటి నుంచి ముగిసేదాకా.. ప్రతి విషయంలోనూ ఆగమాగం అవుతుంటారు. మన సారా సందర్శించాల్సిన ప్రదేశంలో పట్టుమని పది నిమిషాలు కూడా ఉండలేరు. స్థానిక వంటకాల్ని ఆస్వాదించలేరు. ఫ్లయిట్ టైమ్ అవుతుందనో.. ట్రెయిన్ బయల్దేరుతుందనో కంగారు పడుతుంటారు. ఆగమేఘాల మీద తిరుగు ప్రయాణం అవుతారు. ఇలాంటి విహారయాత్రలు ఎన్ని చేసినా.. మనసుకు ఏమాత్రం ప్రశాంతంగా అనిపించదని అంటున్నారు. నిపుణులు. దీనికి పరిష్కారంగా.. 'సాఫ్ట్ ట్రావెల్' చేయాలని సూచిస్తున్నారు.

ఏంటీ 'సాఫ్ట్ ట్రావెల్'?

2025లో అత్యంత ఆసక్తికరమైన, అత్యంత ప్రశాంత సాఫ్ట్ గా గడిపొద్దాం!

'ట్రావెల్ ట్రెండ్'గా నిలుస్తున్నది.. సాఫ్ట్ ట్రావెల్!

పూర్తిగా అవగాహన ఏర్పడు తుంది. స్థానిక ఆహారాలనూ పరిపూర్ణంగా ఆస్వాదిం చొచ్చు. ఆ రోజు ఏం చేయాలో.. ఎక్కడెక్కడ తిర గాలో మీరే నిర్ణయించుకోవచ్చు. మీకు నచ్చినట్టుగా ఉండొచ్చు. ఇందులో మరో ముఖ్యమైన అంశం.. సాఫ్ట్ అడ్వెంచర్. సుదూర ప్రాంతాలకు హైకింగ్లు, ట్రెక్కింగ్ చేయడం. ఇందులోనూ థ్రిల్ ఉంటుంది. కాకుంటే.. కొంచెం నెమ్మదిగా, సాఫ్ట్! ఒక్కమాటలో చెప్పాలంటే.. సాఫ్ట్ ట్రావెల్ అంటే, ప్రయాణాన్ని మరింత సౌకర్యంగా, విశ్రాంతి తీసుకుంటున్నట్టుగానే ఆస్వాదించడం.మరెందుకు ఆలస్యం.. ఎలాగూ పిల్లలకు వేసవి సెల వులు వచ్చేశాయి. పెట్టేబేడా సర్దుకోండి. మీకు నచ్చిన.. మీరు మెచ్చిన పర్యాటక ప్రదేశాన్ని ఎంచు కోండి. వారం – పది రోజులు కాదు.. అధమపక్షం పక్షం రోజులైనా ప్రశాంతంగా గడిపిరండి.

ప్రపంచాన్ని మరింత ప్రశాంతంగా అన్వేషిం చడానికి ఈ ట్రెండ్ ఎంతో ఉపయోగపడుతున్నది.

.సమయం మించిపోతున్నదన్న బెంగ లేకుండా, ఎలాంటి తొందరపాటు పడకుండా.. ప్రశాంతంగా, హాయిగా ట్రిపు ఎంజాయ్ చేయడమే.. సాఫ్ట్ ట్రావెల్! ప్రస్తుతం టూర్ ప్లాన్ చేసుకునే ప్రతి ఐదుగు రిలో.. ఒకరి కంటే ఎక్కువమంది తగినంత విశ్రాంతినే కోరుకుంటున్నారు. మానసిక ఆరోగ్యం, తమను తాము తెలుసుకునేందుకు ఏదో ఒక ట్రిప్ వెళ్లాలని ప్లాన్ చేసుకుంటారు. ఇలాంటివారంతా ఇప్పుడు 'సాఫ్ట్ ట్రావెల్' వైపు మొగ్గుచూపుతున్నారు.

**ఎన్నో ప్రయోజనాలు**

.సాఫ్ట్ ట్రావెల్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో మానసిక ప్రశాంతతకే తొలి ప్రాధాన్యం. ఉదయం లేవడం.. ఆదరాబాదరాగా తినడం.. సైట్ సీయింగ్కు వెళ్లడం సాఫ్ట్ ట్రావెల్ లో ఉండదు. మీకు కావాల్సినంత సమయంపాటు పడుకోవచ్చు. ఇందులో భాగంగా ఒకే ప్రాంతంలో వారం, పది రోజులపాటు ఉంటారు. కాబట్టి, అక్కడి సంస్కృతి సంప్రదాయాల గురించి

# స్థూలకాయం కూడా జబ్బే

## దాంతో గుండెపోటుకు అవకాశం



**.న్యూఢిల్లీ, ఏప్రిల్ 25(ఆర్ఎన్ఎ):** స్థూలకాయుల్లోనే గుండెపోట్లు అధికమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీనిని గుర్తించి సరిదిద్దుకోవాలని సూచిస్తున్నారు. ముందుగా స్థూలకాయాన్ని వ్యాధిగా పరిగణించాలి. దీని ప్రభావం గుండెపై ఉంటుంది. గుండెపై కొవ్వు పేరుకుపోవడం వల్ల గుండె పనితీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. అటువంటి పరిస్థితిలో స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. అంతేకాదు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతారు. గుండె ఆరోగ్యం దెబ్బ తింటే శ్వాస వ్యవస్థ పాడై, శ్వాస పీల్చుకోవడంలో అనేక ఇబ్బందులు పడతారు. గుండె చుట్టూ కొవ్వు పేరుకుపోవడం వల్ల ధమనుల్లో ఇబ్బందులు ఏర్పడతాయి. స్థూలకాయం వలన శరీరం బరువు పెరగడంతో కీళ్ల నొప్పులతో ఇబ్బందులు పడతారు. బరువులు ఎత్తినప్పుడు కీళ్లలో నొప్పి మొదలవుతుంది. శరీర బరువు మరింత పెరిగితే, అప్పుడు కీళ్ళపై భారం పడుతోంది. కీళ్లు, పాదాల ఆరోగ్యం చెడిపోకుండా మొదటి నుంచి బరువు అదుపులో ఉంచుకోవాలి.శరీర కొవ్వును ఖచ్చితంగా కొలవడం చాలా కష్టం. బాడీ మాస్ ఇండెక్స (బి.ఎం.ఐ) ఆరోగ్యకరమైన బరువును నిర్ణయించడానికి ఒక ప్రసిద్ధమైన మార్గం. భారతదేశంలో బి.ఎం.ఐ 23 కంటే ఎక్కువ ఉంటే, అప్పుడు అధిక బరువుగా పరిగణిస్తారు. అయితే బి.ఎం.ఐ స్థాయి 30 కంటే ఎక్కువ ఉంటే అప్పుడు ఆ పరిస్థితిని ఊబ కాయం అంటారు. ఈ స్థూలకాయాన్ని తేలికగా తీసుకోవడం వల్ల అనేక వ్యాధులకు గురవుతారు. వివిధ వ్యాధుల బారినపడే ప్రమాదాన్ని పెంచుతుందని హెచ్చరిస్తారు. శరీరంలోని ముఖ్యమైన అవయవాలు కిడ్నీ, కాలేయంలో కొవ్వు పేరుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ఈ కొవ్వు ఒక రకమైన ఒత్తిడిని సృష్టిస్తుంది. ఈ కారణంగా కిడ్నీ, కాలేయం పని తీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ అవయవాలు సరిగా పనిచేయలేవు. కొవ్వు పట్టిన కాలేయానికి తగిన చికిత్స చేయకపోతే కాలేయం విఫలమై ప్రాణాంతక పరిస్థితికి దారి తీస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఊబకాయం ఉన్నవారిలో తక్కువ స్పెర్మ్ ఉత్పత్తి అవుతుంది. పెరిగిన శరీరం. చక్కెర అధికంగా ఉత్పత్తి చేస్తూ మధుమేహం ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అందుకే పిల్లల్ని సాధ్యమైనంతవరకు ఆటల వైపు దృష్టి మళ్లించాలి. పెద్దవాళ్లువ్యాయామం అలవాటు చేసుకోవాలి. ముఖ్యంగా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని సూచిస్తున్నారు. అప్పుడే శరీరం అదుపులో పెట్టుకోగలమని అన్నారు.

# వేసవిలో మూత్రం మంట రాకుండా...

**.మహేశ్వరం, ఏప్రిల్ 25 ( నినాదం న్యూస్):**హాలో జిందగీ. ఎండకాలం తరచూ వేడి చేయడం, దానివల్ల మూత్రం మంటగా రావడం, లేదా విరేచనాలు అవ్వడంలాంటివి చాలా మందిని ఇబ్బంది పెడుతుం టాయి. ఇలా జరగకుండా ఉండాలంటే మన ఆహారంలో ఎలాంటి మార్పులు చేసుకోవాలి. తెలియజేయగలరు.

.ధారణంగా మన శరీరం కాలానుగుణంగా కొన్ని మార్పులు చేసు సా కుంటూ ఉంటుంది. ఉదాహరణకు చలికాలంలో చర్మంలో పల కొవ్వుల్ని తయారుచేస్తుంది. అంటే చలిని తట్టుకు నేలా మనల్ని సంసిద్ధుల్ని చేయడం అన్నమాట. దీన్నే థర్మోరెగ్యులేషన్ అంటారు. ఈ శరీర ధర్మం వేసవిలోనూ పనిచేస్తుంది. బయట వేడిగా ఉంటుంది



కాబట్టి మన శరీరంలో క్రియలన్నీ సక్రమంగా జరిగేందుకు కొంత శాతం నీటిని అది నిల్వ చేసే ప్రయత్నం చేస్తుంటుంది. ఇంకా ఈ కాలంలో వేడి వల్ల చెమట రూపంలో కొంత నీరు బయటికి వెళు తూ ఉంటుంది. అలాంటి సమయంలో మనం నీరు ఎక్కువగా తీసుకోవాలి. కేవలం నీరు మాత్రమే అంటే ఎక్కువ తాగలేం కాబట్టి, శరీరాన్ని చల్లబరిచే ఆహారం తీసుకోవడమూ ముఖ్యం. ఆకుకూ రలు, పుచ్చకాయ, కమలా, దోసకాయ, కీర

.ఫుడ్ సైన్స్ లాంటి వాటితోపాటు కొబ్బరి నీళ్లు, నిమ్మ కాయ నీళ్లలాంటివి ఆహారంలో చేర్చుకో వాలి. విటమిన్ సి శరీరాన్ని చల్లబరుస్తుంది. అది ద్రవాలను పట్టి ఉంచుతుంది. అలాగే పుదీన నీళ్లు తీసుకుంటే అందులోని మెంథాల్ కూలింగ్ ఎఫెక్టు కలగజేస్తుంది. ఎండకాలంలో శరీరంలో నీటి స్థాయులు తగ్గిపోయి ఎలక్ట్రోలైట్ ఇంబ్యాలెన్స్ జరుగు తుంది. కొబ్బరి నీళ్లు వాటి స్థాయుల్ని సమతులీకరిస్తాయి. పంచ దార నీళ్లు కూడా ఇదే రీతిలో వేగంగా ఎలక్ట్రోలై ట్లను అందిస్తాయి. మజ్జిగ కూడా అంతే, నోరు ఎండిపోయినట్టు లేకుండా చేస్తుంది. దాహాన్ని తగ్గిస్తుంది. ఈ ఆహారాలన్నీ శరీర ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరిస్తాయి. సాధారణంగా ఎండకాలంలో శరీరం నీటిని దాచుకున్నప్పుడు మూత్రంలో నీటి శాతం తగ్గుతుంది. కిడ్నీల్లో ఫిల్టరై బయటికి వచ్చే వ్యర్థాల గాఢత పెరుగు తుంది. క్లోరైడ్, అమ్మోనియాలాంటివి అందులో ఉండటం వల్ల మూత్రానికి వెళ్లినప్పుడు అక్కడి చర్మం మంట వస్తుంది. కాబట్టి ఎండకాలంలో వేడి చేయ కుండా ఉండాలంటే నీటితోపాటు, నీటిశాతం ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకుంటే సరి!

–బిందు ఆధిరా చౌహాన్ న్యూట్రిషనిస్ట్

## రాత్రిళ్లు అరటి పండ్లు తింటే నిజంగానే నిద్ర ముంచుకొస్తుందా?

.అరటిపండ్లు తినడం వల్ల బాగా నిద్రపడుతుందని చాలా మంది భావిస్తారు. ఈ పద్ధతి నిజమని భావించి దీనిని అనుసరించే వారు కూడా చాలా మందే ఏన్నారు. ఈ పండులో పొటాషియం , మెగ్నీషియం, ట్రిప్టోఫాన్ వంటి పోషకాలు ఉన్నందున ఇది మంచి నిద్రను కలిగించడానికి సహాయపడుతుందని నమ్ముతారు.ఎందుకంటే ఈ పోషకాలు శరీరానికి విశ్రాంతినిచ్చి నిద్ర స్థాయిలను పెంచుతాయి. కానీ ఇది నిజమేనా? అరటిపండ్లు తినడం వల్ల నిజంగా బాగా నిద్రపడుతుందా? అనే సందేహం మాత్రం చాలా మందికి ఉంది. దీనిపై నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడిసిన్ నిర్వహించిన అధ్యయనంలో కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యా యి. అరటిపండ్లు నిద్ర పట్టడానికి ఎలా సహాయపడతాయి? ఈ పండులో ఉండే ట్రిప్టోఫాన్ శరీరంలో సెరోటోనిన్ను మెలటోనిన్గా మార్చి, మంచి నిద్రను పొందడంలో సహాయపడుతుందని.. అలాగే, పొటాషియం, మెగ్నీషి యం కండరాలను సడలించి ఒత్తిడిని తగ్గిస్తాయని పలువురి నమ్మకం.

## మార్కెట్

### మే 1 నుంచి ఏటీఎం విత్‌డ్రాలో నిబంధనలు మార్పు.. ఛార్జీలు ఎంత పెరగనున్నాయంటే



మీకు నుంచి నుండి పదే పదే డబ్బులు తీసుకునే అలవాటు ఉంటే, కొన్ని రోజుల్లోనే ఈ అలవాటును సరిదిద్దుకోవాల్సి ఉంటుంది. మే 1 నుండి ఏటీఎం నుండి డబ్బు తీసుకోవడం ఖరీదైనదిగా మారబోతోంది. ఏటీఎం ఇంటర్‌చేంజ్ ఫీజులను పెంచడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులకు అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. దీని కారణంగా ఏదైనా ఉపసంహరణ జరిగితే లేదా హెూమ్ బ్యాంక్ నెట్‌వర్క్ వెలుపల ఉన్న నుండి బ్యాలెన్స్ తనిఖీ చేస్తే అది మీకు మునుపటి కంటే కొంచెం ఎక్కువ ఖర్చు అవుతుంది. గతంలో మీరు మీ హెూమ్ బ్రాంచ్ బ్యాంకు ఏటీఎం నుండి కాకుండా వేరే బ్యాంకు ఏటీఎం నుండి డబ్బు తీసుకుంటే మీరు రూ. 17 చెల్లించాల్సి ఉండేది. ఇప్పుడు అది రూ. 19 అవుతుంది. ఇతర బ్యాంకు నుండి బ్యాలెన్స్ తనిఖీ చేయడానికి, గతంలో ఒకరు 6 రూపాయలు చెల్లించాల్సి ఉండేది. ఇప్పుడది 7 రూపాయలకు పెరగనుంది. లావాదేవీ రుసుము ఇతర బ్యాంకు ఏటీఎం నుండి మాత్రమే వసూలు చేయబడుతుంది. మీరు ఉచిత లావాదేవీ పరిమితిని దాటినప్పుడు మెట్రో నగరాల్లో, హెూమ్ బ్యాంక్ కాకుండా ఇతర బ్యాంకుల ఏటీఎంల నుండి ఉచిత లావాదేవీల పరిమితి 5 అయితే, మెట్రోయేతర నగరాల్లో ఉచిత లావాదేవీల పరిమితి 3.

నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పంపిన ఫీజులను పెంచే ప్రతిపాదనను రిజర్వ్ బ్యాంక్ ఆమోదించింది.బ్యాలెన్స్ విచారణ, మినీ స్టేట్‌మెంట్ మొదలైన సేవలకు, ఎస్బీఐ ఏటీఎంలలో ఎటువంటి ఛార్జీలు లేవు. అయితే మీరు ఇతర బ్యాంకుల ఏటీఎంలలో ఇలా చేస్తే, ప్రతి లావాదేవీకి మీకు రూ.10 ? చెల్లించాల్సి ఉంటుంది. మీ పొదుపు ఖాతాలో తగినంత నిధులు లేనందున మీ ఏటీఎం లావాదేవీ విఫలమైతే, ఇప్పటికే వర్తించే విధంగా జరిమానా రూ. 20 ?అలాగే ఉంటుంది.

# మీ జీమెయిల్‌పై హ్యాకర్ల దృష్టి




జీమెయిల్ లోని కొన్ని సాంకేతిక లోపాలను క్యాష్ చేసుకున్న సైబర్ నెరగాళ్లు దాడులకు పాల్పడినట్లు తాము గుర్తించినట్లు పేర్కొంది. గూగుల్ ఫోన్ కాల్స్, ఫాలో అప్ ఈ–మెయిల్స్ మీరు గుర్తించలేని విధంగా వారు ఏఐ సాయంతో పంపిస్తున్నారని, వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిషింగ్ లింక్ లపై క్లిక్ చేయొద్దని హెచ్చరించింది.జీమెయిల్ పై సైబర్ దాడిని గుర్తించిన గూగుల్ వెంటనే సెక్యూరిటీ అప్ డేట్ ను రిలీజ్ చేసింది. వెంటనే జీమెయిల్ యూజర్లు తమ పాస్ వర్డ్ లను వాడటం మానేయాలని సూచించింది. పాస్ వర్డ్ ఛేంజ్ చేసుకోవాలని సూచించింది.

**స్కామ్ ఏంటంటే..?**

కొన్ని ఆన్ లైన్ రిపోర్టుల ప్రకారం సైబర్ నేరగాళ్లు జీమెయిల్ అకౌంట్లను హ్యాక్ చేసి, పాస్ వర్డ్ లను, పాస్ వర్డ్ రికవరీ ఆప్షన్లను మార్చేస్తున్నారు. అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ డేంజరస్ లింక్ లపై క్లిక్ చేయొద్దని గూగుల్ హెచ్చరించింది. అయితే ఒకవేళ మీ పాస్ వర్డ్ మారిపోయినా.. రికవరీ ఫోన్ నంబర్ లేదా.. రికవరీ ఈ–మెయిల్ ద్వారా దానిని సెట్ అప్ చేయొచ్చని సూచించింది.

**ఎలా బయటపడిందంటే..**

ఈ సైబర్ దాడి ముందుగా ఈ డెవలపర్ పై జరిగింది. తన అకౌంట్ కు లీగల్ నోటీసు జారీ అయ్యిందని పేర్కొంటూ గూగుల్ నుంచి ఈ మెయిల్ వచ్చిందని, ఆ మెయల్ కింద నో రిప్లై అని కూడా రావడంతో అచ్చం ఈమెయిల్ అధికారిక మెయిల్ అనే ఆ డెవలపర్ అనుకున్నారు. అందుకే డీకేఐఎం(డోమైన్ కీస్ ఐడెంటిఫైడ్ మెయిల్) సిగ్నేచర్ కూడా ఉండటంతో ఆ వ్యక్తి అది జీమెయిల్ రెగ్యూలర్ సెక్యూరిటీ హెచ్చరిక అని నమ్మారు. నిజానికి హ్యాకర్లు గూగుల్ వ్యవస్థలోని ఓ టెక్నికల్ లోపాన్ని ఆసరాగా చేసుకొని అథంటికేషన్ కలిగిన మెయిల్ గా దానిని పంపారు. దీని ఉద్దేశం ఏమిటంటే యూజర్ల నుంచి లాగిన్ వివరాలను దొంగిలించడం.. ఆ తర్వాత వ్యక్తిగత డేటాను హ్యాక్ చేయడం.

**పాస్ కీ చాలా అవసరం..**

ప్రస్తుతం పాస్ వర్డ్ లు, ఎస్ఎంఎస్ ఆధారిత టూ ఫ్యాక్టర్ అథంటికేషన్ లను హ్యార్లు సులభంగా హ్యాక్ చేస్తున్నారు. వీటి సాయంతో వారు ఏ డివైజ్ నుంచైనా మీ అకౌంట్ కు లాగిన్ అవ్వచ్చు. అందుకే వినియోగదారులకు గూగుల్ పాస్ కీ ని సెట్ చేసుకోవాలని సూచిస్తోంది. వినియోగదారుల డివైజ్ లోనే ఫింగర్ ప్రింట్ లేదా పిన్ వంటివి సెట్ చేసుకోవడం ద్వారా పాస్ కీ పని చేసే విధంగా సెట్ చేసుకోవాలని చెబుతోంది.

**ఇలా చేస్తే సేఫ్..**

మీ జీమెయిల్ అకౌంట్ పాస్ కీ ని సెట్ చేసుకోవాలి.

ఎస్ఎంఎస్ లేకుండా.. డివైజ్ ఆధారిత వెరిఫికేషన్ ను ఉపయోగించకండి.

గూగుల్ ప్రాంప్ట్ ను వాడండి. ఇది చాలా సురక్షితం.. ఈజీగా యాక్సెస్ చేయొచ్చు.

మీ రికవరీ ఫోన్ నంబర్, ఈమెయిల్ ను జీమెయిల్ కు యాడ్ చేసుకోవాలి.

తరచూ ఫోన్ నంబర్, ఈమెయిల్ అప్ డేట్ చేస్తూ ఉండాలి.

అసంబద్ధమైన జీమెయిల్ లింక్ లను క్లిక్ చేయకూడదు.

## ఇంట్లో ఎంత బంగారం, నగదు ఉంచుకోవచ్చు.. నిబంధనలు ఏంటి..?

ఆదాయపు పన్ను శాఖ ఒకరి ఇల్లు లేదా కార్యాలయంపై దాడి చేసి పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలను స్వాధీనం చేసుకు న్నట్లు మీరు చాలాసార్లు వినే ఉంటారు. అలాంటి సందర్భాలలో కొన్నిసార్లు నగదు, నగలు స్వాధీనం చేసుకుంటారు. కొన్నిసార్లు ఆ వ్యక్తిని కూడా అరెస్టు చేస్తారు. ఇది ప్రజల మనస్సులలో అనేక ప్రశ్నలను లేవనెత్తుతుంది. ఇంట్లో అదన పు నగదు లేదా ఆభరణాలను ఉంచుకో వడం చట్టబద్ధంగా నేరమా? దీన్ని మనం ఇంట్లో ఉంచుకోగలిగితే, మనం ఎంత ఉంచుకోగలం? దాని గురించి తెలుసు కుందాం.

**ఇంట్లో నగదు ఉంచడానికి నియమాలు:**

మీడియా నివేదికల ప్రకారం, ఇంట్లో నగదు ఉంచుకోవడంపై ఆదాయపు పన్ను శాఖ ఎటువంటి పరిమితిని విధించలేదు. దీని అర్థం మీరు ఇంట్లో ఎంత నగదునైనా



ఉంచుకోవచ్చు. ముఖ్యమైన విషయం ఏమిటంటే అధిక మొత్తంలో డబ్బు ఉన్నట్లయితే దానికి సంబంధించిన ఆధారాలు ఉండాలి. దీన్ని మీ ఆదాయపు పన్ను రిటర్న్‌లో పేర్కొనాలి. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్లు 68 నుండి 69% వరకు మూలం లేని ఆదాయానికి సంబంధించిన నిబంధనలు ఉన్నాయి. మీరు నగదు మూలాన్ని వివరించలేక పోతే, దానిని మూలం లేని ఆదాయంగా పరిగణిస్తారు. దానిపై భారీ జరిమానా విధించవచ్చు. దీనిపై దాదాపు 78 శాతం పన్ను విధించే అవకాశం ఉంటుంది.

ఇంట్లో ఎంత బంగారం ఉంచుకోవచ్చు!

భారతదేశంలో ఆదాయపు పన్ను నిబంధ నల ప్రకారం.. ఇంట్లో బంగారాన్ని ఉంచు కోవడానికి ఒక పరిమితిని నిర్ణయించారు. దీని ప్రకారం, ఇంట్లో పురుషులు, మహి ళలకు ఈ పరిమితి భిన్నంగా ఉంటుంది. (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్) నిబంధనల ప్రకారం.. మీరు ఇంట్లో కొంత మొత్తంలో బంగారాన్ని మాత్రమే ఉంచుకోవచ్చు. మీరు నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ బంగారాన్ని ఉంచుకుంటే మీరు దానికి రుజువును అందించాలి. బంగారం కొనుగోలుకు సంబంధించిన రసీదులు మొదలైనవి కూడా మీ వద్ద ఉండాలి.

**మహిళలు ఎంత బంగారం ఉంచుకోవచ్చు?**

ఆదాయపు పన్ను చట్టం ప్రకారం.. వివాహిత మహిళలు ఇంట్లో 500 గ్రాముల వరకు బంగారం ఉంచుకోవచ్చు. పెళ్లికాని మహిళలకు బంగారం ఉంచుకునే పరిమితిని 250 గ్రాములుగా నిర్ణయించారు. అయితే పురుషులు 100 గ్రాముల బంగారాన్ని మాత్రమే ఉంచుకోవడానికి అనుమతి ఉంది.

# పోర్టబుల్ ఏసీలొచ్చేశాయ్..



వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కొద్దీ, ఇంటిని చల్లగా ఉంచడానికి సమర్థవంతమైన ఎయిర్ కండిషనర్ అవసరం ఎంతో కీలకం. అమెజాన్‌లో అందుబాటులో ఉన్న పోర్టబుల్ ఎయిర్ కండిషనర్లు అద్భుతమైన డీల్స్‌తో వస్తున్నాయి, ఇవి వివిధ అవసరాలు, తక్కువ బడ్జెట్‌లకు సరిపోతాయి. అమెజాన్‌లో అందుబాటులో ఉన్న బెస్ట్ పోర్టబుల్ ఏసీలను, వాటి ఫీచర్‌లు, ధరలు, డిస్కౌంట్ ఆఫర్‌ల గురించి తెలుసుకుందాం. ఈ డీల్స్ వేసవి సీజన్‌లో చల్లని వాతావరణాన్ని అందించడానికి రూపొందించబడ్డాయి, తక్కువ ధరల్లో

1. బ్లూ స్టార్ 1 టన్ పోర్టబుల్ ఏసీ

ఈ బ్లూ స్టార్ 1 టన్ పోర్టబుల్ ఏసీ 100% కాపర్ కాండెన్సర్‌తో వస్తుంది, ఇది మన్నిక సమర్థవంతమైన కూలింగ్‌ను నిర్ధారిస్తుంది. ఇందులో యాంటీ–బాక్టీరియల్ సిల్వర్ కోటింగ్, కంఫర్ట్ స్లీప్ మోడ్, ఆటో–కూల్, ఫ్యాన్, డ్రై మోడ్‌లు ఉన్నాయి. రిమోట్ కంట్రోల్ ఆపరేషన్ వినియోగదారు సౌలభ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ ఏసీ చిన్న నుండి మధ్యస్థ పరిమాణ గదులకు (100–150 చదరపు అడుగులు) అనువైనది.

ధర, ఆఫర్: సాధారణంగా రూ. 42,000 ధర వద్ద అందుబాటులో ఉండే ఈ ఏసీ, అమెజాన్ సమ్మర్ సేల్‌లో రూ. 39,000కి లభిస్తుంది, ఇందులో బ్యాంక్ ఆఫర్‌లు నో–కాస్ట్ ఆప్షన్‌లు ఉన్నాయి.

ప్రయోజనాలు: ఇది తక్కువ విద్యుత్ వినియోగం, సులభమైన రవాణా, మరియు గాలి నాణ్యతను మెరుగుపరిచే ఫీచర్‌లతో వస్తుంది.

2. క్రూయిస్ 1 టన్ పోర్టబుల్ ఏసీ

క్రూయిస్ 1 టన్ పోర్టబుల్ ఏసీ 4–ఇన్–1 ఫంక్షనాలిటీని అందిస్తుంది–ఏసీ, డీహ్యూమిడిఫైయర్, ఎయిర్ ప్యూరిఫైయర్, మరియు ఫ్యాన్. ఇది 100% కాపర్ కాండెన్సర్, ఫిల్టర్, మరియు నాలుగు కాస్టర్ వీల్స్‌తో సులభంగా రవాణా చేయబడుతుంది. ఇది నిశ్శబ్ద ఆపరేషన్‌తో 350 చదరపు అడుగుల వరకు గదులను చల్లబరుస్తుంది.

ధర, ఆఫర్: ఈ ఏసీ రూ. 35,000 నుండి రూ. 32,000కి డిస్కౌంట్‌తో లభిస్తుంది, ఇందులో రూ. 1,500 వరకు బ్యాంక్ డిస్కౌంట్ మరియు ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లు ఉన్నాయి.

ప్రయోజనాలు: బహుముఖ ఫంక్షనాలిటీ, నిశ్శబ్ద ఆపరేషన్, మరియు సులభ స్థాపన దీనిని చిన్న గదులకు లేదా కిరాయి ఇళ్లకు అనువైన ఎంపికగా చేస్తాయి.

3. లాయిడ్ 1.5 టన్ పోర్టబుల్ ఏసీ

లాయిడ్ 1.5 టన్ పోర్టబుల్ ఏసీ అధిక కూలింగ్ కెపాసిటీతో (450 చదరపు అడుగుల వరకు) మరియు ఇన్వర్టర్ కంప్రెసర్‌తో వస్తుంది, ఇది విద్యుత్ ఆదా చేస్తుంది. ఇందులో స్మార్ట్, వాయిస్ కంట్రోల్, మరియు డ్యూయల్ ఫిల్ట్రేషన్( 2.5 ఫిల్టర్) ఉన్నాయి. ఇది 52 వరకు వేడిలో కూడా సమర్థవంతంగా పనిచేస్తుంది.

**ధర, ఆఫర్:** సాధారణ ధర రూ. 48,000 నుండి సేల్‌లో రూ. 44,000కి తగ్గించబడింది, రూ. 2,000 బ్యాంక్ డిస్కౌంట్ మరియు నో–కాస్ట్ ఆప్షన్‌తో.

**ప్రయోజనాలు:** ఇది పెద్ద గదులకు అనుకూలం, స్మార్ట్ ఫీచర్‌లతో వస్తుంది, వేడి వాతావరణంలో అద్భుతమైన పనితీరును అందిస్తుంది.

**పోర్టబుల్ ఏసీల వల్ల ప్రయోజనాలు**

పోర్టబుల్ ఏసీలు సాంప్రదాయ స్ప్లిట్ లేదా విండో ఏసీలతో పోలిస్తే అనేక ప్రయోజనాలను అందిస్తాయి. అవి సులభంగా రవాణా చేయబడతాయి, ఇన్‌స్టాలేషన్‌కు గోడలు డ్రిల్ చేయాల్సిన అవసరం లేదు, కిరాయి ఇళ్లు లేదా చిన్న స్థలాలకు అనువైనవి. అమెజాన్‌లో అందుబాటులో ఉన్న ఈ ఏసీలు డీహ్యూమిడిఫైయర్, ఎయిర్ ప్యూరిఫైయర్, ఫ్యాన్ వంటి అదనపు ఫీచర్‌లతో వస్తాయి, ఇవి మల్టిపుల్ వినియోగాన్ని అందిస్తాయి.

# శాంతి భద్రతల పరిరక్షణకే కార్డన్ సెర్చ్

- సీఐ దేవేందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు

**చెన్నూర్ ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** శాంతి భద్రతల పరిరక్షణ, గ్రామంలో ప్రశాంత వాతావరణం కోసం కార్డెన్ సర్చ్ నిర్వహించామని చెన్నూరు సిఐ దేవేందర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చెన్నూర్ మండలం లంబడిపల్లి గ్రామం లో పోలీసుల కార్డన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఇట్టి సోదాల్లో భాగంగా బెల్లం పానకం ధ్వంసం చేసి, గుడుంబా, బెల్లం స్వాధీనం చేసుకొన్నారు. సరైన ధ్రువపత్రాలు లేని 50 బైకులు సీజ్ చేయడం జరిగింది అనంతరం సిఐ దేవేందర్ రావు మాట్లాడుతూ యువత ఆన్లైన్ మోసాలకు ఆన్లైన్ గేమ్స్ మరియు మత్తు పదర్థాలకు దూరంగా ఉండాలని సూచించారు అపరిచిత వ్యక్తులు



కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.ఈ



కాటన్ సెర్చ్ లో సీఐ దేవేందర్ రావు ఎస్ ఐ లు సుబ్బారావు,

## ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెత్తుల రాజేం ద్రపాణి పేర్కొన్నారు శుక్రవారం సిసిసి లోని లిటిల్ రోబోస్ స్కూలు నందు పాఠశాలల కరస్పాండెంట్‌లు దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహాల్గాం దాడిలో పలువురు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. దాడికి పాల్పడిన వారినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు ఉపేందర్, అంబల రాజ్ కుమార్, సత్యనారాయణ, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెత్తుల రాజేంద్ర పాణి పేర్కొన్నారు శుక్రవారం సిసిసి లోని లిటిల్ రోబోస్ స్కూలు నందు పాఠశాలల కరస్పాండెంట్ లు దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహాల్గాం దాడిలో పలువురు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. దాడికి పాల్పడిన వారినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు ఉపేందర్, అంబల రాజ్ కుమార్, సత్యనారాయణ, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ వాకర్స్ ఔదార్యం

- బత్తిని మహేష్ కుటుంబానికి 25వేలు అందజేత



**సుల్తానాబాద్, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన క్యాన్సర్ బాధితుడు బత్తిని మహేష్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా, నిరుపేద కుటుంబం కాగా బత్తి ని మహేష్ కుటుంబం బజారున పడకూడదన్నల క్ష్యంతో సుల్తానాబాద్ వాకర్స్ తమ ఔదార్యాన్ని చాటి చెప్పి, బత్తిని మహేష్ కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయంగా 25 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ బాండునుశుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్, వాకర్ అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి మంద శ్రీనివాస్ గౌడ్,కొమురవెల్లి భాస్కర్, చొప్పరి సుమన్, రిటైర్డ్ హెచ్ఎం రాజేంద్ర ప్రసాద్, మల్లేశం, ఉల్లంగుల శ్రీని వాస్, కొలిపాక రవీందర్, కందు నూరి కుమార్, కామని వెంకటేష్, నిట్టూరి శ్రీనివాస్, రామకృష్ణ, వేణు, ఎలిగేటి రమేష్, స్వా మి, జాన్వి, పరుశరాములు, దూడం లింగమూర్తి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నంది మేడారంలో మలేరియాపై అవగాహన ర్యాలీ




**ధర్మారం ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా నేడు నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అవగాహన ర్యాలీ డాక్టర్ సుస్మిత , అనుదీప్,ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎవరికైనా చలితో రోజు విడిచి రోజు జ్వర లక్షణాలు ఉన్నట్లయితే, అలాగే వికారం వాంతులు విరోచనాలు విపరీతమైన అలసట కీళ్ల నొప్పులు తలనొప్పి మొదలగు లక్షణాలు ఈ వ్యాధి సోకిన వారికి ఉంటాయని తెలిపారు. దీనికి నివారణ లో భాగంగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిలువలను ఉంచకూడదని ఈ సందర్భంగా వారు ప్రజలకు వివరించారు ఈ కార్య క్రమంలో డాక్టర్ అనుదీప్ సుస్మిత , నరసింహారెడ్డి,దామోదర్, రమేష్ మల్లేశం, సంధ్య వారి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## ధర్మారం బంద్‌కు పిలుపునిచ్చిన హిందూ ఐక్యవేదిక

**ధర్మారం ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** జమ్మూ కాశ్మీర్ పాల్గావ్ ప్రాంతంలో జరిగిన నర మేదానికి నిరసనగా శనివారం రోజు ధర్మారం పట్టణ బందుకు హిందూ ఐక్యవేదిక పిలుపునిచ్చారు ఈ బందు కు వర్తక వాణిజ్య వారు సహకరించాలని ఈ సందర్భంగా ఐక్యవేదిక సంఘం సభ్యులు కోరారు.

## నేరాల నియంత్రణకే కార్టెన్ సర్చ్ : సీఐ రమేష్



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 25(నినాదం న్యూస్) :** నేరాల నియంత్రణకే కార్టన్ సెర్చ్ చేపడుతున్నామని జైనూర్ సీఐ రమేష్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు, ఏఎస్పి చిత్త రంజన్ ఆదేశాల మేరకు సిర్పూర్- (యు) మండలం లోని సేవదాస్ నగర్ గ్రామంలో కార్టెన్ సెర్చ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ మాట్లాడుతూ.. సిర్పూర్ (యు) మండలం లోని సేవదాస్ నగర్ గ్రామంలో ఇంటింటికి తనిఖీలు చేపట్టగా, సరైన ధ్రువపత్రాలు లేని 06 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. 8 లీటర్ల గుడుంబా లభించిందన్నారు. నలుగురు గుడుంబా తీసి, అమ్మే వ్యక్తుల పైన కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా తనిఖీలు నిర్వహించి, నేరాల నియంత్రణకు కృషి చేయనున్నట్లు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం తరపున పోలీస్ లు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో ఏ సమస్య వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు. 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. అనంతరం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్డెన్ సెర్చ్ లో సీఐ రమేష్, ఎస్ఐలు రామకృష్ణ, రవీందర్, గంగన్న, 10 మంది తెలంగాణా స్టేట్ స్పెషల్ పోలీస్ సిబ్బంది, 12 మంది సివిల్ పోలీస్ సిబ్బంది, ఇద్దరు మహిళా పోలీస్ సిబ్బంది తనిఖీలలో పాల్గొన్నారు.

## కాశ్మీర్‌లో ఉగ్రవాద ఘటనను నిరసిస్తూ
## చెన్నూర్ పట్టణం ముస్లిం మైనారిటీల నిరసన

**చెన్నూర్ ఏప్రిల్ 25(నినాదం న్యూస్) :** కశ్మీర్ పహల్గాం బైసారాన్ మైదానంలో అమాయక పర్యాటకులను దారుణంగా చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని చెన్నూరు ముస్లిం మైనారిటీ లా ఆధ్వర్యంలో నిరాసన తెలిపి ఐబీ వద్ద మౌనం పాటించిన ముస్లిం సోదరులు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం లో పచ్చటి మైదానంలో అహల్లాదము కోసం వెళ్లిన పర్యాటకుల పై మంగళవారం రోజున ఉగ్రవాదులు పాసవికంగా కాల్పులు జరపడంతో పాటు అమాయక ప్రజలను దారుణంగా చంపడం ఉగ్రవాదుల పైశాసికానికి నిదర్శమని చెన్నూర్ ముస్లిం మైనారిటీ కమిటీ ఆవేదన వ్యక్తం చేసారు, అమరులకు సంఘీభావంగా శుక్రవారం మధ్యాహ్నం చెన్నూర్ పట్టణ కేంద్రం లోని ఐబి వద్ద నిరాసన నిర్వహించారు, ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు, ఇది మానవాళి పై జరిగిన దాడి అని ఇలాంటి దాడులు కేవలం రాక్షసులే చేయగలరని దాడి చేసిన వారి పట్ల కేంద్ర ప్రభుత్వం శిక్ష కఠినాతి కఠినంగా పడే విధంగా




ఉండాలని ముస్లిం మైనారిటీలు కోరారు. చనిపోయిన మృతులకు సంతాపం తెలియజేస్తు వారి కుటుంబ సభ్యులకు సానుభూతి. తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ పట్టణ ముస్లిం మైనారిటీ సోదరులందరూ పాల్గొన్నారు

## అనర్హులకు ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించారని రాస్తారోకో

- డబ్బులు ఇచ్చిన వారికి జాబితాలో పేర్లు ఎల్లక్క పేట గ్రామస్తులు ఆందోళన

**చెన్నూరు, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రవేశపెట్టింది అందులో భాగంగా జాబితాలో అర్హుల పేర్లు కనిపించకపోవడంతో గందరగోల పరిస్థితులు నెలకొంటున్నాయి. తాజాగా చెన్నూర్ మండలంలోని ఏళ్ళక్క పేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలో తమ పేర్లు రాలేదని వార్డు ప్రజలు శుక్రవారం మంచిర్యాల చెన్నూర్ ప్రధాన రహదారి పై బైటాయించి రాస్తారోకో చేపట్టారు ప్రజలు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలో అర్హులకు కాకుండా అనర్హుల పేర్లు ఎలా వచ్చాయని,కమిటీ సభ్యులు డబ్బులు దండుకొని వారు చెప్పిన వారికే అధికారులు ఎంపిక చేశారని వార్డు ప్రజల ఆగ్రహం వ్యక్తం చేశారు అధికారులను అడిగితే మీ ఇష్టం వచ్చింది చేసుకోండి.. మేము మాత్రం ఎంపిక ప్రక్రియ మాత్రం ఆపడం కుదరదని అధికారులు అంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేసిన గ్రామస్తులు నియోజకవర్గ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో



అవకతవకలు జరుగకుండా పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని చెప్పినా ఇలా చేయడం ఏంటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు అధికారులు తిరిగి మళ్ళీ రీ సర్వే చేసి అసలైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయించాలని రోడ్డుపై కూర్చొని ధర్నా చేశారు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న చెన్నూర్ పట్టణ సీఐ దేవేందర్ రావు ఎస్ ఐ సుబ్బారావు గ్రామస్తులకు సర్ది చెప్పి అర్హులకు న్యాయం జరిగేలా చూస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించిన గ్రామస్తులు

## ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ

- ప్రారంబించిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి

**పెద్దపల్లి ఏప్రిల్ 25 (నినాదం):** పెద్దపల్లి జిల్లా యందు ప్రపంచ మలేరియా దినోత్సవములో బాగంగా మలేరియా అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని డాక్టర్ జి.అన్నా ప్రసన్న కుమారి.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి,పెద్దపల్లి ఈ కార్యక్రమమును ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా ఆసుపత్రి నుండి అయ్యప్ప టెంపుల్ కూడలిలో మానవహారం నిర్వహించి మలేరియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి నినాదాలు ర్యాలీ కొనసాగించారు. ఈ సంధర్భంగా డాక్టర్ జి.అన్నా ప్రసన్న కుమారి,జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ, 2030 వరకు మలేరియాను నిర్మూలించాలని,ప్రభుత్వం లక్ష్యం, కావున వివిధ ప్రభుత్వ శాఖలను ప్రజలను భాగసామ్యం చేస్తూ వివిధ కార్యాక్రమముల ద్వారా ప్రజలలో మలేరియా వ్యాధిని అరికట్టుటకు,దోమల నిర్మూలనకు అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమమును ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు.ఆరోగ్య సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది,గ్రామ పంచాయితి సిబ్బంది సమిష్టిగా ప్రజలు ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో డ్రైడే పాటించునట్లు చేయాలి అని అన్నారు.దోమలు గుడ్లు పెట్టకుండ ఇంటి పరిసరాలలో నీరు నిల్వకుండా చూడాలని,నీటి పాత్రలు,ట్యాంక్ లను మూసి వుంచాలి అని అన్నారు. వ్యక్తిగతంగా కూడా దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పగిలిన డ్రమ్ములు, కొబ్బరి చిప్పలు,సీసాలు,



కూలర్లలో నీరు నిల్వ వున్న దోమలు గ్రుడ్లు పెట్టును. కావున వాటిని తొలగించాలని అన్నారు.చలితో కూడిన జ్వరము వచ్చిన యెడల దగ్గరలోనున్న ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,సబ్ సెంటర్ లలో రక్త పరీక్ష చేయించుకోవాలని ప్రజలను కోరారు. డా.బి. శ్రీరాములు,ప్రోగ్రాం అధికారి, డా.వి. వాణిశ్రీ, ప్రోగ్రాం అధికారి,డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి, డాక్టర్ బి. కిరణ్ కుమార్,ప్రోగ్రాం అధికారి,శ్రీ కె.ఉమామ హేశ్వర్, సి.హెచ్.ఒ.శ్రీ.కె. రమేష్, డి.పి.ఎమ్.ఒ., శ్రీ.టి. రాజేశం, యం.పి. హెచ్.ఇ.ఒ.శ్రీ పి.రవీందర్, శ్రీ బి. అంజ య్య, సబ్ యూనిట్ అధికారులు, శ్రీ సి.హెచ్.శ్రీనివాస్, ఆరోగ్య పర్యవేక్ష కులు,రాఘవాపూర్ రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య పర్యవేక్షకులు,యం.పి.హెచ్.ఎ,ఫిమేల్,మేల్,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా పరిధి ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా

- జైపూర్ తహసీల్దార్ వనజా రెడ్డి

**చెన్నూర్ ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీని ఉద్యోగులు కలిసి జిల్లా ఛైర్మెన్ గా గడియారం శ్రీహరి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జైపూర్ తాసిల్దార్ వనజ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తాసిల్దార్ వనజా రెడ్డిని సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వనజ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ సెక్రటరీ జనరల్ గా ఎంపిక కావడం పై హర్షం వ్యక్తం చేశారు.జిల్లా కేంద్రంలోని ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ముందుంటానని పేర్కొన్నారు.టి.జెఏసి పక్షాన రాష్ట్ర సంఘం



పిలుపుమేరకు అన్ని కార్యక్రమాలని దిగ్విజయం చేయడానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తన మీద నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించిన జిల్లా కేంద్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## పర్యాటకులపై ఉగ్ర దాడి అమానుష చర్య

- వాకార్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్



**మంథని ఏప్రిల్ 25( నినాదం న్యూస్):** కశ్మీర్ లోని పహల్గాం దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అమాయక పర్యాటకులను టెర్రరిస్టులు కాల్చి చంపిన ఘటన అత్యంత హేయమైన చర్య అని వాకార్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్ అన్నారు. శుక్రవారం మంథని ప్రభుత్వ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పహల్గాం దుర్ఘటనలో మృతులైన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 28 మంది అమాయక ప్రజలను పొట్టన పెట్టుకున్నారన్నారు. అతిక్రూరమైన ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో వాకార్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాంపెల్లి రమేష్, గౌరవ అధ్యక్షులు కొమురోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఇసంపల్లి కొమురయ్య, వేల్పుల గట్టయ్య, సహాయ కార్యదర్శులు కుక్కడపు రామ్మూర్తి, కోశాధికారి చిలువేరి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంధం ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సహాయ కార్యదర్శి చిట్టిమల్ల సంతోష్, విష్ణు భక్తుల రఘు, తాటి సమ్మయ్య గౌడ్, సాంస్కృతిక కార్యదర్శి లక్కాకుల నాగరాజు, గౌరవ సలహాదారు కర్రు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, ఎం ఎస్ రెడ్డి, ఎక్కేటి మల్లారెడ్డి, జర్నలిస్ట్ లు పోతరాజు సమ్మయ్య, బర్ల సంపత్, రాజిరెడ్డి హరీష్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు రావుల తిరుమల్ తో పాటు ఓపెన్ జిమ్ అసోసియేషన్ అధ్యక్షులు కూర కోటేష్ సభ్యులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్దికోసం ఆరోపణలు చేస్తే సహించం

- మాల నాయకులపై కొండ రవీందర్ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం




**మంథని ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** మంథని మాల మహానాడు ఐక్యవేదిక నాయకులపై బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు కొండా రవీందర్ మాట్లాడిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని మాల ఐక్యవేదిక నాయకులు అన్నారు. శుక్రవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాల ఐక్యవేదిక నాయకులు ఆర్ల నాగరాజు, నూకల కమల్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు కొండా రవీందర్ తన రాజకీయ లబ్ది కోసం మాల సంఘాల నాయకులను కించపరిచే విధంగా మాట్లాడారని మాల సంఘం వర్గీకరణ లో రిజర్వేషన్ల హక్కుల సాధన కోసం పోరాటం చేస్తుందని ఏయొక్క రాజకీయ పార్టీ నాయకుల మెప్పు కోసం పనిచేయడం లేదని వారన్నారు ఎంపీ వంశీకృష్ణ గెలుపు కోసం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలు తిరిగి ప్రచారం చేసి వంశీకృష్ణ గెలుపు బాధ్యతలను తన భుజాలపై వేసుకొని మంచి మెజార్టీతోని గెలిపించడం జరిగిందని వారన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఎంపీ వంశీకృష్ణ ఫ్లెక్సీలు చింపేశారని దుష్ప్రచారం చేస్తున్న కొండ రవీందర్ బీఆర్ఎస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఆరోపణలు చేయడం సరికాదని ఏమైనా సమస్యలు ఉంటే కాంగ్రెస్ పార్టీ వారు చూసుకుంటారని పార్టీలకు మాల సంఘానికి ముడిపెట్టి సొంత రాజకీయాల ప్రయోజనాల కోసం మాల సామాజిక వర్గానికి చెందిన నీవు బహుజన నాయకుడను అని చెప్పుకోవడం సిగ్గుచేటని వారన్నారు. గతంలో రేవెల్లి రాజబాబు చనిపోతే సంఘీభావం తెలియజేయకపోవడంతో పాటు తనను హత్య చేసిన వారికి వత్తాసు పలుకుతూ వ్యతిరేకంగా ధర్నాలో పాల్గొనడం సిగ్గుచేటని అన్నారు. ఇకపై మాల సంఘం నాయకులపై అనుచిత వాక్యలు చేయడం మానుకోవాలని వారు హితవు పలికారు.ఈ సమావేశంలో మాల ఐక్యవేదిక నాయకులు జంజర్ల రాజు, ఎరుకల రమేష్, ఆర్ల నారాయణ, జంజర్ల శ్రీనివాస్, దీకొండ లక్ష్మణ్, ఎరుకల సురేష్, చంద్రు రాజమల్లు పాల్గొన్నారు.

## కోర్టులో విచారణలో డ్రైవర్‌కి జైలు శిక్ష



**చెన్నూర్ ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ కి కోర్టులో జైలు శిక్ష పడినట్లు శుక్రవారం జైపూర్ ఎస్సై శ్రీధర్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం. 2019 మంచిర్యాల నుండి చెన్నూర్ వైపు వెళ్త న్న ఆర్టీసి బస్సు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఏరియాలో బస్సు ని నడుపుతున్న జాడి ప్రేమ్ సాగర్ బస్సు నీ అతివేగంగా ,అజాగ్రత్తగా నడిపి ఎడమ వైపు నుంచి వెళ్తున్న బస్సును కుడి వైపుకు, రాంగ్ రూట్ లోకి వెళ్లి అక్కడ నిర్మిస్తున్న కల్వర్టుని ఢీకొట్టిం దన్నారు. అందులో ప్రయాణిస్తున్న చాలామందికి తీవ్ర గాయాలు అవడంతో పాటు ఒకరు మరణించారన్నారు.చెన్నూరు కి చెందిన ఫతే మొహమ్మద్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుదారునిగా దరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్సై విజేందర్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ యొక్క కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంది రవీందర్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడంతో,న్యాయమూర్తి రవి కేసు విచారణ జరిపగా నేరం రుజువు కావడంతో నేరస్తునికి రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించినట్లు జైపూర్ ఎస్సై శ్రీధర్ వివరాలు వెల్లడించారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

- మంథని సింగిల్ విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని మంథని సింగిల్ విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని అధ్వర్యంలో మండలంలోని పోతారం, మల్లెపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం సింగిల్ విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు అరుగాలం శ్రమించి పండించిన పంటను దళారులకు విక్రయించరాదని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి గ్రేడ్ ఏ కు రూ.2320, సాధారణ రకానికి 2300మద్దతు ధర పొందాలని సూచించారు. ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో సహకార సంఘం ద్వారా 35 కేంద్రాలను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు దాసరి లక్ష్మి-మొండయ్య, ఉడుత మాధవి పర్వతాల్ యాదవ్, దేవళ్ల విజయ్ కుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ పెండ్లి రమ-సురేష్ రెడ్డి, నాయకులు జాగిరి సదానందం, ఎరుకల మధు, ఎడ్ల ప్రమీల, తాళ్ళపల్లి సత్యనారాయణ, పాల్గొన్నారు.

# వేసవి విజ్ఞాన శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

• **కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** వేసవి విజ్ఞాన శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ, మంచిర్యాల ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య గారి పర్యవేక్షణలో, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు అధ్యక్షతన జిల్లా సైన్స్ కేంద్రంలో ఏర్పాటుచేసిన సైన్స్ సమ్మర్ క్యాంప్ 2025లో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గారు మాట్లాడుతూ నిత్య జీవితంలో మన చుట్టూ జరుగుతున్న సంఘటనలకు సైన్స్ కారణాలు తెలియజేస్తూ, విద్యార్థులకు పలు ప్రశ్నలను సంధించారు. ఆ ప్రశ్నలకు సమాధానాలకై వారితో సుదీర్ఘంగా చర్చించారు. నిశితంగా గమనించాలని, పరిశీలించాలని వాటి వెనుక ఉన్న సూత్రాలను అర్థం చేసుకోవాలని తెలియజేశారు. అనేక మంది అనేక వస్తువులను వాడడం తెలుసు. కానీ వాటి వెనుక ఉన్న సైన్స్ సూత్రాలు తెలియకుండానే వాటిని వాడుతున్నారని, ఆ సూత్రాలను తెలుసుకోవడం కోసం ఈ సమ్మర్ క్యాంప్ ఎంతో ఉపయోగకరమని అన్నారు. పాఠ్య పుస్తకాలలో పాఠ్యాంశాల వారీగా నేర్చుకుంటారు. కానీ ఇక్కడ మీకు మెదడులో తలెత్తే ప్రతి సమస్యకు పరిష్కారం తెలిసేలా ప్రతి విద్యార్థి ఆలోచన శక్తిని పెంపొందించుకునేలా ఈ సైన్స్ సమ్మర్ క్యాంపు ను వినియోగించుకోవాలని సూచిం చారు. వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించడం అభినందనీయం అని తెలియజేశారు. వేసవి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా సమ్మర్ క్యాంపుకు వచ్చే విద్యార్థులు ప్రయాణ సమయంలో జాగ్రత్త తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గారు వినూత్నంగా సైన్స్ సమ్మర్ క్యాంపును రసాయనిక చర్యలతో ప్రారంభించారు. ఆ తర్వాత జిల్లా సైన్స్ అధికారి మధుబాబు సమ్మర్ క్యాంప్ విధివిధానాలు తెలియజేసి, మొత్తం 186 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వారిలో 120 మందికి ఈ అవకాశాన్ని కల్పించామని తెలియజేశారు.

# భూభారతి నూతన చట్టంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలి

• **వెంకటేష్ ధోత్రే, జిల్లా కలెక్టర్**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 25(నినాదం న్యూస్) :** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం లో పొందుపరిచిన అంశాలు, హక్కులపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల, పెంచికల్పేట్ మండల కేంద్రాలలోని రైతు వేదికల్లో భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలపై రైతులకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, కాగజ్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుద్దాల దేవయ్యలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలోని అంశాల ద్వారా రైతు భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఈ చట్టంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అంబేద్కర్ జయంతి రోజున ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని ప్రారంభించిందని, ఈ చట్టంలో ముఖ్యంగా అప్పీలు వ్యవస్థ చాలా కీలకమని తెలిపారు. తహసిల్దార్ జారీ చేసిన ఉత్తర్వులపై రైతుకు న్యాయం జరగకపోతే రాజస్వ మండల అధికారి / సబ్ కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, అక్కడ న్యాయం జరగకపోతే కలెక్టర్ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. భూమి కొనుగోలు, పాలు పంపకం, వారసత్వ భూమి మార్పిడిలో సర్వేయర్ రూపొందించిన కమతం నక్షను జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. వారసత్వ భూముల విరాసత్వ సమయంలో సంబంధిత కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ వ్యవస్థ ఉందని, గత ధరణి చట్టంలో ఈ అవకాశాలు లేకపోవడం వల్ల అనేక వివాదాలు తలెత్తాయని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ధరణి పోర్టల్ వల్ల ఏ ఒక్క సమస్య పరిష్కారం కాకపోగా వివాదాలు, గొడవలు పెరిగిపోయాయని, భూ భారతి చట్టం ద్వారా ఎలాంటి వివాదాలు లేని భూ పంపకాలు, పట్టా మార్పిడులు జరుగుతాయని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టంలో 2020 సంవత్సరంలో సాదా బైనమా కింద దరఖాస్తు చేసుకున్న వారందరికీ సాదా బైనమా క్రింద అర్హులైన వారందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. పార్ట్ బి క్రింద నమోదైన భూములు ధరణి పోర్టల్ లో కనపడలేదని, భూభారతి చట్టంలో ఈ భూములు పరిష్కరించబడతాయని తెలిపారు. కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాల ద్వారా ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని, ప్రతి రైతు చట్టంలో పొందుపరిచిన అంశాలను తెలుసుకోవాలని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ భూ భారతి చట్టంలోని అంశాలను తెలుగుతోపాటు రైతుల అభ్యర్థన మేరకు మరాఠీ భాషలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పుష్పలత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బుద్దే రమేష్, వ్యవసాయ శాఖ అధికారి ప్రేమలత, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కన్నుల విందుగా పసుపు వర్ణ శోభితం



ఎర్రటి ఎండలో పసుపు వర్ణ శోభితం పూల కింద ప్రయాణిస్తున్న ఆ ప్రాంత ప్రజలు కొత్త అనుభూతికి లోనవుతున్నారు. మే నెలలో మాత్రమే పూసే మే పుష్పాలు ఇక్కడ ఎంతో అందాన్ని ఆరబోస్తున్నాయి. ఇది ఎక్కడో షూటింగ్ జరిగే ప్రదేశంలోని సెట్టింగ్ కాదు. విదేశాలలోని దృశ్యం అంతకంటే కాదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల పరిధిలోని పాతూరు చెలగట్టు నుండి తునికిబండల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా నాటిన హరితహారం మొక్కలు ప్రకృతి ఒడిలాగా ఏపుగా పెరిగి, పసుపు పచ్చని పూలు పూసి చూపరులను ఆకట్టుకుంటున్నాయి. దీంతో ఆ దారి గుండా ప్రయాణిస్తున్న వారు పసుపు పూలు చూసి సంభ్రమాశ్చర్యాలకు లోనవుతున్నారు.
అంబోజు ప్రవీణ్

– నినాదం న్యూస్, ఆళ్లపల్లి, భద్రాద్రి కొత్తగూడెం.

# చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : డీసీపీ భాస్కర్



**చెన్నూర్ ఏప్రిల్ 25 ( నినాదం న్యూస్) :** ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని మంచిర్యాల డిసిపి భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం చెన్నూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు సంఘవిద్రోహ శక్తులు అక్రమంగా గుమిగూడి గొడవలు చేసే సమయంలో వారిని ఏవిదంగా చెదరగొట్టలో తెలియపరిచారు. అనంతరం పోలీస్ స్టేషన్లో రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది తో మాట్లాడి ఆత్మ స్థైర్యంతో పనిచేయాలని తగు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని సూచించారు పెండింగ్ కేసులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్, సీఐ దేవేందర్ రావు, ఎస్ఐ సుబ్బారావు, ఎస్ఐ వెంకటేశ్వర రావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

NINADAM CINEMA

## మరోమారు రజనీ సార్‌తో ఫహాద్ స్క్రీన్ షేర్



మలయాళ నటుడే అయినా సౌత్‌లో సూపర్బ్ పాపులారిటీ తెచ్చుకున్నాడు ఫహాద్ ఫాజిల్. 'పార్టీ లేదా పుష్పా' అనే డైలాగ్‌తో తెలుగులో తన ఇమేజ్‌ను మరింత పెంచుకున్నాడు. అలాగే పలువురు స్టార్ హీరోల చిత్రాల్లో నటించి తనదైన యాక్టింగ్‌తో మెస్మరైజ్ చేసిన ఫహాద్.. ఓ క్రేజీ కాంబోను రిపీట్ చేయబోతున్నాడట. ఇప్పటికే సూపర్ స్టార్ రజినీకాంత్ 'వేట్టయాన్'లో కీలక పాత్ర పోషించిన ఫహాద్.. మరోసారి రజినీతో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నట్టు– తెలుస్తోంది. నెల్సన్ దిలీప్ కుమార్ రూపొందిస్తున్న 'జైలర్ 2'లో ఓ ఇంపార్టెంట్ రోల్ కోసం ఫహాద్‌ను సంప్రదించగా, తను గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. త్వరలోనే ఈ క్రేజీ కాంబోపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. 'వేట్టయాన్'లో వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు హైలైట్‌గా నిలవగా, 'జైలర్ 2' చిత్రంపైనా అంచనాలు ఏర్పడ్డాయి. అలాగే 'జైలర్'లో అతిథి పాత్రలు పోషించిన మోహన్ లాల్, శివ రాజ్‌కుమార్‌లు ఇందులోనూ కొనసాగుతారా లేదా అనేది తెలియాల్సి ఉంది. సన్ పిక్చర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

## సూర్యతో మరోమారు జతకట్టబోతున్న కీర్తి



కీర్తి సురేష్..పేరు చెబితే మహానటి సినిమానే గుర్తుకు వస్తుంది. మూవీలో సావిత్రిగా నటించి అందరి మన్ననలు అందుకుంది. ఇక కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. అప్పట్లో కీర్తి సురేష్‌ని వరుస హిట్స్ పలకరించిన ఇప్పుడు మాత్రం హిట్ దొరకడం కష్టంగా మారింది. గత కొంత కాలంగా టాలీవుడ్‌లో కూడా అవకాశాలు దక్కించుకోలేకపోతుంది. టాలీవుడ్ సినిమాలకు దూరంగా ఉంటు–న్న ఈ ముద్దుగుమ్మ.. కోలీవుడ్, బాలీవుడ్ లో మాత్రం పలు సినిమాలో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది. మొదట్లో పద్దతిగా ఉన్న కీర్తి సురేష్ ఇటీవల గ్లామర్ డోస్ కూడా పెంచింది. పెళ్లయిన తర్వాత అమ్మడు గ్లామర్ షోలకు దూరంగా ఉంటుందని అంతా అనుకున్నారు దీనికి భిన్నంగా ముందుకంటే మరింతగా గ్లామర్ షోలు చేస్తూ రెచ్చిపోతుంది. గత సంవత్సరం అట్లీ–నిర్మాణంలో విడుదలైన బేబీ జాన్ చిత్రం ద్వారా హిందీలోకి అడుగుపెట్టింది కీర్తి సురేష్. ఆ చిత్రంతో కీర్తి బాలీవుడ్‌లో సత్తా చాటాలని అనుకుంది. కాని మూవీ పరాజయం చెందడంతో తిరిగి దక్షిణాది సినిమాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకుందిట. రీసెంట్ గా కీర్తి సురేష్ మరో జాక్‌పాట్ కొట్టినట్టు తెలుస్తోంది సార్, లక్కీ బాస్కర్ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందనున్న చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించనున్నారట.




## కొందరితో బంధానికి నిర్వచనం ఉండదు

### సమంతతో సినిమా చేస్తానన్న సుధా కొంగర

కొందరితో బంధం బలంగా ఉంటుందని..దానికి నిర్వచనం ఇవ్వలేమని ప్రముఖ నటి సమంత అన్నారు. ఒక్క అంశం ఆధారంగా కెరీర్‌ను నిర్ణయించలేమని సమంత అన్నారు. తాజాగా కోలీవుడ్‌లో నిర్వహించిన గోల్డెన్ క్వీన్ పురస్కారాల్లో సమంత గోల్డెన్ క్వీన్‌గా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే దర్శకుడు, నటుడు రాహుల్ రవీంద్రన్‌తో తన అనుబంధాన్ని పంచుకున్నారు. నాకు ఆరోగ్యం బాగాలేనప్పుడు రాహుల్ నావెంటే ఉన్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నాతోనే ఉంటూ జాగ్రత్తగా చూసుకున్నాడు. మా అనుబంధానికి పేరు పెట్టలేను. నా స్నేహితుడు, సోదరుడు, కుటుంబ సభ్యుడు, రక్తసంబంధీకుడా అని చెప్పలేనని అన్నారు. అభిమానుల గురించి మాట్లాడుతూ.. ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం నా అదృష్టం. లక్‌తో పాటు– నేను పడిన కష్టమే ఈరోజు ఇంతమంది అభిమానానికి కారణం. దేవుడిచ్చిన వరంగా భావిస్తాను. మనం తీసుకునే ఒక్క నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని కెరీర్ ఎలా ఉంటు–ందో చెప్పలేం. ఒకవేళ ఎవరైనా అలా డిసైడ్ చేస్తే అది అబద్ధమే అవుతుంది. తెలిసి, తెలియక తీసుకున్న ఎన్నో నిర్ణయాలు కెరీర్‌పై ప్రభావం చూపుతాయని సమంత తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకురాలు సుధ కొంగర మాట్లాడుతూ సమంతపై ప్రశంసల వర్షం కురిపించారు.సమంతకు నేను అభిమానిని. 5 సంవత్సరాలుగా ఆమెను దగ్గర నుంచి చూస్తున్నాను. ఆమె బాధపడినప్పుడు నాకు కన్నీళ్లు వచ్చేవి. సమంతను చూసి ఎంతోమంది అమ్మాయిలు ధైర్యం తెచ్చుకోవాలి. ఆమెతో సినిమా తీయాలని రెండుసార్లు ప్రయత్నించాను. కానీ, కుదరలేదు. ఎప్పటికైనా సమంతతో కచ్చితంగా సినిమా తీస్తాను. ఆమె నటించిన 'ఊ అంటావా..' పాట నాకు చాలా ఇష్టం' అని చెప్పారు. ఈ మాటలకు సమంత స్పందిస్తూ.. తనకు యాక్షన్ ఫిల్మ్ చేయాలనుందని చెప్పారు. కచ్చితంగా యాక్షన్ ఫిల్మ్ చేద్దామని సుధ అన్నారు.

## హిట్-3 పెద్దలకు మాత్రమే



నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన సినిమా హిట్ 3. విడుదలకు సిద్దంగా ఉంది. యంగ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో నానిని ఇప్పటి వరకు చూడని కొత్త యాంగిల్‌లో చూడబోతున్నాం. ఆ మధ్య రిలీజ్ అయిన టీజర్ తో ఇటీవల రిలీజ్ అయిన ట్రైలర్ చుస్తే ఈసారి వైలెన్స్‌కే వణుకు పుట్టించేలా ఉన్నాడు నాని. దసరా, సరిపోదా శనివారం లాంటి మాస్ సినిమాలు చేసినప్పటికీ హిట్ 3తో ఊహించని ఊచకోతకు రెడీ అవుతున్నాడు నాని. కాగా హిట్ 3 వరల్డ్ వైడ్ గా మే 1న రిలీజ్ కానుంది. రిలీజ్ కు వారం మాత్రమే గడువు ఉన్న నేపథ్యంలో ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచారు మేకర్స్. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న హిట్ 3 కు సెన్సార్ సభ్యులు ఎ సర్టిఫికెట్ అందించారు. సినిమాలో హింస, రక్తపాతం, వైలెన్స్ ఎక్కువగా ఉందని 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసారు. 13 సంవత్సరాల కంటే తక్కవ వయసు ఉన్న వారికి అనుమతి లేదని చిన్న పిల్లలు ఈ సినిమాకు దూరంగా ఉండాలని సూచించింది. నాని స్వయంగా నటిస్తూ నిర్మిస్తున్న సినిమా కావడంతో ప్రమోషన్స్ ను భారీ ఎత్తున జెట్ స్పీడ్ లో చేస్తున్నాడు నాని. ఈ హిట్ సిరీస్ లోని తొలి రెండు బాగాలు హిట్ కావడంతో పాటు– నేచురల్ స్టార్ మోస్ట్ వాయిలెంట్ గా కనిపిస్తుండడం సినిమాకు గ్రాండ్ ఓపెనింగ్ తీసుకువచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ సినిమాపై ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టు–కున్నారు. మరి అంచనాలు హిట్ 3 ఏ మాత్రం అందుకుంటదో మరోక వారం రోజుల్లో తెలుస్తుంది.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741